

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

శుక్రవారం 30-01-2026 పేజీలు : 26




# గీతం.. శరగోపం!



- గీతం ఆక్రమణలపై రచ్చ రచ్చ
- నేడు కౌన్సెల్ లో రగడ
- వేల కోట్ల విలువైన భూమిని అప్పనంగా దోచుకునేందుకు ప్రయత్నాలు
- క్రమబద్ధీకరణ పేరుతో భూదోపిడి
- ప్రభుత్వ తీరుపై విపక్షాల ఆగ్రహం

6వ పేజీలో

## పర్యాటక రంగంలో

# ఏపీను అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

- పర్యాటక సాంస్కృతికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్




**అరకులోయ, జనవరి 29, మేజర్‌న్యూస్:** పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ పేర్కొన్నారు.రాష్ట్ర పర్యాటకశాఖ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుగుతున్న విశాఖ,అనకాపల్లి,అరకు ఉత్సవ్(సీ టు స్కై)లో భాగంగా అరకులోయలో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో అక్కడి స్థానిక సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించేలా పర్యాటక ఉత్సవాల క్యాలెండర్‌ను రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు.

(తరువాయి 3వ పేజీలో)

## విశాఖ ఉత్సవ్ లో

# ఉత్సాహంగా బోట్ రేస్ పోటీలు

- మంగమారిపేట వద్ద ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా, కలెక్టర్ హరేంధిర ప్రసాద్
- విశాఖ ఉత్సవ్ పడవల పోటీ ఏర్పాట్లపై గంటా అసహనం



3 లో

# ఏసీబీకి చిక్కిన భారీ అవినీతి తిమింగలం..

- భారీగా అక్రమాస్తులు సంపాదించిన హోంగార్డు
- 15 ఏళ్ల కాలంలో రూ. కోట్ల రూపాయల ఆర్జన
- ఇదివరకే అతనిపై అనేక అవినీతి ఆరోపణలు
- రంగంలోకి దిగిన ఏసీబీ
- విజయనగరం, విశాఖలో ఏకకాలంలో సోదాలు
- భారీగా ఆస్తులు గుర్తింపు
- విలువైన డాక్యుమెంట్లు స్వాధీనం
- ఇంకా కొనసాగుతున్న సోదాలు

2వ పేజీలో



# నేడు జి వి ఎం సి కౌన్సిల్ సమావేశం

- 15 అంశాలతో అజెండా

(వార్త 2వ పేజీలో)

# శాంతి భద్రతల పై సీపీ ఫోకస్..

**• పోలీసు స్టేషన్లు ఆకస్మిక తనిఖీలు • ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సీపీ శంఖబ్రత బాగ్చి • రికార్డులు పరిశీలిన,అధికారులకు పలు సూచన**



(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

నగర శాంతి భద్రతలు ఎక్కడా దెబ్బతినకుండా, ప్రజలు భయం లేకుండా జీవించే వాతావరణం ఏర్పడాలన్న సంకల్పంతో నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పర్యవేక్షణ చేపడుతున్నారు. కార్యాలయాలకే పరిమితం కాకుండా, పోలీస్ స్టేషన్లకు అకస్మాత్తుగా వెళ్లి పరిస్థితులను స్వయంగా పరిశీలించడం ద్వారా పోలీస్ యంత్రాంగంలో బాధ్యతాభావాన్ని, క్రమశిక్షణను మరింత బలపరుస్తున్నారు. నగరం మొత్తం ప్రశాంతంగా ఉండాలన్న లక్ష్యంతో క్రైమ్, శాంతి భద్రతల విభాగాలపై ప్రత్యేక దృష్టి సారించిన కమిషనర్, పలు ఉపవిభాగాలు, పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ప్రజా భద్రతే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో గురువారం ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి, స్టేషన్ పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. కేసుల నిర్వహణలో పక్కా ప్రణాళిక స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణను కమిషనర్ గారు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి కేసు ప్రజలకు న్యాయం చేకూరేలా చట్టబద్ధంగా, వేగంగా పూర్తవ్వాలన్నారు. నిర్లక్ష్యం, అలసత్వానికి ఎలాంటి తావు ఉండబోదని సిబ్బందికి స్పష్టంగా సూచించారు.



### ప్రజల నమ్మకమే పోలీస్ బలం

పోలీస్ స్టేషన్ ప్రజలకు సేవలందించే కేంద్రంగా ఉండాలని, అక్కడికి వచ్చే ప్రతి పౌరుడు గౌరవం, భద్రత అనుభూతి చెందాలని కమిషనర్ గారు పేర్కొన్నారు. బాధితుల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని, ప్రజల విశ్వాసమే పోలీస్ వ్యవస్థకు అసలైన బలమని సిబ్బందికి తెలియజేశారు.

### పరిశుభ్రత, క్రమశిక్షణపై ప్రత్యేక శ్రద్ధ

స్టేషన్‌లోని మరుగుదొడ్లు, కార్యాలయ గదులు, పరిసర ప్రాంతాల పరిశుభ్రతను స్వయంగా పరిశీలించిన కమిషనర్, పోలీస్ స్టేషన్ అనేది ప్రజల ముందు నిలిచే ముఖచిత్రమని గుర్తు చేశారు. తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టి, క్రమబద్ధమైన వాతావరణం కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు

స్టేషన్ పరిధిలో ఉన్న మౌలిక సమస్యలు, సిబ్బంది అవసరాలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై కమిషనర్ వివరంగా తెలుసుకున్నారు. సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

### సీపీ నాయకత్వంలో మరింత బలమైన పోలీసింగ్

సీపీ శంఖబ్రత బాగ్చి నాయకత్వంలో నగర పోలీసు వ్యవస్థ మరింత చురుకుగా, ప్రజాభిముఖంగా మారుతోందని పోలీసు వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఆకస్మిక తనిఖీలు సిబ్బందిలో జవాబుదారీతనాన్ని పెంచుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో నగర పోలీసులకు కొత్త శక్తిని అందిస్తున్నాయని స్పష్టం అవుతోంది.దీనితో సీపీ ఆదేశాలతో స్టేషన్లో పనితీరు మారినట్లు బాధితులు చెప్పడం విశేషం.



# నేడు కౌన్సిల్ సమావేశం

## -15 అంశాలతో అజెండా



**విశాఖపట్నం, జనవరి 29, మేజర్‌న్యూస్:** మహా విశాఖ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం నేడు మేయర్ పీల శ్రీనివాసరావు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు జరగనుంది. సాధారణ కౌన్సిల్ సమావేశం పేరుతో ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారు. వచ్చే మార్చి 18 నాటికి ఈ పాలకవర్గం గడువు పూర్తి నేపథ్యంలో వరుసగా కౌన్సిల్ సమావేశాలు పెట్టేందుకు అధికార పక్షం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. సాధారణంగా కౌన్సిల్ సమావేశం ప్రతి మూడు నెలలు కి ఒకసారి నిర్వహిస్తున్నారు. అయితే ఈసారి జరిగే కౌన్సిల్ సమావేశంలో గీతం విశ్వవిద్యాలయం కు 54.79 ఎకరాల భూమిని క్రమబద్ధీకరణ చేసేందుకు రూరల్ తాసిల్దార్ లేఖ ఆధారంగా టౌన్ ప్లానింగ్ మధురవాడ జోన్ అధికారులు ఈ అంశాన్ని కౌన్సిల్లో ఆమోదానికి పెట్టడంతో విపక్ష కార్పొరేటర్లైన సిపిఐ సిపిఎం తోపాటు వైసీపీ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే ఈ అంశాన్ని రద్దు చేయాలని మేయర్ కు, కమిషనర్ కు వినతిని అందజేశారు. ఇదే అంశంపై నేడు జరిగే కౌన్సిల్ సమావేశంలో అడ్డుకునేందుకు విపక్ష పార్టీల సభ్యులందరూ సన్నద్ధమయ్యారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ నేడు కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించేందుకు అటు అధికార పక్షం కూడా సిద్ధమైంది. ఈ అంశం తో పాటు సీజనల్ వ్యాధుల నివారణ పేరుతో 436 మంది మలేరియా కార్మికుల ను కొనసాగించుకునేందుకు కౌన్సిల్ ఆమోదానికి పెట్టారు. కాపులప్పాడ డంపింగ్ యార్డ్ వద్ద బయోగ్యాస్ ప్లాంట్ కాల వ్యవధి పొడిగింపుకు ఈ కౌన్సిల్లో ఆమోదానికి పెట్టారు.

# పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేస్తాం

## - ఎమ్మెల్యే పల్లా



**గాజువాక, జనవరి 29, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలో పెండింగ్ పనులను దశలవారీగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.ఈ మేరకు జీవీఎంసీ 71 వ వార్డు,సుందరయ్య కోలనీ వద్ద రూ.1.57 కోట్లతో చేపట్టనున్న రోడ్లు,కాలువల నిర్మాణానికి కార్పొరేటర్ రాజాన రామారావుతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి అన్నది కాగితాలకే పరిమితం అయ్యిందని ఆరోపించారు.కూటమి అధికారంలోకి వచ్చాక అన్ని ప్రాంతాలను సమానంగా చూస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు.నిధుల కేటాయింపులో ఎక్కడా వివక్ష లేకుండా అన్ని వార్డులను అభివృద్ధి పనుల ద్వారా సుందరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.ప్రజల అవసరాలైన తాగునీరు,విద్యుత్,వీధి రోడ్లు,కాలువలు,కల్వర్టులతో పాటు గెడ్డలను ఆధునీకరిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,తెదేపా నేతలు పప్పు రాజారావు,శంకరరావు,రొంగలి లక్ష్మినాయుడు,,నక్కా రాజారావు,ప్రతాపరావు శ్రీనివాసరావు,పెతకంశెట్టి జగన్,జనసేన నాయకులు కరణం కనకారావు,గుంట సూర్య నారాయణ,ఆర్పీలు,కూటమి కార్యకర్తలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు

# ఏసీబీకి చిక్కిన భారీ అవినీతి తిమింగలం..

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



చేసేది హోంగార్డు ఉద్యోగం.. కానీ సంపాదన కోట్ల రూపాయలు..15 నెలల కాలంలో ఆదాయానికి మించిన ఆస్తులు.. గతంలో అతనిపై అనేక అవినీతి ఆరోపణలు..పట్టించుకోని పోలీసు యంత్రాంగం..తిన్నింటి వాసాలు లెక్క పెట్టి భారీ మొత్తంలో కూడబెట్టిన అక్రమాస్తులు.. అతని అవినీతిపై వరుస ఫిర్యాదుల నేపథ్యంలో రంగంలోకి దిగిన ఏసీబీ.. ఎట్టకేలకు బయటపడిన హోంగార్డ్ అవినీతి చిట్టా.. కొనసాగుతున్న ఏసీబీ తనిఖీలు.. ప్రస్తుతం ఉమ్మడి విశాఖ జిల్లాలో చర్చనీయాంశంగా మారిన అంశం మారింది. విజయనగరం జిల్లా, జిల్లా పోలీస్ కేంద్రంలో హోంగార్డుగా పనిచేస్తున్న నెట్టి శ్రీనివాసరావు ఆలయానికి మించి ఆస్తులు సంపాదించినట్లు సమాచారం మేరకు సంబంధించిన సమాచారం మేరకు రంగంలోకి దిగిన విజయనగరం ఏసీబీ అధికారులు గురువారం ఉదయం విజయనగరం జిల్లాతో పాటు విశాఖలో నాలుగు ప్రాంతాలలో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. అతని బంధువుల ఇళ్లలో కూడా తనిఖీలు నిర్వహించారు. ఒక సాధారణ హోమ్ గార్డ్ గా పని చేసే వ్యక్తి 15 ఏళ్ల కాలంలో సుమారు 20 కోట్ల రూపాయలు అక్రమ ఆస్తులు సంపాదించడం చర్చనీయాంశమైంది. 2010 వ సంవత్సరంలో విజయనగరం జిల్లాలో హోంగార్డుగా జాయిన్ అయిన నెట్టి శ్రీనివాసరావు ఆనంతరం విజయనగరం అవినీతి నిరోధక శాఖ కార్యాలయానికి డిప్యూటేషన్ పై వెళ్లారు. అయితే అక్కడ అతను చాలా కాలం అవినీతి నిరోధక శాఖల పని చేయడం వలన, తిరిగి అతనిని విజయనగరం జిల్లా పోలీస్ కార్యాలయానికి గత ఏడాది జూన్ లో తిరిగి పంపించడం జరిగింది. గత ఏడాది నవంబర్ నెలలో ఏసీబీ అధికారులు సబ్ రిజిస్టర్ కార్యాలయం పై సోదరుల నిర్వహిస్తున్న సమయంలో ఆ సమాచారాన్ని ఆ కార్యాలయంలో పనిచేస్తున్న అవినీతి అధికారులకు చేరవేసినట్లు ఏసీబీ అధికారులకు సమాచారం వచ్చింది. అప్పటినుంచి అతని కార్యకలాపాలపై ఏసీబీ నిఘా ఉంచి, కేసు నమోదు చేసింది. పక్కా సమాచారంతో గురువారం ఉదయం విజయనగరం జిల్లాతో పాటు అలాగే విశాఖలో కూడా నాలుగు ప్రాంతాలలో ఏకకాలంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సోదాలలో అతని అక్రమ ఆస్తులకు సంభందించిన వివిధ డాక్యుమెంట్స్ ను స్వాధీనం చేసుకున్నారు. ఆ సోదాలలో రెండు ప్లాట్ లు, ఒక డాబా ఇల్లు, 4 ఇళ్ల స్థలాలు, ఎ.0.23 1/2 సెంట్ల మాగాణి భూమి, సుమారు 166 గ్రాముల బంగారం, ఇంకా వెండి ఆభరణాలు, రూ.60,000ల నగదు, బ్యాంక్ బ్యాలెన్స్ రూ.7.07 లక్షలు, హైండాయ్ ఐ 10 మోటారు కారు, మోటారు సైకిల్, వగైరా అక్రమ ఆస్తులను గుర్తించడం జరిగింది.ప్రస్తుతం ఇంకా సోదాలు కొనసాగుతున్నాయి.సుమారుగా అతని అక్రమ ఆస్తులు విలువ రూ.20 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఒక సాధారణ హోంగార్డు రూ.20 కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించడం చర్చ నీయాంశంగా మారింది సదరు హోంగార్డుపై గతంలో అనేవక అవినీతి ఆరోపణలు సైతం వెల్లువెత్తాయి. సోదాలు అనంతరం చట్టప్రకారం అన్ని పద్దతులు పాటించి, శ్రీనివాసరావును అరెస్టు చేసి, ఎ.సి. బి. కోర్టు న్యాయమూర్తిగ ఎదుట హాజరు పరచడం జరుగుతుందని ఏసీబీ అధికారులు తెలియజేస్తున్నారు.

# పర్యాటక రంగంలో ఏపీను అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి**

ప్రజలు ఆరోగ్యంగా, సంపన్నంగా,సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పమని,అందులో భాగంగానే విజయవాడ, అమరావతి, గండికోట, ఫ్లెమింగో, కోనసీమ ఉత్సవాల తరహాలోనే ఇప్పుడు అరకు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.సీ టు స్కై కింద విశాఖపట్నం సముద్ర తీరం నుండి అరకు కొండల వరకు 9 రోజుల పాటు ఈ విశాఖ,అనకాపల్లి,అరకు ఉత్సవాలు కొనసాగుతున్న అన్నారు.పర్యాటక రంగంలో ఇప్పటివరకు 31 ప్రాజెక్టులకు గాను 5వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో పనులు ప్రారంభమయ్యాయని, విశాఖపట్నంలో జరిగిన పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో 11 వేల గదుల నిర్మాణానికి సంబంధించి 20 వేల కోట్ల రూపాయల విలువైన అవగాహన ఒప్పందాలు జరిగినట్లు చెప్పారు.గిరిజన సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేసేందుకు 'హోమ్ స్టే' లు, కారవాన్ పార్కులు, బొర్రా గుహల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం టెంట్ సిటీలను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ ఉత్సవం కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, భవిష్యత్తులో అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన జిల్లా కలెక్టర్,ఇతర సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచ పటంలోనే ఒక అగ్రగామి అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన సంకల్పమని వెల్లడించారు.అరకు, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లోని సహజ సిద్ధమైన పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం ద్వారా కేవలం పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా స్థానిక గిరిజన యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ప్రభుత్వం భావిస్తోందని ఆయన చెప్పారు.సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గిరిజనుల సామాజిక,ఆర్థిక, విద్యా, సాంస్కృతిక ఎదుగుదలే ఈ పర్యాటక ఉత్సవాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు.అరకు వంటి అందమైన ప్రదేశాలలో అంతర్జాతీయ స్థాయి హోటళ్లు,రిసార్టులు, ఇతర సౌకర్యాల కల్పన కోసం భారీ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు.స్థానిక గిరిజన సంప్రదాయాలను గౌరవిస్తూనే ఈ అభివృద్ధి కొనసాగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం ప్రపంచస్థాయికి చేరుకుంటుందని,దీనికి ప్రజలు, పర్యాటకుల సహకారం ఎంతో అవసరమని ఆయన తెలిపారు.రాష్ట్ర సాంస్కృతికశాఖ డైరెక్టర్ వంపూరి.గంగులయ్య మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో అరకు ఉత్సవ్ తో పండుగ వాతావరణం నెలకొందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో అరకు ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయన్నారు గత ఐదేళ్ల చీకటి పాలన తర్వాత కూటమి ప్రభుత్వం వచ్చిన పది నెలల కాలంలోనే రాష్ట్రంలో మళ్ళీ వెలుగులు నిండాయని,అరకు ఉత్సవాలు గిరిజన జీవితాల్లో ఆనందాన్ని నింపుతున్నాయని ఆయన కొనియాడారు.రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన 35 రకాల కళారూపాలతో కళాకారులు అరకు ఉత్సవాలను సందడి చేస్తున్నారని,ఈ ప్రదర్శనలు పర్యాటకులకు కనువిందు చేస్తున్నట్లు చెప్పారు. పర్యాటక రంగమే గిరిజన ప్రాంత అభివృద్ధికి ప్రధాన మార్గమని ప్రభుత్వం గుర్తించిందని,హోమ్ స్టేల ఏర్పాటు నుండి పర్యాటక సౌకర్యాల మెరుగుదల వరకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గిరిజన యువతకు ఉపాధి మార్గాలను మెరుగుపరుస్తాయని ఆయన స్పష్టం చేశారు.అరకులో ఉన్న అందమైన జలపాతాలు,కాఫీ వనాలు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న డుడుమ హౌస్ బోట్ ప్రాజెక్ట్, లంబసింగి మంచు అందాలు,వంజంగి మేఘాల కొండలు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.పర్యాటకం పెరగడం వల్ల గిరిజన ప్రాంతాలకు ఆర్థిక అభివృద్ధి చేకూరుతుందని,ఈ క్రెడిట్ అంతా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకే దక్కుతుందంటూ వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.మాజీ మంత్రి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు స్థానిక గిరిజనుల ఆర్థికాభివృద్ధిని పెంపొందించడమే లక్ష్యంగా అరకు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు.అరకు నియోజకవర్గంలోని అనంతగిరి మండలం, బిళ్ళకోట ప్రాంతంలో సుమారు రూ.200 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఎకో-టూరిజం ప్రాజెక్టుకు ఇటీవల క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన వెల్లడించారు.ఇది స్థానిక గిరిజనులకు ఆర్థిక వనరులను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అరకు ఉత్సవాలను అత్యంత ఉత్సాహంగా నిర్వహిస్తున్నామని,ప్రముఖ గాయకురాలు సునీత,రామ్ మిరియాల వంటి కళాకారుల ప్రదర్శనలు పర్యాటకులను అలరిస్తాయని తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర మాట్లాడుతూ గిరిజన సంస్కృతి,సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పే వేదిక అరకు ఉత్సవాలన్నారు.ఈ ఉత్సవాల ద్వారా అరకు ప్రాంతానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. సీఎం అరకు ఉత్సవాలను ప్రాముఖ్యతలోకి తీసుకువచ్చారని,అరకు కాఫీకి ప్రపంచవ్యాప్త బ్రాండ్ ఇమేజ్ కల్పించడంలో ఆయన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు.అరకు కాఫీ ఉత్పత్తిని పెంచడం ద్వారా గిరిజనుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనేది ప్రభుత్వ సంకల్పమన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి పల్లెకు రోడ్డు సౌకర్యం కల్పించే దిశగా అడుగులు వేస్తోందని, ముఖ్యంగా 'డోలీ మోత' లేని గ్రామాలే లక్ష్యంగా పాలన సాగుతోందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో అరకు ఉత్సవాలను, కాఫీ సాగును మరియు ఈ ప్రాంత అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని అన్నారు. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతిని పునరుద్ధరించి, రాబోయే తరాలకు అందించడానికి అరకు ఉత్సవాలు ఒక గొప్ప వేదికగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,డైరెక్టర్లు, గిరిజన ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉత్సవ్ లో ఉత్సాహంగా బోట్ రేస్ పోటీలు



**భీమిలి, జనవరి 29, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్సవ్ లో భాగంగా నిర్వహించిన భీమిలి లో మంగమారిపేట వద్ద బోట్ రేస్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. మంగమారిపేట వద్ద ఏర్పాటు చేసిన ఈ పోటీలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తో కలిసి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. సమీప గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ఉత్సవ్ షెడ్యూల్ లో భాగంగా గురువారం మధ్యాహ్నం 2.00 గంటల సమయంలో నాన్ మెకనైజ్డ్ బోట్ల రేస్ చిప్పాడ ఉప్పుగల్లి తీరం నుంచి ప్రారంభమై భీమిలి జోనల్ కార్యాలయం తీరం వరకు సుమారు 2 కి.మీ. మేర సాగింది. మధ్యాహ్నం 3.00 గంటల తర్వాత మంగమారిపేట వద్ద మెకనైజ్డ్ బోట్ల రేస్ ప్రారంభమై భీమిలి వరకు సుమారు 6 కి.మీ. మేర సాగింది. చెరొక 15 బోట్లు పోటీల్లో పాల్గొనగా.. ఒక్కో బోట్లో ముగ్గురేసి చొప్పున 90 మంది మత్సకారులు భాగస్వామ్యమయ్యారు. రెండు విభాగాల నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు ఈ నెల 31వ తేదీన ఆర్కే బీచ్ ప్రధాన వేదిక వద్ద జరిగే ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేయనున్నారు. ఇదిలా ఉండగా పడవ పోటీలను వీక్షించేందుకు భీమిలి తీరంలో జనం పోటెత్తారు. మత్స్యశాఖ, టూరిజం, క్రీడా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు, టూరిజం అధికారిణి మాధవి, క్రీడా అధికారిణి జూన్ గ్యాలియెట్, తహశీల్దార్ రామారావు, జోనల్ కమిషనర్, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, సమీప గ్రామాలకు చెందిన మత్స్యకారులు పాల్గొన్నారు.మెకనైజ్డ్ బోట్ రేసులో సీరం లక్ష్మణ ప్రథమ స్థానంలో నిలవగా, ద్వితీయ స్థానంలో సీరం గణేశ్, తృతీయ స్థానంలో గిరికిన రాజేశ్ నిలిచారని మత్స్యశాఖ అధికారులు తెలిపారు. నాన్ మెకనైజ్డ్ బోట్ రేసులో కాసారపు చిన పైడిరాజు ప్రథమ స్థానంలో ఉండగా, కాసారపు ధనరాజ్, కాసారపు పేర్రాజులు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినట్లు వెల్లడించారు. వీరందరికీ ఈ నెల 31వ తేదీన ఆర్కే బీచ్ ప్రధాన వేదిక వద్ద జరిగే ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

## విశాఖ ఉత్సవ్ పడవల పోటీ ఏర్పాట్లపై గంటా అసహనం

విశాఖ ఉత్సవ్ ఏర్పాట్లు మ.. మ.. అనిపించేలా మొక్కుబడి తంతుగా ఉన్నాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మంగమారిపేటలో గురువారం పడవల పోటీలను ప్రారంభించడానికి వచ్చిన ఆయన అక్కడ కనీస ఏర్పాట్లు లేకపోవడాన్ని చూసి అవాక్కయ్యారు. ఎలాంటి ప్రచారం లేకుండా, జనం లేకుండా ఎవరి కోసం ఈ కార్యక్రమాలు చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రతిష్ఠకు సంబంధించిన విశాఖ ఉత్సవ్ నిర్వహణను ఇలా చేసి.. ప్రజలకు ఏం మెసేజ్ ఇస్తున్నారని ఫిషరీస్ జేడీ లక్ష్మణరావును నిలదీశారు. పడవలను ఏర్పాటు చేయాలని మాత్రమే తనకు చెప్పారని.. మిగిలిన ఏర్పాట్లు జిల్లా టూరిజం అధికారి మాధవి, స్పోర్ట్స్ అధికారి జూన్ గాలియట్ చేయాల్సి ఉందన్నట్టుగా లక్ష్మణరావు ఎమ్మెల్యేకు వివరణ ఇచ్చారు. ఈ దశలో జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ కలుగజేసుకుని పడవల పోటీలకు నోడల్ అధికారిగా నియమించినందున మొత్తం బాధ్యత మీదేనని లక్ష్మణరావుకు స్పష్టం చేశారు. పడవల పోటీల గురించి ఎలాంటి ప్రచారం లేకపోవడంతో స్థానికులు సైతం ఎవరూ రాలేదు. అయితే ఎమ్మెల్యే వచ్చిన విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పోటీల దగ్గరకు వచ్చారు. అనంతరం జెండా ఊపి పడవ పోటీలను గంటా ప్రారంభించారు.

# ట్రాక్టర్ ట్యాంకర్ దొంగ అరెస్ట్



**శృంగవరపుకోట, జనవరి 28, మేజర్‌న్యూస్:** ట్రాక్టర్ ట్యాంకర్ ను దొంగతనం చేసిన ఎం. ఎర్నాయుడు ను అరెస్టు చేసామని ఎస్సై చంద్రశేఖర్ గురువారం తెలియజేశారు ఆయన తెలిపిన వివరాలు ప్రకారం మండలములోని సీతారాంపురం గ్రామానికి చెందిన యస్. కన్నారావు తన ట్రాక్టర్ తొట్టె మరియు వాటర్ ట్యాంక్ లను దొంగలించారని ఇచ్చిన ఫిర్యాదు పై దర్యాప్తు చేయగా, సదరు ట్రాక్టర్ తొట్టె ను మరియు వాటర్ ట్యాంక్ లను గంట్యాడ మండలం, గింజేరు గ్రామం నకు చెందిన ఎం.ఎర్రినాయుడు అను వ్యక్తి దొంగిలించాడని సమాచారంతో ఆ వ్యక్తిని పోలీసు సిబ్బంది సహాయంతో అదుపులోకి తీసుకుని అతన్ని విచారించగా అతను ఇంతకు ముందు మోటార్ సైకిల్స్ దొంగతనం చేసేవాడని అతనిపై ఇంతకు ముందు వేరు వేరు పోలీస్ స్టేషన్లు లో 7 కేసు లు నమోదు అయ్యాయని తెలిపారు.అతని వద్దనుండి రేవలపాలెం గ్రామ జంక్షన్ వద్ద దొంగలించిన ట్రాక్టర్ తొట్టె మరియు వాటర్ ట్యాంక్ లతో పాటు గంట్యాడ పోలీస్ స్టేషన్ పరిధిలో పెంట శ్రీ రామ్ పురం గ్రామంలో దొంగిలించించిన ట్రాక్టర్ తొట్టె ను స్వాధీనం చేసుకుని ఏర్ నాయుడు ను కోర్టు నందు హాజరుపరిచగా సబ్ జైలు కి పంపించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.




## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, జనవరి 29, మేజర్‌న్యూస్:** నాతవరం మండలం ఎం.బి. పట్నం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు వర్రే తాతబ్బాయి, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు పల్లి బాపన నాయుడు, వర్రే చరణ్, సాంబమూర్తి మరియు గ్రామ నాయకుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్వ కాలంలో దేవుడు ఎలా ఉంటాడో తెలియని పరిస్థితుల్లో ఎన్టీఆర్ గారు రాముడు, కృష్ణుడి పాత్రలు పోషించి తెలుగు ప్రజల హృదయాల్లో దైవ సమానులుగా నిలిచిపోయారని, అందుకే నేటికీ అనేకమంది ఇళ్లల్లో పూజ గదుల్లో ఆయన ఫోటోలు కనిపిస్తాయని కొనియాడారు. కేవలం నటుడిగానే కాకుండా రాజకీయాల్లోనూ ఆయన విప్లవాత్మక మార్పులు తెచ్చారని, తండ్రి ఆస్తిలో ఆడపిల్లలకు సమాన హక్కు కల్పించిన మహానుభావుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. గతంలో రాజకీయాలు మగవారికే పరిమితమనే భావనను తుడిచివేస్తూ, స్థానిక సంస్థల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని రాజకీయంగా ఎదిగేలా ప్రోత్సహించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 1983లో ఎన్టీఆర్ ప్రారంభించిన ప్రస్థానం వల్లనే తాను 25 ఏళ్ల చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజలకు సేవ చేసే అవకాశం పొందానని తన రాజకీయ అనుభవాలను పంచుకున్నారు. విద్యారంగంలో ఆయన తెచ్చిన మార్పుల వల్లనే నేడు గ్రామాల్లోని పేద విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదువుకోగలుగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, సీనియర్ నాయకులు అడిగర్ల నాని బాబు, మండల పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, పారుపల్లి కొండబాబు, మండల ముఖ్య నాయకులు మరియు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పారా మోటింగు కు సత్యమైన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



**పరవాడ, డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:** మండలం లో గల ముత్యాలమ్మపాలెం బీచ్ లో అనకాపల్లి ఉత్సవ ఏర్పాట్ల ను పరిశీలిస్తు అక్కడ ఏర్పాటు చేసిన పారా మోటింగు లో బీచ్ లో షికారు చేశారు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్. ఏర్పాట్లు పరిశీలనలో శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు పాల్గొనగా వీరితోపాటు తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీపీ లు పైలా జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ ,జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బుగుడు రామ గోవింద్, ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, ఈ బోనంగి సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు వర్రీ పరదేశి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ఉత్సవాల పేరుతో ప్రకృతి విధ్వంసం?



- కొండకర్ల - చీమలపిల్లి గ్రామాల్లో కోట్ల రూపాయల గ్రావెల్ దందాపై తీవ్ర ఆరోపణలు
- కూటమి నాయకులకు సంబంధం లేకుండానే అధికారులంతా డి ఎల్ ఆర్ కనుసైకిల్లోనే ఉత్సవాలకు ఏర్పాట్లు



**అచ్చుతాపురం, జనవరి 29, మేజర్‌న్యూస్:** అనకాపల్లి ఉత్సవాలు అనే పేరును అడ్డుపెట్టుకుని, అచ్యుతాపురం మండల పరిధిలోని కొండకర్ల, చీమలపిల్లి గ్రామాల్లో ప్రకృతి వనరులను నిర్దాక్షిణ్యంగా నాశనం చేస్తూ భారీ స్థాయిలో గ్రావెల్ తవ్వకాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పచ్చని కొండలు, సహజ వనరులు కళ్ల ముందే మాయమవుతుండటంతో గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు ఈ గ్రావెల్ తవ్వకాలపై ప్రశ్నలు లేవనెత్తితే, “అనకాపల్లి--అచ్యుతాపురం రోడ్డు నిర్మాణ పనుల కోసం మాత్రమే” అంటూ నిర్వాహకులు సమాధానం ఇస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. అయితే రోడ్డు పనులకు అవసరమైన పరిమితిని మించి, కొండలను తవ్వి కోట్ల రూపాయల విలువైన గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో దాసరి లక్ష్మీ నారాయణ అనే వ్యక్తి కీలక పాత్ర పోషిస్తున్నాడనే ప్రచారం జరుగుతోంది. ఆయనకు ప్రభుత్వ పరంగా ఎలాంటి అధికార అనుమతులు ఉన్నాయన్నది స్పష్టంగా తెలియకపోవడం పట్ల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారిక హోదా లేకపోయినా, గ్రావెల్ తవ్వకాలపై పూర్తి అజమాయిషీ చెలాయిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రావెల్ తవ్వకాల వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతోందని, భూగర్భ జలాలు తగ్గుతున్నాయని, గ్రామాల సమీపంలో భవిష్యత్తులో ప్రమాదాలు తప్పవని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. కొండల విధ్వంసంతో సహజ సమతుల్యత దెబ్బతింటుందని, దీని ప్రభావం రాబోయే తరాలపై పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా గనుల శాఖ, రెవెన్యూ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ తవ్వకాలు జరిగితే వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం మౌనం పాటించడంపై ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, గ్రావెల్ తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కొండకర్ల, చీమలపిల్లి గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అనకాపల్లి ఉత్సవాల పేరుతో అభివృద్ధి జరిగితే ప్రజలు స్వాగతిస్తామని, కానీ ప్రకృతి సంపదను కొందరి లాభాలకు తాకట్టు పెట్టడాన్ని మాత్రం సహించబోమని వారు స్పష్టం చేస్తున్నారు.

# గంజాయి అక్రమ రవాణాను బ్రేక్ చేసిన పోలీసులు

**- రూ.70 వేలు విలువగల 14కేజీల గంజాయి స్వాధీనం - ఇద్దరు నిందితులు అరెస్టు**

**కశింకోట(అనకాపల్లి), జనవరి 29, మేజర్‌న్యూస్:** స్థానిక కశింకోట సీఐ ఎ.స్వామి నాయుడు అప్రమత్తతతో గంజాయి అక్రమ రవాణాను కశింకోట పోలీసులు బ్రేక్ వేశారు. ఉదయం గంజాయి తరలింపు జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు, క్షణాల్లోనే రంగంలోకి దిగి సీఐ స్వామి నాయుడు ఆదేశాల మేరకు ఎస్ఐ పి.మనోజ్ కుమార్, సిబ్బంది బి.మహేశ్వరరావు, వై.లక్ష్మణ రావు, ఎల్ రాజశేఖర్, వీఆర్వో పొత్తుల శ్రీనివాసరావు , వీఆర్ఏ సూరి అప్పారావులతో కలిసి కశింకోట ఆర్టీసి బస్ స్టాప్ నకు వెళ్ళగా, అక్కడ ఉన్న ఇద్దరు యువకులు పోలీసు వాహనాన్ని చూసిన వెంటనే పారిపోయేందుకు ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వారిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారు గంటాల యశ్వంత్ (26), శ్రీకాకుళం జిల్లా, చిలకచర్ల నవీన్ (22), గూడూరు మండలం, నెల్లూరు జిల్లాగా గుర్తించారు. వారి చేతిలో ఉన్న ట్రాలీ బ్యాగ్, బ్యాక్‌ప్యాక్‌లను తనిఖీ చేయగా, వాటిలో దాచిన 7 ప్యాకెట్లలో 14 కిలోల గంజాయి బయటపడింది. పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు అరకు ప్రాంతం (అల్లూరి సీతారామరాజు జిల్లా) నుంచి గంజాయిని కొనుగోలు చేసి, శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లాకు అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడించారు. స్వాధీనం చేసిన గంజాయి మార్కెట్ అంచనా విలువ సుమారు రూ.70,000/-గా అంచనా వేశారు. ఈ ఘటనపై పోలీసులు ఎన్డీపీఎస్ యాక్ట్ కేసు నమోదు చేసి, నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ గంజాయి రవాణా వెనుక ఉన్న నెట్వర్క్‌ను ఛేదించే దిశగా మరింత లోతైన దర్యాప్తు కొనసాగుతోందని సీఐ స్వామినాయుడు స్పష్టం చేశారు.






## ఉగాదికి గృహప్రవేశాలు జరగాలి : డీడీఓ



**చీపురుపల్లి జనవరి 29 మేజర్ న్యూస్ :** మండలంలో ఉగాది నాటికి నూతన గృహ ప్రవేశాలు పూర్తి చేయాలని డివిజన్ అభివృద్ధి అధికారి, మండల ప్రత్యేక అధికారి కొత్తకోట హేమసుందరరావు అధికారు లకు ఆదేశించారు. మండలంలో 324 గృహాల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించిన నేపథ్యంలో గురువారం చీపురుపల్లి మండల కార్యాలయంలో గృహనిర్మాణశాఖ అధికారులు, ఇంజనీరింగ్ సహాయకులతో సమావేశం నిర్వహించారు. మండలంలో 324 ఇళ్లను పూర్తి చేయాలన్నది లక్ష్యం కాగా, లబ్ధిదారులకు అవగాహన పరిచి, నిర్మాణాలు వేగవంతం చేసి పూర్తి చేయించాలని ఆదేశించినట్టు హేమసుందరరావు తెలిపారు. ప్రధానంగా చీపురుపల్లి పంచాయతీ పరిధిలో 5 సచివాలయాల్లో 296 గృహాలు పూర్తి చేయవలసి ఉందని, రావివలసలో 11, కరకాం, నిమ్మల వలస గ్రామాలలో 4 చొప్పున, మిగిలిన గ్రామాలలో కూడా అసంపూర్తిగా ఉన్న గృహాలు వెంటనే పూర్తిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ డి.ధర్మరాజు, మండల హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## నడుపూరు గ్రామంలో హోంగార్డు ఇంటిపై ఏసీబీ సోదాలు



**గుర్ల, జనవరి 29 (మేజర్ న్యూస్) :** మండలంలో నడుపూరు గ్రామంలో హోం గార్డు నెట్టి శ్రీనివాసరావు ఇంటిపై ఏసీబీ అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఈ దాడులు జరిగినట్టు తెలుస్తోంది. గతంలో ఏసీబీ కార్యాలయంలో 15 ఏళ్లుగా విధులు నిర్వహించేవారు.ఆయనపై ఆరోపణ రావడంతో ఆయనను జిల్లా పోలీస్ కార్యాలయంలో హోంగార్డుగా బదిలీ చేసినట్లు తెలుస్తుంది.ఆదాయం మించి ఆస్తులు ఉన్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న హోంగార్డు ఏసీబి అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. బంధువులు ఇల్లు తో పాటు సొంత ఊరు నడుపూరు గ్రామంలో సొంత ఇంటి పై.8 మంది ఏసీబి అధికారులు సోదాలు నిర్వహించారు.

# భూ వివాదాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం

- పారదర్శకంగా రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన - క్షేత్రస్థాయి అధికారులకు బొబ్బిలిలో ప్రత్యేక శిక్షణ

- తప్పులు లేని పాస్ పుస్తకాల పంపిణీయే లక్ష్యం : జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి





**బొబ్బిలి, జనవరి 29: మేజర్ న్యూస్ :** భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి, జిల్లాను వివాదరహితంగా తీర్చిదిద్దడమే యంత్రాంగం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. భూముల రీ-సర్వే ప్రక్రియలో దొర్లిన పొరపాట్లను సరిదిద్ది, రైతులకు భరోసా కల్పించేందుకు చేపట్టిన ప్రత్యేక కార్యాచరణలో భాగంగా గురువారం బొబ్బిలి కళాభారతిలో రెవెన్యూ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో జరిగిన సర్వే లోపాల వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి అత్యంత పారదర్శకంగా రికార్డులను ప్రక్షాళన చేయాలని ఆదేశించారు. "ప్రభుత్వం మనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రికార్డులను మనమే సరిదిద్దుకోవాలని క్షేత్రస్థాయిలో వీఆర్వో, సర్వేయర్లు సంయుక్తంగా ప్రతి భూమిని పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడి ఇ-కేవైసీ పూర్తి చేయాలి చెప్పారు. అలాగే వివరాలన్నీ నూటికి నూరు శాతం ఖచ్చితంగా ఉన్నాయని నిర్ధారించుకున్నాకే పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రింటింగ్‌కు పంపాలి" అని ఆయన తేల్చి చెప్పారు. జిల్లావ్యాప్తంగా మొదటి, రెండు దశల్లో ఇప్పటికే 499 గ్రామాల్లో రీ-సర్వే పూర్తయి, పోర్టింగ్ జరిగిన 423 గ్రామాల్లో 2.03 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఈ గ్రామాలకు చెందిన పాస్ పుస్తకాల్లో పెద్ద ఎత్తున తప్పులు చోటుచేసుకున్నాయని చెప్పారు. అలాగే ఆ తరువాత జరిగిన రీసర్వే లో కూడా తప్పులు జరగడం శోచనీయమని పేర్కొన్నారు. సుమారు 8,015 పాస్ పుస్తకాలకు గాను, ఇంకా 3,896 పుస్తకాలను సరిదిద్దాల్సి ఉందన్నారు. తప్పులు సరిదిద్ది ఫిబ్రవరి 10 లోగా పంపిణీ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల్లో తప్పులన్నిటినీ సరిదిద్దాల్సిన గురుతర బాధ్యత ప్రస్తుతం రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. ఈ ప్రక్రియను ప్రహసనంలా కాకుండా, అంకితభావంతో పూర్తి చేసి, ప్రతి నెలా 2 నుంచి 9వ తేదీ మధ్య విడతల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని పూర్తి చేయాలని సూచించారు. తప్పులు సరిదిద్దే ప్రక్రియలో పాటించాల్సిన ఆరు నిబంధనలను వివరించారు. ఐవీఆర్ఎస్ సర్వేలో ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను కలెక్టర్ వివరించారు. రెవెన్యూ క్లినిక్‌లకు వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించి ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని కోరారు. జిల్లాలో చాలా భూ సమస్యలకు కారణమైన జాయింట్ ఎల్పీఎంలను సరిదిద్దాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ మాట్లాడుతూ, పాత పాస్ పుస్తకాల్లో దాదాపు చాలా వరకు తప్పులు ఉన్నట్లు గుర్తించామన్నారు. తొలుత డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇచ్చి, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నాకే తుది రికార్డులు రూపొందించాలని సూచించారు. తప్పులను సరిదిద్దే అవకాశాన్ని తాజాగా ప్రభుత్వం తహశిల్దార్లకు, ఆర్డీవోలకు కల్పించిందని చెప్పారు. క్షేత్ర స్థాయిలో వాస్తవాలను పూర్తిగా పరిశీలించి, ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని సూచించారు. రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా వచ్చే సమస్యలను 10 రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఇచ్చే పాస్ పుస్తకాల్లో ఒక్క తప్పు కూడా దొర్లకూడదని ఆదేశించారు. రెవెన్యూ రికార్డులను సవరించే బాధ్యతను పిపిటి ద్వారా జేసి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం.రామ్మోహన్ రావు, సర్వే శాఖ ఏడి విజయకుమార్, బొబ్బిలి డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, సర్వేయర్లు, విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## తెర్లాంలో ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు



**తెర్లాం, జనవరి 29 (మేజర్ న్యూస్) :** భీష్మ ఏకాదశి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. గురువారం పలు గ్రామాల్లో మహిళలు వివాహితులు దంపతులు రామాలయాలకు వెళ్లి సీతారామ కళ్యాణ వేడుకలలో పాలుపంచుకున్నారు అదేవిధంగా మాదం పట్ల వలస గ్రామములో వెలసిన శ్రీరామ ఆలయ మందిరంలో మహిళలు అత్యంత రమణయ్యంగా సీతా కళ్యాణాన్ని జరిపించారు. వేద పండితులు పురోహితులు శర్మ యాజ వారు మంత్రోచ్ఛారణ చేసి సీతారామ కళ్యాణాన్ని మహిళలకు దంపతులకు కన్నులు పండుగ జరిపించారు. అలాగే నెమలం పాములవలస కాగాశీ పెరుమాలి టెక్కలి వలస వెలగవలస పలు గ్రామాల్లో రామాలయాల్లో భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పలు వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్సై జయంతి

**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** ప్రయాణాల సమయంలో రోడ్డు బద్రతపై వాహనదారులు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పెదమానాపురం ఎస్సై జయంతి సూచించారు. రోడ్డు ప్రమాదాలు నిర్వాహరణే



లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాలు మేరకు ఎస్సై జయంతి ఆధ్వర్యంలో గురువారం కోమటిపల్లి రైల్వే గోడౌన్ వద్ద రైల్వే శ్రామికులు ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, అలాగే మద్యం సేవించి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. అలాగే సైబర్ క్రైమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా తుమ్మలపేట సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

- పీఏసిఎస్ చైర్మన్‌గా అజేయ్ బాబు ప్రమాణ స్వీకారం

- హాజరైన మాజీ మంత్రి పతివాడ నారాయణ స్వామినాయుడు, ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ బంగార్రాజు



**నెల్లిమర్ల, జనవరి 29, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మండలంలోని కొండవెలగాడలో తుమ్మలపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ప్రమాణ స్వీకారం గురువారం అట్టహాసంగా నిర్వహించారు. చైర్మన్ గా డిఎస్ విఎల్ ఎన్ రాజు(అజయ్ బాబు) డైరెక్టర్లగా లోగిష శ్రీను, పతివాడ గోవిందరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు, ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ రైతుల ఆదాయం పెంచే విధంగా సహకార సంఘాలు ముందడుగు వేయాలని, ప్రతి రైతుకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని చెప్పారు. వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో



మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, సీనియర్ నాయకులు, సువ్వాడ రవిశేఖర్, టిడిపి జిల్లా యువజన విభాగం నాయకులు ఐవిపి రాజు, కూటమి నాయకులు చనమల్లు వెంకటరమణ, గేదెల రాజారావు, పతివాడ తమ్మినాయుడు, పతివాడ అప్పలనారాయణ, కరిమజ్జి గోవిందరావు, పతివాడ అచ్చింనాయుడు, జనా ప్రసాద్, ఎంఎం నాయుడు, నల్లి చంద్రశేఖర్, మొయిద సీతంనాయుడు, నల్లం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# గీతం..శరగోపం.!

**● ప్రభుత్వ భూమిని “గీతం” కు అప్పగించే ప్రయత్నాల పై మండిపాటు ● కబ్జా భూమి స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు ఉపయోగించాలని డిమాండ్ ● జివిఎంసి కమిషనర్, మేయర్ కి వైసిపి ఫిర్యాదు ● కలెక్టర్ కు ఈమెయిల్, వాట్సాప్ ద్వారా సిపిఐ ఫిర్యాదు ● 30 తేదీన తాడో -పేడో తేల్చుకుంటామని హెచ్చరిక ● గీతం కబ్జా భూములను పరిశీలించిన వైసీపీ నేతలు**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ గీతం భూముల క్రమబద్ధీకరణపై విపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయి.గీతం యాజమాన్యం రాజకీయ కుటుంబానికి చెందినది కావడంతో, ఈ వ్యవహారం దుమారం రేపుతోంది.గీతం విద్యా సంస్థలకు సంబంధించిన భూముల క్రమబద్ధీకరణ అంశం ప్రస్తుతం రాజకీయంగా, ఈ నెల 30న జరగనున్న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని అజెండాలో చేర్చడం వివాదానికి దారితీసింది.అది అప్పనంగా భూములు కట్టబెట్టడమేనని వైసీపీ సహా వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ఆరోపణలు చేస్తున్నాయి.గీతం కబ్జాపై వైసీపీ శ్రేణులు గట్టి పోరాటం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే గురువారం నాడు విశాఖ వైసీపీ జిల్లా అధ్యక్షులు కేకే రాజు ఆధ్వర్యంలో ర్యాలీగా రుషికొండ వద్ద గల గీతం యూనివర్సిటీ ఆక్రమించి భూములను పరిశీలించడం జరిగింది.ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఆ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం విశాఖ ఎంపీగా ఉన్న భరత్ విద్యాసంస్థ వ్యవహారాలు చూస్తున్నారు. మాజీ ఎంపీ ఎంవీవీఎస్ మూర్తి మనవడు భరత్. ఆయన బాలకృష్ణ అల్లుడు కూడా. అంటే సీఎం చంద్రబాబుకు సమీప బంధువే. రాజకీయ కుటుంబం కావడంతో ఈ వ్యవహారంపై మరిన్ని ఆరోపణలు వస్తున్నాయి.గీతం సంస్థ 1980లలో స్థాపించబడింది.అప్పటి నుంచి వివిధ దశల్లో ప్రభుత్వం కేటాయించిన భూములతో పాటు, మరికొంత భూమిని సంస్థ తన అధీనంలో ఉంచుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. సుమారు 4 దశాబ్దాలుగా ఈ భూములు ఆ సంస్థ ఆధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది. విశాఖలోని అత్యంత ఖరీదైన రుషికొండ, ఎండాడ గ్రామాల్లోని సర్వే నంబర్లు 17/1, 17/28 వంటి చోట్ల ఈ భూములు ఉన్నాయి.సుమారు 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని క్రమబద్ధీకరించాలని జీవీఎంసీ ప్రతిపాదించింది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో , గీతం సంస్థ సుమారు 40 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని ఆక్రమించిందని ఆరోపిస్తూ రెవెన్యూ అధికారులు కొన్ని ప్రహరీ గోడలను కూల్చివేసి, భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఆ భూములకు కంచె వేసి ప్రభుత్వ భూమి అని బోర్డులు కూడా పెట్టారు. అక్కడ ప్రస్తుతం భూముల విలువ భారీగా పెరిగింది.

## గీతం ఆక్రమిత భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి..

విలువైన భూమిని ఒక ప్రైవేట్ సంస్థకు తక్కువ ధరకే లేదా ఉచితంగా క్రమబద్ధీకరించడంపై మాజీ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ వంటి మేధావులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, విద్యా సంస్థల అవసరాల దృష్ట్యా ఈ భూములను క్రమబద్ధీకరించాలని భావిస్తోంది. దీనిని జీవీఎంసీ కౌన్సిల్ అజెండాలో 15వ అంశంగా చేర్చారు. కౌన్సిల్ ఆమోదం పొందితే, ప్రభుత్వం నిర్ణయించిన క్రమబద్ధీకరణ ఫీజు చెల్లించి గీతం సంస్థ ఈ భూములను అధికారికంగా పొందవచ్చు. ఇప్పుడు దీనిపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. గీతం యూనివర్సిటీ కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాలకు ఉపయోగించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే వైసీపీతో సహా వివక్ష పార్టీలు కూడా కూటమి సర్కార్ తీరుపై ఆందోళన చేపడుతున్నాయి. ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేంత వరకు తమ పోరాటం ఆపేది లేదని ప్రతిపక్షాలు స్పష్టం చేస్తున్నాయి. గీతం యాజమాన్యం భూ కబ్జాలపై అప్పటి ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు మాట్లాడుతూ అది భూముల ఆక్రమణే అని స్పష్టం చేశారు. తాను ‘చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్’ (సీసీఎల్‌ఏ) బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో గీతం యూనివర్సిటీకి భూ కేటాయింపులను అడ్డుకున్నట్లు వెల్లడించారు. ఎన్.కిరణ్ కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో గీతం యాజమాన్యం సుమారు 34 ఎకరాల ప్రభుత్వ భూమిని కోరిందని, దీనిపై రాజకీయ ఒత్తిళు వచ్చినప్పటికీ నిబంధనలకు విరుద్ధమని తాను తిరస్కరించినట్లు పేర్కొన్నారు. గీతం కోరిన ఆ భూమిని ప్రైవేట్ సంస్థకు కాకుండా కేంద్ర ప్రభుత్వ విభాగాలైన ఇన్‌కమ్ ట్యాక్స్, కస్టమ్స్, సామాజిక సంక్షేమ శాఖలకు కేటాయిస్తూ 2014 ఫిబ్రవరి 26న సీసీఎల్‌ఏ నుంచి ప్రొసీడింగ్స్ ఇచ్చామని తెలిపారు. అయితే తాను పదవీ విరమణ చేసిన తర్వాత నాటి ప్రభుత్వం (టీడీపీ సర్కారు) నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని వెల్లడించారు. 2014లో ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ని రద్దు చేస్తూ 2017 మే 15న జీవో నం.165 విడుదల చేశారని చెప్పారు. అప్పటికే ఆ ప్రభుత్వ భూములను గీతం విద్యాసంస్థలు ఆక్రమించుకున్నాయన్న ఆరోపణలు వాస్తవమేనంటూ పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనప్పుడు దానిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఐవైఆర్ సమర్థించారు. ‘ఎవరు కబ్జా చేసినా ప్రభుత్వ భూమిని వెనక్కి తీసుకోవడం సరైన చర్యే’ అని స్పష్టం చేశారు.

## చంద్రబాబు ప్రభుత్వ అడ్డగోల నిర్ణయం..

ఇప్పటికే గీతం వర్సిటీకి కేటాయించిన ప్రభుత్వ భూములపై లోన్లు తీసుకునేందుకు గతేడాది అనుమతులు మంజూరు చేసింది. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గీతం కోసం అడ్డగోలు నిర్ణయాన్ని తీసుకుంది. గీతం కోసం గతంలో ఎండాడలోని సర్వే నం. 17/1, 17/28లోని 71.15 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. ఈ భూములు 22 ఏ జాబితాలో ఉన్నాయి. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత దానివన్నైద బ్యాంకులో లోన్లు తీసుకునేందుకు అడ్డగోలుగా అనుమతించింది. 22 ఏ నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూములను మార్టగేజ్ చేసి.. బ్యాంకుల నుంచి లోన్లు తెచ్చుకునే విధంగా అనుమతులు జారీ చేశారు. ఇప్పుడు ఆక్రమిత భూములను సైతం కట్టబెడుతున్నారు.పొట్ట కూటి కోసం వలస వచ్చి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలను పోలీస్ బలగాలు, పొక్లెయిన్లతో ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా నిర్వాసితులను చేస్తోందని, వీధి వ్యాపారులను కూడా అదే విధంగా తొలగిస్తోందని, మరోవైపు రూ.వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న బడాబాబుకి మాత్రం దానం చేస్తోందని ప్రతిపక్ష పార్టీల నేతలు ధ్వజమెత్తుతున్నారు. రాష్ట్రంలో పెద్దలకు ఒక న్యాయం, నిస్సహాయులకు ఇంకొక న్యాయమా అంటూ నిలదీస్తున్నారు.ప్రభుత్వ పెద్దలు తమ బంధువుకి చెందిన గీతం వర్సిటీ ఆక్రమించిన రూ.వేల కోట్ల విలువైన 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని క్రమబద్ధీకరణ పేరుతో దానం చేయాలని యత్నించడం అత్యంత దారుణమని మండిపడుతున్నారు. బీఎస్‌వో--24, రెవిన్యూ శాఖ 2012లో జారీ చేసిన జీవో నం.571 ప్రకారం ప్రభుత్వ భూముల్ని ప్రైవేట్ సంస్థలకు ఇవ్వకూడదని పేర్కొంటున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జమిందారీ సంస్థలు కావని, ప్రజాస్వామ్య విధానాలకు, చట్టాలకు లోబడి పని చేయాలని చెబుతున్నారు.



## రూ.5 వేల కోట్ల విలువైన భూములను అప్పగిస్తే సహించలేదు..

ఇదిలా ఉండగా మరోపక్క రూ.5 వేల కోట్ల విలువైన 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని గీతం విద్యా సంస్థలకు జీవీఎంసీ కౌన్సిల్ లో రెగ్యులరైజ్ చేయాలన్న ప్రతిపాదనను రద్దు చేయాలని కోరుతూ జీవీఎంసీ కమిషనర్, మేయర్ కి వైసిపి నేతలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖలో సీఎం చంద్రబాబు కుటుంబం భూదోపిడీకి పాల్పడుతోందని ఆరోపించారు. లక్షలాది ఫీజులు వసూలు చేస్తూ 54.79 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసిన గీతం విద్యాసంస్థలకు ఈ భూమిని అడ్డగోలుగా రెగ్యులరైజ్ చేయడానికి సిద్ధమైన ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పు పట్టారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కూటమిలో భాగస్వామ్యులుగా ఉన్న బీజేపీ నేతలతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు. 30 వ తేదీన జరగబోయే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ఈ భూమి రెగ్యులరైజ్ చేయాలన్న ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తామని చెప్పారు. ప్రభుత్వం తన ప్రతిపాదనను వెనక్కి తీసుకుంటే తప్ప, పోరాటం ఆగదని , మరింత ఉధృతంగా పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు.



## ప్రభుత్వ భూములు హారతి కర్పూరంలా స్వాహా చేసే పద్దతి ఆపాలి..

సిపిఐ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు కూడా గీతం భూకబ్జాపై విశాఖ జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంద్ర ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. ఇ మెయిల్, వాట్సాప్ ద్వారా పిర్యాదు చేయడం జరిగింది. గీతం హాస్పిటల్ యాజమాన్యం ఆక్రమణలో ఉన్న విశాఖపట్నం రూరల్ మండలం ఎండాడ గ్రామ సర్వే నెం. 15/1నుండి 15/5 వరకు 24.51 సెంట్లు, 16/4 లో 1.95 సెంట్లు, 17/27 లో 1.01 సెంట్లు, 17/30 లో 1.09 సెంట్లు, 18/2 లో 1.03 సెంట్లు, 20/5 లో 5.60 సెంట్లు, 20/10 లో 1.50 సెంట్లు, 20/12 లో 0.10 సెంట్లు, 191/1 లో 0.48 సెంట్లు, 191/2 లో 0.86 సెంట్లు, 191/9 లో 0.70 సెంట్లు వెరసి మొత్తం విస్తీర్ణం 42 ఎకరాల 39 సెంట్లు. ఋషికొండ గ్రామ సర్వే నెం37/2 లో 4.29 సెంట్లు, 38/1బి లో 7.27 సెంట్లు, 53/4 లో 0.03 సెంట్లు,55/3 లో 0.35 సెంట్లు, 61/5 లో 0.40 సెంట్లు,61/5 లో0.06 సెంట్లు వెరసి మొత్తం విస్తీర్ణం 12 ఎకరాల 40 సెంట్లు, రెండు గ్రామాల్లోని మొత్తం విస్తీర్ణం 54 ఎకరాల 79 సెంట్లు ఉన్న ఈ భూమిని రెగ్యులైజేషన్ చేసుకోవడానికి ఈనెల 30 వ తేదిన జరగబోవు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం కోసం 15 వ ఎజెండాగా పెట్టారని, ఇది పూర్తిగా అప్రజాస్వామ్యమని ఈ సందర్భంగా పైడిరాజు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రభుత్వం, ప్రజలు ఆస్తులు కాపాడవలసినదిపోయి అధికారం అడ్డం పెట్టుకొని ప్రభుత్వం భూములు హారతి కర్పూరంలా స్వాహా చేసే పద్దతి ఆపాలని కోరుతున్నట్లు చెప్పారు.

## గీతం భూములను పరిశీలించిన వైసీపీ నేతలు...

గీతం యూనివర్సిటీ కబ్జా చేసిన ప్రభుత్వ భూములను వైసీపీ నేతలు పరిశీలించారు.వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు ఆధ్వర్యంలో ఋషికొండ గీతం కాలేజీ వద్దకు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లారు. ఈనెల 30న జరగబోయే జీవీఎంసీ సమావేశంలో గీతం యూనివర్సిటీకి ప్రభుత్వ భూములు ఇచ్చే ప్రతిపాదనను అడ్డుకుంటామని హెచ్చరించారు.తాము చేస్తున్న పోరాటాలను కాదని ప్రభుత్వం తెగించి అడ్డగోలుగా ఆ భూములను అప్పగిస్తే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని ఆరోపించారు.ప్రజల అవసరాలకు ఉపయోగించవలసిన భూములను తమ కుటుంబ సభ్యులకు అప్పనంగా అప్పగించే ప్రయత్నాలు చేపడుతుందని విమర్శించారు.

# ఏపీఓ అవినీతి పై ఎంక్వయిరీ



**సంతబొమ్మాళి, జనవరి 29, మేజర్‌న్యూస్:** సంతబొమ్మాళి ఉపాధి హామీ ఎపిఓ పంగ నరసింహమూర్తి పై వరుస వస్తున్న కథనాలపై చెక్ పెట్టేందుకు ఎంక్వయిరీ చేస్తామని టెక్కలి డుమ ఏపీడి పి.శైలజ గురువారం తెలిపారు. ఎన్టీఆర్ స్వగృహ, మినీ గోకులం, ఆర్టికల్చర్ , ఏన్యుప్లాంటేషన్, గ్రావెల్ రోడ్డు సంబంధించి పెండింగ్ బిల్లులు లబ్ధిదారులు చెల్లించకుండా రూ. 12 లక్షల 33 వేల 350  తనకు నమ్మకమైన ఫీల్డ్ అసిస్టెంట్, అధికార పార్టీ నాయకుల ఖాతాల్లోకి గత ఏడాది ఆగస్టు నెలలో ఏపీఓ నరసింహమూర్తి జమ చేయించారు. ఐదు నెలలు కావస్తున్న లబ్ధిదారులకు చెల్లించకుండా అవినీతికి పాల్పడడం, ఈ విషయం బయటకు తెలియడంతో  వరుస కథనాలు పత్రికల్లో వెలువడ్డాయి. అలాగే  మేఘవరం-1 ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సూరాడ శ్రీనివాస్ కుమార్ గత ఏడాది అక్టోబర్లో విదేశాలకు వెళ్లి వెల్డింగ్ పని చేసుకుంటున్నారు. అయినా అతని ఖాతాలోకి ఈ ఏడాది జనవరి వరకు  ప్రతినెల రూ. 9750  జీతం చెల్లిస్తున్నారు. సదరు ఫీల్డ్ అసిస్టెంట్ తో ఏపీవో పంగ నరసింహమూర్తి ఒక అంగీకారానికి వచ్చి జీతంలో సగం ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా ఏపీవో అవినీతిపై పత్రికల్లో వరుస కథనాలు రావడంతో ఎట్టకేలకు డుమ పిడి లవకుమార్ ఆదేశాల మేరకు త్వరలోనే ఎంక్వయిరీ చేస్తామని ఏపీడి శైలజ తెలిపారు. మరోపక్క ఇంటిలిజెన్స్ అధికారులు కూడా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పేదలకు ఉపాధి పనులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకంలో ఏపీవో పంగ నరసింహమూర్తి చేస్తున్న అవినీతిపై కొంతమంది మేధావులు  సీఎం పేషి కు సంబంధిత అధికారులు తోపాటు ఏపీఓపై  ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది.

# తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి..!!



● సుప్రీమ్ ఆదేశాలతో ఏర్పడిన సిట్ దర్యాప్తు తుది నివేదిక లో వాస్తవాలు ● భక్తుల మనోభావాలు .. ఆరోగ్యంతో ఆడుకున్నారు ● దేవుడికి క్షమాపణలు చెప్పి వేడుకోండి.. ● అన్య మత ప్రచారం, దేవాలయాల విధ్వంసం, అస్తవ్యస్త నిర్ణయాలు ● పట్టు వస్త్రాలు సమర్పణలో కూడా సాంప్రదాయాలకు విరుద్ధంగా సమర్పించడం ● రామతీర్థాల విగ్రహాల మాయం, అంతర్వేది రథం దగ్ధం, దుర్గగుడిలో అపచారం, సింహాచలం భూములు కన్యక్రాంతం ● **19 -24** మధ్యలో వైసిపి నేత, నాయకులు అవినీతితో భక్తుల మనోభావాలు కాల రాశారు ● రథసప్తమికి వచ్చిన భక్తులు కొంచెం  ఇబ్బంది పడ్డారు. వారికి క్షమాపణలు తెలియజేస్తున్న ● అరసవెల్లి పరిసర రహదారులు వెడల్పు చేసి ఇబ్బందులు అధిగమిస్తాం ● వచ్చే ఏడాది రెట్టింపు భక్తులు వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తాం : శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జనవరి 29, మేజర్‌న్యూస్:** పవిత్ర తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదాలలో కల్తీ నెయ్యి కలపడం వాస్తవమని సిట్ తుది చార్జి సీట్లో పేర్కోవడం, ద్వారా అప్పటి వైకాపా నాయకులు , అప్పటి టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి పిఏ చిన్నప్పన్న అకౌంట్లకు కోట్ల నిధులు జమ కావడం ,వైసిపి నాయకులు చేసిన ఘోరాలు బట్టబయలు అయ్యాయని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర పేర్కొన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుపతి లడ్డులో వందల కోట్ల అవినీతి చేసి కల్తీ నెయ్యిని సరఫరా చేసి భక్తుల మహాభావాలను, వారి ఆరోగ్యాలతోనూ మాట్లాడుకున్నారని, సిట్ దర్యాప్తుతో వాస్తవాలు వెలుగులోకి రావడం వైసిపి నాయకులు గుగుల్ మొదలైందని పేర్కొన్నారు. ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకొని దేవునికి మన్నించమని వేడుకోవాలని సూచించారు. అస్తవ్యస్త నిర్ణయాలు తీసుకొని దేవాలయాల ప్రతిష్ట మంట కలిపారని, అనేక దేవాలయాలలో విధ్వంసాలకు పాల్పడ్డారని, మత విద్యాసాలు రెచ్చగొట్టారని, రామ తీర్థాలు విగ్రహాలు మాయం చేయడం, అంతర్వేది రథం దగ్ధం చేయడం, ఇతర దేవాలయాలలో అన్ని మతస్తులకు అవకాశాలు కల్పించడం వంటి సొంత నిర్ణయాలు తీసుకొని దేవాలయాల ఆచార వ్యవహారాలను తుంగలో తొక్కారని, ఎన్నో గోరాలు చేశారని, చేసిన ఘోరాలకు ప్రాయశ్చిత్తం లేదని, తప్పులను ఒప్పుకోకుండా అసత్య ప్రచారాలు, దవాయింపులు, మానుకోవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. ఇటీవల అరసవెల్లి రథసప్తమి వేడుకల్లో లక్షలాదిమంది భక్తులు తరలిరావడంతో ఏర్పాట్లు చేసినప్పటికీ కొందరి భక్తులకు ఇబ్బందులు కలిగాయని, టికెట్లు తీసుకున్న వారికి  వేర్వేరు మార్గాల్లో పంపించలేకపోయామని, భక్తులకు క్షమాపణ తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. తప్పిదాలను సరిచేసి మరింత మంది భక్తులు వచ్చే విధంగా ఆలయ పరిసరాల రహదారులను వెడల్పు చేసి, వచ్చేయడానికి ఏర్పాట్లు చేసేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఎక్కువమంది భక్తుల రాకను కూడా జీర్ణించుకోలేని వైసీపీ వాళ్లు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలకు వాస్తవాలు తెలుసని అన్నారు.. పాలలేని నెయ్యి తయారు చేయడం వైసిపి వాళ్ళకి చెల్లిందని మహాపచారానికి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి, చేసిన తప్పిదాలను ఒప్పుకుంటూ దేవుడిని వేడుకోవాలని సూచించారు. తెలియప పార్లమెంటరీ పార్టీ జిల్లా అధ్యక్షులు మాదలవలస రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను, విప్లవాత్మకమైన మార్పులను, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక వైసీపీ వాళ్లు క్రెడిట్ చోరీ అంటున్నారని, అది అవాస్తవమని, ప్రజలందరికీ వాస్తవాలు తెలుసని, చేసిన తప్పులను సరి చేస్తూ మెరుగైన సంస్కారం తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. తిరుపతి ప్రసాదములో కల్తీ జరిగిన వాస్తవాలు బయటికి రావడముతో వైసీపీ వాళ్ళలో భయం మొదలైందని అన్నారు. నగర తెదేపా అధ్యక్షులు పాండ్రంకి శంకర్, సీనియర్ నాయకులు పీఎంజే బాబు, తెదేపా పట్టణ మహిళా అధ్యక్షురాలు ప్రియా మాధవి, పట్టణ నాయకులు తోనంగి వెంకన్న యాదవ్, అందవరపు ప్రసాదు, అందవరపు సంతోష్, డి జ్యోతి భాస్కర్, విజయరామ్, తదితరులు పాల్గొన్నారు




# ఫ్లెక్సీల వివాదం వ్యక్తిగతం కాదు..

- ప్రమాదం గనుకే ఫిర్యాదు చేశాను - మానసికంగా ఎక్కడా వేధించలేదు - నడిరోడ్డుపై ప్రచార ఆర్భాటం ప్రమాదం కాదా - ప్రజల ప్రాణాలు పట్టని పాలకవర్గం - ప్రమాదం జరిగితే స్పందిస్తారా - ఫ్లెక్సీలు తొలగించేందుకు సహకరించండి - ఫిర్యాదారుడు యాళ్ల మల్లేశ్వరరావు



**నరసన్నపేట, జనవరి 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఫ్లెక్సీల తొలగింపు ప్రక్రియ పై పాలకవర్గం స్పందించిన విధానంపై ఫిర్యాదారుడు యాళ్ల  మల్లేశ్వరరావు గురువారం స్పందించారు. ప్రజా ఇబ్బందులపై మాత్రమే తాను ప్రశ్నించానని వ్యక్తిగత స్వార్థం తనకు లేదని, తనపై వ్యాఖ్యలు చేసిన వారు అది గుర్తించాలని, ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం జరుగుతుందని, దానికి ఈరోజు మాట్లాడినవాళ్లు ఏదైనా భరోసా ఇస్తారా అని ప్రశ్నించారు. తనపై వ్యక్తిగత దూషణలకు పెద్దలు ఆలోచించి మాట్లాడాలని, తాను ఫ్లెక్సీల తొలగింపు ప్రక్రియ నిర్వహించాలని జనవరి 9వ తేదీన ఫిర్యాదు చేస్తే రోజుకో కారణంతో ఈవో కాలం నెట్టుకొచ్చారని, తనకు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయవద్దని, పంచాయతీ సిబ్బందితో తొలగిస్తామని పలుమార్లు వాయిదా వేయడం, వాయిదా వేసిన రోజు తాను గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి ఈవోని అడగడం జరిగిందని, ఎప్పుడూ ఎక్కడా మానసికంగా వేధించలేదని, ప్రశ్నించడం తప్పేలా అవుతుందని, ఫ్లెక్సీలు తీస్తామన్నారు కాబట్టి తీయమని అడిగానని, సిబ్బంది కొరతని, ట్రాఫిక్ అని, పండగని, రథసప్తమని, పంచాయతీ సిబ్బందికి చెప్పాను తీసేస్తారని, ఇలా పలుమార్లు వాయిదా వేయడం జరిగిందని, సర్పంచ్ శంకర్ దృష్టికి తీసుకువెళ్లగా నాలుగు రోజుల్లో తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారని మల్లేశ్వరరావు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయానికి వచ్చి ప్రజా సమస్యపై మాట్లాడితే, ఫ్లెక్సీలు తొలగించమని అడిగితే మానసికంగా వేధించడం ఎలా అవుతుందో పంచాయతీ పెద్దలు చెప్పాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలో రోజుకు వేలాదిమంది ప్రజలు సంచరించే చోట, నడిరోడ్డుపై ఉన్న ఫ్లెక్సీలు తొలగించమంటే ఇంత రాద్ధాంతం చేయడం ప్రజలపై మీకున్న అభిమానాన్ని తెలియజేస్తుందని, ప్రజల ప్రాణం కంటే ఫ్లెక్సీలే ఎక్కువ అని పాలకవర్గం భావిస్తున్నట్టు ప్రజలు అనుకుంటున్నారని, ప్రైవేట్ ఆస్తులపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటే ఎవరు ప్రశ్నించారని మల్లేష్ అన్నాడు. చిన్నపిల్లలు మహిళలు వృద్ధులు, సంచరించే నడిరోడ్డుపై ప్రచార ఆర్భాటాలతో, నాయకుల భజనలు చేసేందుకు వినియోగించే ఫ్లెక్సీలను మానవతా దృక్పథంతో ప్రజల ప్రాణాలు రక్షించాలనే దృక్పథంతో, వెంటనే తొలగించాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ పెద్దలు భజనలు మాని ప్రజల రక్షణ కోసం ఆలోచించాలని సూచించారు. ప్రజా సమస్యలపై స్పందించాలని, ప్రశ్నించే హక్కు భారత ప్రజలందరికీ ఉందని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయొద్దని, పంచాయితీకి పన్నులు కట్టని పెద్దలు, ప్రజల ఇబ్బందులపై పట్టని నాయకులు తనపై వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని  మల్లేష్ అన్నాడు. జిల్లా కలెక్టర్ ఆదేశాల నైనా పంచాయతీ అధికారులు, పాలకవర్గం పాటించాలని, తనపై వ్యక్తిగత దాడి ఆపాలని, ఫ్లెక్సీలు తొలగించాలని విజ్ఞప్తి చేశారు.




## పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆధార్ క్యాంప్ నిర్వహణ



**గరుగుబిల్లి, జనవరి 29, మేజర్ న్యూస్ :** తపాలా శాఖ ఆధ్వర్యంలో గరుగుబిల్లి మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో గురువారం ప్రత్యేక ఆధార్ నమోదు కార్యక్రమ మును నిర్వహించడం జరిగిందని బొబ్బిలి సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ కిల్లాడ శ్రీనివాసరావు వెల్లడించారు. మండల కేంద్రం లోని తపాలా శాఖ కార్యాలయంలో ప్రత్యేక ఆధార్ నమోదు కార్యక్రమంలో భాగంగా ఐదు నుంచి 15 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు అవసరమైన సర్వీసులను అందజేయడం జరిగిందన్నారు. మానిడేటరీ బయోమెట్రిక్ అప్డేట్ ఉచితంగా చేశామన్నారు. ఈ మేరకు ప్రత్యేక ఆధార్ నమోదు కార్యక్రమం ప్రజల సద్వినియోగం చేసుకోవడం జరిగిందని ఐపీఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈసమావేశంలో స్థానిక సబ్ పోస్ట్ మాస్టర్ జి భారతి, గెంబలి ఈశ్వరరావు ,ఆర్.వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

## ప్రకృతి వ్యవసాయమే రైతుల భవిష్యత్తు భద్రతకు మార్గం : జిల్లా కలెక్టర్ డా:ఎన్. ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, జనవరి 29 (మేజర్ న్యూస్) :** ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా:ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రసాయన రహిత పద్ధతుల్లో పంటలను సాగు చేసే ప్రకృతి వ్యవసాయం వల్ల రైతుల ఆర్థికాభివృద్ధికి, ప్రజల ఆరోగ్య రక్షణకు, పర్యావరణ సమతుల్యతకు దోహదపడుతుందని అన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వల్ల నేల ఉత్పత్తి శక్తి తగ్గిపోతుందని, దానిని తిరిగి పునరుద్ధరించడానికి జీవామృతం, బీజామృతం వంటి సహజ పద్ధతులు అనుసరించడం అవసరమని ఆయన సూచించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ విభాగానికి సంబంధించిన లిటరేచర్ సంక్షిప్త మార్గ దర్శిని, ప్రకృతి వ్యవసాయంలో పియండిఎస్ సాగు మరియు ప్రయోజనాలు, పెరటి తోటల పెంపకం, ప్రకృతి వ్యవసాయం కోసం 9 సార్వత్రిక సూత్రాల పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి రెడ్డి అన్నపూర్ణ, సంఘం ప్రెసిడెంట్ కె.రత్న కుమారి, ఏడిఏ సెక్రటరీ,పాలకొండ, సవరపు అవినాష్, సీతానగరం వ్యవసాయ అధికారి, కోశాధికారి యం.శ్రావణ్ కుమార్ నాయుడు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, ఎపిసిఎన్ఎఫ్, వైస్ ప్రెసిడెంట్ పి. శంకరరావు, గుమ్మలక్ష్మి పురం వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు, పార్వతీపురం, సాలూరు ఎక్సక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్ఠు వ్యాధిపై అవగాహన సదస్సు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ప్రపంచ కుష్ఠు(లెప్రసీ) వ్యాధి రోజు సందర్భంగా గురువారం ఆంధ్రప్రదేశ్ వాలంటరీ హెల్త్ అసోసియేషన్, గుంటూరు వారి సహకారం తో స్థానిక జన చేతన సంస్థ ఆధ్వర్యంలో పాలకొండ పట్టణం వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా కుష్ఠు వ్యాధిపై చైతన్య పరుస్తూ సంస్థ ముద్రించిన కరపత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు, జన చేతన సంస్థ కార్యదర్శి బగాది శశిభూషణ చౌదరి మాట్లాడుతూ కుష్ఠు వ్యాధి బాక్టీరియా వల్ల వస్తుందని, ఇది చర్మం, నరాలపై ఎక్కువ ప్రభావం చూపుతుందని అన్నారు. అయితే ఈ వ్యాధి అతి ప్రమాదం కాదని, తెలిసిన వెంటనే వైద్య చికిత్స పొందాలని, ఇది సులభంగా అంటుకోదని,కలిసి భోజనం చేయడం, మాట్లాడడం, చేతులు కలపడం వలన అంటుకోదని,దీర్ఘ కాలం అతి దగ్గరగా నివసించినప్పుడు వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

అనవసరంగా భయాందోళనలు చెందకుండా, ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయి, సమయానికి చికిత్స తీసుకుంటే ఎటువంటి వైకుల్యం రాదని తెలిపారు. పాఠశాల పధానోపాధ్యాయులు బొత్స వెంకట రమణ మాట్లాడుతూ ఈ వ్యాధి కొన్నేళ్ల క్రితం చాలా ఎక్కువగా ఉండేదని, ఇప్పుడు చాలా వరకు తగ్గిందని, శరీరం పై మచ్చలు, దద్దుర్లు వచ్చి, అనుమానం వస్తే వెంటనే డాక్టర్ ని సంప్రదించాలని పేర్కొన్నారు. పాఠశాల 9వ తరగతి విద్యార్థిని శ్రావణి మాట్లాడుతూ కరపత్రం లోని విషయాలను వివరించడం జరిగింది. సహోపాధ్యాయులు పరాంకుశంనాయడు, పుష్పనాథ్ మాట్లాడుతూ కుష్ఠు వ్యాధితో పాటు ఎయిడ్స్, టీ బీ వ్యాధుల పట్ల కూడా ప్రతీ ఒక్కరూ అప్రమత్తం గా ఉండాలని కోరారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఉదయబాబు, నాగమణి, జీవరత్నం, మల్లేశ్వరరావు, గౌతమీ, గోపి, సంస్థ కోర్డినేటర్ ఎం. సరస్వతి లతో పాటు పాఠశాల విద్యార్థులు, కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## టెన్త్‌లో శత శాతం ఫలితాలు సాధించాలి : ఐటీడీఏ ఉప విద్యాశాఖాధికారి నారాయుడు

**సీతంపేట మేజర్ న్యూస్ :** బుడగరాయి జిపిఎస్, ఆశ్రమ పాఠశాలను గురువారం ఐటీడీఏ ఉపవిధ్యా శాఖాధికారి పాలక నారాయుడు ఆకస్మికంగా సందర్శించారు. జిపిఎస్‌లో ఒకటవ తరగతి మరియు రెండవ తరగతి పిల్లలు



తరగతి స్థాయికి తగినట్లుగా ఉన్నారు. జిఎఫ్ఎల్ఎన్ అమలుచేస్తున్నారు. నెంబర్స్ చార్టులో 50% పిల్లలు అంకెలు గుర్తిస్తున్నారు. చిన్న చిన్న పదాలు రాయగలుగుతున్నారు. జిఎఫ్ఎల్ఎన్ అమలు కచ్చితంగా జరగాలని సూచించడమైనది. అలాగే ఆశ్రమ పాఠశాల బుడగరాయి ని కూడా సందర్శించడం అయింది. ముస్తాబు కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని సూచించడం అయింది. 100% ఎస్ఎస్సి ఫలితాలు వచ్చే విధంగా ప్రణాళికలు తయారు చేసుకోమని సూచించడమైనది.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించడమైంది. రికార్డులు నిర్వహణ సక్రమంగా జరగాలని అన్ని రికార్డులు సిద్ధం చేసుకోవాలని సూచించడం అయినది. ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు జిఎఫ్ఎల్ఎన్ అమలు చేయాలని కోరడమైనదనీ నారాయుడు తెలిపారు. ఈయన వెంట ఏ ఎం ఓ చిరంజీవి, జి సి డి ఓ రాములమ్మ, హెచ్ఎం, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమాలు

- శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు
- అన్నప్రసాద వితరణ కార్యక్ర మశీలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు
- పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**గరుగుబిల్లి, జనవరి 29, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమములు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడహారతి, తదితర పూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు, అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాల యాల ప్రతిష్ఠాపకులు ఎస్‌విఎల్ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమములను నిర్వహించారు. అదేవిధంగా ఈహోమములు చేయించు కోవడం వల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు. ఆలయ అర్చకులుచే శ్రీఅనగా దేవి సహిత జైగురుదత్త హోమములను నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు.ఈహోమంలో కార్యక్రమంలో పాల్గొన్న దంపతు లకు దీక్ష వస్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు.అలాగే దాతలచే అన్నదానం కార్యక్రమము ను నిర్వహించడం జరిగిందని పేర్కొ న్నారు.పూజా కార్యక్రమాల్లో పాలకొండ, వీరఘట్టం, పార్వతీపురం, కొమిరి ,విశాఖపట్టణం, తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. ఈమేరకు పూజా కార్య క్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదములను అందజేయడం జరిగిందని తెలిపారు. గురువారం సందర్భంగా నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించారు.

## అర్ధలిలో మెగా వైద్య శిబిరం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలంలో అర్ధలి గ్రామ సచివాలయం ఆవరణలో గురువారం పశువైద్యాధికారి కృష్ణ చైతన్య కుమార్ ఆధ్వర్యంలో మెగా పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాలకొండ మండల పరిషత్ అధ్యక్షులు బొమ్మాలి భాను సుధాకర్ హాజరై ఆవుదూడకు టీకా పశువేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ పశు వైద్య శిబిరానికి పంచాయతీ మాజీ సర్పంచ్ కోడి శ్రీహరిరావు, మరియు కూటమి సీనియర్ నాయకులు పొగిరి వెంకటరమణ (పివిఆర్ ) మరియు పెద్ద ఎత్తున అర్ధలి గ్రామ రైతులు మరియు సచివాలయ పరిధిలోని గ్రామాల రైతులు తమ యొక్క పశువులను, ఆవు దూడలను తీసుకువచ్చి అవసరమైన మందులు సేకరించి ఇంజక్షన్లు మరియు టీకా లు వేయించడం జరిగింది. కార్యక్రమంలో అర్ధలి సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ పి. నవీన్ కుమార్ ఇతర పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వహిందూ మహాసంఘ భారత్ గుర్ల కోసాధికారిగా నాగులపల్లి



**గుర్ల, జనవరి 29 (మేజర్ న్యూస్) :** విశ్వహిందూ మహా సంఘ భారత్ (వరల్డ్ హిందూ ఫెడరేషన్)గుర్ల మండల కోశాధికారిగా నన్ను నియమించినట్లు నాగులపల్లి నారాయణ రావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కమిటీ కోశాధికారిగా నన్ను నియమించిన నేపథ్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కనకరాజుకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ విశ్వ హిందూ మహాసంఘ భారత్ వారు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని చెబుతూ హిందువులలో ఉన్న హిందూ ధర్మాన్ని చాటి చెబుతూ ప్రజలను చైతన్య వంతులు చేయడానికి తన వంతు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. హిందూ ధర్మపై ఉన్న నమ్మకాన్ని ప్రజల్లో తగ్గించడానికి చాలా వరకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు పురాణ ఇతిహాసాలు చెబుతున్నవి ఒక్కటే హిందూ ధర్మంలో ఉన్న విశిష్టతను నమ్మకాన్ని ఎవరూ వమ్ము చేయలేరని ముక్తకంఠంతో ఆయన తెలిపారు.

## పాడి రైతులు సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

### వైస్ ఎంపీపీ పాలవలస గౌరు



**బాడంగి, జనవరి 29, మేజర్ న్యూస్ :** పాడి రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ పాలవలస గౌరు అన్నారు గురువారం గజరాయుని వలస గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరమును ఆయన గ్రామ పెద్దలు మరియు డాక్టర్ ఎం సతీష్ కుమార్ నాయుడులుతో కలిసి ప్రారంభించారు పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ శిబిరాల్లో మండల పశు వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ నాయుడు పశువులకు, సన్నజీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అలాగే పశువులకు గర్భకోశ చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉప సర్పంచ్ టీ కాము నాయుడు, మాజీ ఎంపీటీసీ ఎన్.సత్యనారాయణ పాడి రైతులు వెటర్నరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి



**రామభద్రపురం, జనవరి 29(మేజర్ న్యూస్) :** మండలంలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల స్పెషలాఫీసర్ జి.ప్రశాంత్ కుమార్ కోరారు. మండల అభివృద్ధి కార్యాలయంలో గురువారం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు మండలంలో 310 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేదని, మార్చి నెలాఖరులోగా ఈ నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. లే అవుట్లో 215, సొంత స్థలాల్లో 95 ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదని అన్నారు. వీటిపై లబ్ధిదారులకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిన స్పందిం చకపోవడంతో ఉగాదిలోగా పనులు పూర్తిచేయకుంటే ఈ మంజూరు రద్దు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత లబ్ధిదారులకు అదనంగా రూ.50వేలు చెల్లిస్తుందని, ఈ అవకాశాన్ని లబ్దిదారులు ఉపయోగించుకోవాలని కోరారు. దీనిపై సంబంధిత లబ్దిదారులతో మాట్లాడి ఈ నిర్మాణాలు వేగవంతం అయ్యే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నం, ఉప తహసీల్దార్ గిరిధర్, హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్, డిప్యూటీ ఎంపీడీవో తులసి పాల్గొన్నారు.

## పార్క్‌లో ఉన్న మొక్కలకు విధిగా నీరు ఉండేలా చూసుకోవాలి : మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, జనవరి 29: మేజర్ న్యూస్ :** మున్సిపల్ పార్క్ లో ఉన్న మొక్కలకు విధిగా నీరు ఉండేలా చూసుకోవాలని, ఇంట్లో ఉన్న చెత్తను పారిశుధ్య కార్మికులకు అందించాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు బుధవారం కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో రాణి మల్లమ్మ దేవి పార్క్, చెరువుగట్టు మరియు రాతి పని వారి వీధి ఏరియాలలో పర్యటించారు. రాణి మల్లమ్మ దేవి పార్కు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఐ లవ్ బొబ్బిలి వద్ద ప్లానిటేషన్ సక్రమంగా మైంటైన్ చేయాలని మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వారికి ఆదేశించారు. రాణి మల్లమ్మ దేవి పార్క్ లోపల ఉన్న మొక్కలకు వాటరింగ్ చేయించాలని వాకర్స్ కు మరియు పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా మొక్కలకు ట్రిమ్మింగ్ చేయించాలని ఆదేశించారు. చెరువుగట్టు పై జరుగుతున్న కల్వర్టు నిర్మాణ పనులు పరిశీలించి మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వారికి సూచనలు జారీ చేశారు. రాతి పని వీధిలో పారిశుధ్య పనులను పరిశీలించి వారి ఇంటి నుండి వస్తుంటా చెత్తలను నేరుగా పారిశుద్ధి కార్మికులకు అందించేలా చర్యలు తీసుకోవాలని, వారికి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు.

## ఈకేవైసీ త్వరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి



**బొబ్బిలి, జనవరి 29 (మేజర్ న్యూస్) :** ఈకేవైసీని త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బొబ్బిలి మండలం మెట్టవలస సచివాలయం, రైతు సేవా కేంద్రం, ఆయుష్మాన్ భారత్ వెల్ నెస్ సెంటర్ ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సచివాలయం సిబ్బంది హాజరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది ప్రస్తుతం ఏ విధుల్లో నిమగ్నమై ఉన్నారో తెలుసుకున్నారు. రిసర్వే, ఇకేవైసి ప్రక్రియల గురించి సచివాలయ సిబ్బందిని ప్రశ్నించారు. ఈకెవైసిని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం సేకరణపై ఆరెస్కె సిబ్బందిని ప్రశ్నించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలగురించి వెల్ నెస్ సెంటర్ సిబ్బందిని అడిగారు. మందులను, వైద్య పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. తనిఖీలో తహసీల్దార్ ఎం.శ్రీను పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేయడంలో వైసీపీ నేతలు పిహెచ్‌డిలు చేశారు



**గుర్ల, జనవరి29 (మేజర్ న్యూస్) :** ప్రజలను మోసం చేయడం లో వైసీపీ నేతలు పిహెచ్ డి లు చేసారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం తిరుముల లడ్డు అపవిత్రం చేసిన దానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ధర్మ రక్షణ యాత్రలో భాగంగా గుర్లలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ముందుగా గుర్ల గ్రామంలో ఉన్న వెంకటేశ్వర ఆలయాన్ని శుద్ధి చేసి పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తిరుముల లడ్డును అపవిత్రం చేసిందన్నారు.కల్తీ నెయ్యితో లడ్డూలను తయారు చేసి భక్తుల మనో భావాలను కించ పరచడమే కాకుండా వారి ఆరోగ్యాన్ని చెడగొట్టారని సంగతి మర్చిపోయారని అన్నారు.కల్తీ నెయ్యి వాడకం ద్వార 251 కోట్ల రూపాయలు స్కామ్ జరిగి నట్లు సిట్ విచారణలో తేలిందన్నారు.స్కామ్ లో పాత్రధారులు సుత్రదారులు అందరి పైన చర్యలు తీసుకోవాలన్నారు.తిరుముల తిరుపతి దేవస్థానంలో గత వైసీపీ ప్రభుత్వం లో టిటిడి ఛైర్మన్ లు కల్తీ నెయ్యి వాడి లడ్డు తయారు చేశారన్న దానిపై కేసులు వేసిన సంగతి తెలిసిందే,సిట్ నివేదిక రావడంతో నిజాలు బట్టబయల అయ్యేసరికి వారు నోటికి వచ్చినట్లు మాట్లడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్నె సన్యాసి నాయుడు,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ,జిల్లా పార్టీ ఉప అధ్యక్షులు వి.రమణ మూర్తి, తెట్టంగి పిఎ సిఎస్ చైర్మన్ తిరుములరాజు కిరణ్ కుమార్, నియోజ వర్గ ఏఎంసి ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్,మండల పార్టీ అధ్యక్షులు చనమల మహేశ్వర రావు,గూడెం పిఎసిఎస్ చైర్మన్ పిల్లా అప్పల నాయుడు, మండల పార్టీ ఉప అధ్యక్షులు కిలారి సూర్య నారాయణ, సంచాన సన్యాసి నాయుడు, మండల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాహన డ్రైవర్లకు ఆరోగ్య, కంటిచూపు పరీక్షలు






**విజయనగరం, జనవరి 29మేజర్ న్యూస్ :** జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వాహన డ్రైవర్లకు ఆరోగ్య పరిక్ష కంటి చూపు పరీక్షల కోసం వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఉప రవాణా కమిషనర్ డి.మణికుమార్ మాట్లాడుతూ వాహన డ్రైవర్లకు ఆరోగ్య పరీక్ష, కంటి చూపు కూడా ఒక కారణమని, కంటి చూపు సరిగా లేకపోవడం వల్ల ఎదురగా వచ్చే వాహనలు కనిపించక , రోడ్డు భద్రత సంకేతాలు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారని చెప్పారు. అందువల్ల వాహన డ్రైవర్లకు అందరూ క్రమం తప్పకుండా కంటి చూపు పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ ఆసుపత్రి వైద్య బృందం, మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు యు.దుర్గాప్రసాద్, యమ్. శశి కుమార్, యమ్.ఉష, వి.శ్రావ్య, యన్ రమేష్ కుమార్ నవిన్ కుమార్, వి.ఐశ్వర్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావుకు మెమో జారీ చేసిన పంచాయతీ విస్తరణాధికారి

**పూసపాటిరేగ, జనవరి 29, మేజర్ న్యూస్ :** మండలంలోని కుమిలి పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావుకు మెమో జారీ చేసినట్లు మండల పంచాయతీ విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్ రావు తెలిపారు.

ఇటీవల కుమిలి బిసి వసతి గృహం తో పాటు ఎస్సీ హాస్టల్ ప్రాంగణాల్లో ఉన్న విలువైన చెట్లను ఫారెస్ట్ అనుమతుల్లేకుండా పంచాయతీ కార్యదర్శి సహకారంతో చెట్లను నరికి వేశారు అంటూ గ్రామానికి చెందిన జనసేన నాయకుడు దల్లి గౌతమ్ రెడ్డి, జిల్లా కలెక్టరేట్ తో పాటు మండల పరిషత్, తాసిల్దార్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేయగా'లో కూడా కథనం వెలువడింది. దీనితో ఇప్పటికే విచారణ చేపట్టిన మండల పంచాయతీ విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్రావు జిల్లా అటవీ శాఖ అనుమతులతో పాటు చెట్లను నరికి వేసినప్పుడు బహిరంగ వేలం కూడా వేయకపోవడానికి గల కారణాలను సూచిస్తూ పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావుకు మెమోను జారీ చేసినట్లు జ్ఞానేశ్వర్ రావు తెలిపారు.

# మహాత్మా మన్నించు!! ఇవి అవినీతి బీటలు

## - ఊడిపోతున్న గ్రానైట్ పలకలు - పడకేసిన వాటర్ ఫౌంటైన్స్





**విజయనగరం కార్పొరేషన్, జనవరి 29 (మేజర్ న్యూస్) :** నగరంలోని ఎస్ బిఐ మెయిన్ బ్రాంచ్ సమీపంలో పెద్ద చెరువు గట్టుపై 2024వ సంవత్సరంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి గ్రానైట్ పలకలను వేశారు. అయితే గోడ బీటలువారి కూలడానికి సిద్ధంగా ఉండగా, గ్రానైట్ పలకలు ఊడిపోతున్నాయి. ఫలితంగా సాయంత్రం పూట ఆహ్లాదం కోసం వచ్చిన సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు. గోడకు బీటలు వారడంతో ఎప్పుడు కూలిపోయిందోనని భయాందోళన చెందుతున్నారు. నగర సుందరీకరణలో భాగంగా వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ




స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి గాంధీ విగ్రహం ఏర్పాటు చేశారు. ఇందుకు 60 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. గాంధీ విగ్రహం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి గ్రానైట్ పలకలు వేశారు. అయితే నాణ్యతా లోపం వల్ల గ్రానైట్ పలకలు ఊడిపోతున్నాయి. అలాగే ప్రహరీ గోడ ఎప్పుడు కూలిపోయిందోనని సందర్శకులు భయాందోళనకు గురవుతున్నారు. లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన గోడలు బీవారడంతోపాటు, గ్రానైట్ పలకలు ఊడిపోవడం పట్ల సందర్శకులు మండిపడుతున్నారు. నాణ్యత లేని అరకొర వసతులతో పనులు చేపట్టిన నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు చేతులు దులుపుకున్నారని వారు వాపోతున్నారు. నాణ్యత ప్రమాణాలను పాటించకుండా లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన వీటీ వల్ల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరులా అయిందని వారు అంటున్నారు.

**పడకేసిన నిర్వహణ :** గాంధీ విగ్రహం, వాటర్ ఫౌంటైన్స్ నిర్వహణా బాధ్యతలను స్థానికంగా ఉన్న ఎన్ఆర్ఐ ఆసుపత్రి యాజమాన్యానికి అప్పగించారు. అయితే సెక్యూరిటీ సిబ్బందిని రక్షణగా పెట్టిన ఆసుపత్రి యాజమాన్యం నిర్వహణకు కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు.




# టెక్నాలజీ వాడారు-మిస్సింగ్ చేదించారు

## - 8 ఏళ్ల తర్వాత తల్లిదండ్రులు చెంతకు కుమారుడు

**గుర్ల,జనవరి29, మేజర్ న్యూస్ :** ఎనిమిది సంవత్సరాలుగా తన కొడుకు కోసం తల్లడిల్లుతున్న ఓ తల్లిదండ్రులు అతని రాక కోసం కొన్ని ఏళ్లుగా నిరీక్షిస్తున్నారు, తమ కొడుకును తిరిగి వారి చెంతకు చేర్చి, వారి 8 యేండ్ల చింతను తీర్చారు గుర్ల పోలీసులు. ఇదంతా టెక్నాలజీతో సాధ్యమైంది. గురువారం తల్లిదండ్రులకు తన కుమారులను గుర్ల పోలీస్ స్టేషన్లో అప్పగించారు వివరాల్లోకి వెళితే... గుర్ల మండలం, చింతలపేట గ్రామానికి చెందిన పాలూరు పైడిరాజు అనే వ్యక్తి 2018 సంవత్సరంలో తనకు పెళ్లి వద్దు అంటూ అలిగి తన ఇంటి నుండి వెళ్ళిపోయాడు.అప్పటి నుండి అతని తల్లిదండ్రులు కుమారుడు ఆచూకీ కోసం వెతుకుతూనే ఉన్నారు.



దీనిపై 2018 లో గుర్ల పోలీస్ స్టేషన్ లో పిర్యాదు కూడా చేశారు, దానితో పోలీసులు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేశారు, కానీ తన కుమారుడి ఆచూకీ తెలియలేదు.2019-2020 సంవత్సరలలో దేశంలో కరోనా తీవ్ర ప్రభావం చూపడంతో తమ కుమారుడి రాకపై ఆశలు సన్నగిల్లి, ఈ 8 సంవత్సరాలుగా పూర్తిగా నిరాశ నిస్పృహ లోకి వెళ్ళిపోయారు. కొన్ని రోజుల క్రితం ఆ గ్రామ సందర్శనలో ఆ తల్లిదండ్రుల ఆవేదనను స్వయంగా తెలుసుకున్న గుర్ల ఎస్ఐ పి.నారాయణ రావు ఈ కేసును సవాలుగా తీసుకుని, ఉన్నతాధికారుల సలహాల మేరకు ఒక టీంను (మురళి మరియు సురేష్) ఏర్పాటు చేసి, దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు.ఇప్పుడున్న టెక్నాలజీను ఉపయోగించి ఆతను తెలంగాణ రాష్ట్రం, మహబూబ్ నగర్ జిల్లా లో ఉన్నాడని తెలుసుకుని, వెంటనే తన టీమ్‌ను పంపి, వారి కుమారుడిని తిరిగి ఆ తల్లిదండ్రులకు అప్పగించారు.

ఇన్ని రోజులు తన తల్లిదండ్రులు ఏమంటారో అనే భయంతో తిరిగి రాలేదని, ఇప్పుడు పోలీసులు తనను వారికి దగ్గర చేసినందుకు తనకు మరియు ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవని, తనతో పాటు తన కుటుంబ సభ్యులు మరియు ఆ గ్రామస్తులు అందరూ గుర్ల పోలీస్ వారి సేవలకు కృతజ్ఞతలు తెలిజేశారు.విజయనగరం జిల్లా ఎస్పీ ఏ. ఆర్ దామోదర్ రావుతో పాటు చీపురుపల్లి ఎస్‌డిపిఓ ఎస్.రాఘవులు ఆదేశాలుతో చీపురుపల్లి సిఐ జి.శంకరరావు ఈ మిస్సింగ్ కేసులో నూతన టెక్నాలజీ వినియోగం పై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి సూచనలు ఇవ్వడం వలన ఈ కేసును 8 సంవత్సరాలు గడిచిపోయిన ఆ టెక్నాలజీతో చేధించగలిగాం అని అన్నారు, ఇలాంటి వాటి వలన పోలీసులు పట్ల ప్రజలకు నమ్మకం, గౌరవం మరింత పెరుగుతాయని చీపురుపల్లి సిఐ జి.శంకరరావు తెలిపారు. అంతేకాకుండా టెక్నాలజీ వాడిన సిబ్బంది మురళినీ కే కేసు ఛేదించడానికి సహకరించిన సురేష్‌ను సిఐ అభినందించారు.

# పిండ్రంగివలసలో ఘనజీవామృతం తయారీ



**బాడంగి, జనవరి 29, మేజర్ న్యూస్ :** మండలంలోని పిండ్రంగివలస గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎఫ్ఎంటివై. సత్యనారాయణ ఆధ్వర్యంలో 1000 కేజీల పేడతో నాణ్యమైన ఘనజీవామృతం తయారు చేశారు.ఈ సందర్భంగా ఘనజీవామృతం వాడకం ద్వారా నేల సారవంతం పెరగడంతో పాటు పంట దిగుబడులు మెరుగుపడతాయని, రసాయన ఎరువుల వినియోగం తగ్గి సాగు ఖర్చులు తగ్గుతాయని ఎఫ్ఎంటి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐసీఆర్‌పీలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అబద్దపు హామీలతో కూటమి ప్రభుత్వం గద్దెనెక్కింది

## - మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



**నెల్లిమర్ల, జనవరి 29 (మేజర్ న్యూస్) :** అబద్దపు హామీలిచ్చి కూటమి ప్రభుత్వం గద్దెనెక్కిందని మాజీ ఎమ్మెల్యే, వైసిపి నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశానుసారం మండలంలోని తంగుడిబిల్లి, ఎటి అగ్రహారం, దన్నానపేట, రామతీర్థం, సీతారామునిపేట, గొర్లిపేట, కొత్తపేట, మొయిద, పూతికపేట, గరికిపేట, కొండగుంపాం, సారిపల్లి, కొండవెలగాడ, చిన్నబూరాడపేట, పెద బూరాడపేట, పారసాం, చంద్రమ్మపేట, టెక్కలి గ్రామాలలో ఆయన గురువారం పర్యటించారు. బడ్డుకొండ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లకే ప్రజలలో వ్యతిరేకతను మూటకట్టుకుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ సూపర్ సిక్స్‌కి మంగళంపాడిందని చెప్పారు. వైసిపి అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. గ్రామ పార్టీ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, వైసిపి మండల అధ్యక్షులు గదల సన్యాసి నాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, నాయకులు దంతులూరి గిరిబాబు, సర్పంచి పతివాడ అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.కోట మండలానికి సంబందించి 61 మంది పాడి రైతులకు రూ.12 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట జనవరి 29 (మేజర్ న్యూస్) :** పాడి రైతులు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పరిపాలన అందిస్తుందని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు శుక్రవారం మండలం లోని 61 మంది రైతులకు 2014-19 సంవత్సరాలలో టీడీపీ ప్రభుత్వం పాడి రైతులకు గోశాల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించే పథకం ప్రవేశ పెట్టగా కొందరు రైతులకు బిల్లులు పెండింగ్ లో ఉండిపోగా వైసీపీ ప్రభుత్వం వీటిని విడుదల చేయలేదు అన్నారు. ఈ పథకం ద్వారా గోవుల సంరక్షణతో పాటు, పంచగవ్య ఉత్పత్తుల వినియోగాన్ని పెంచి గోశాలలను ఆర్థికంగా స్థిరపరచడం లక్ష్యమని ఆమె తెలిపారు.ఇప్పుడు కూట మి ప్రభుత్వం

2014-19 మధ్య గల గోశాలల పెండింగ్ బిల్లులకు సంబందించి ఎల్.కోట మండలానికి గాను 61 మంది పాడి రైతులకు మంజూరైన రూ.12 లక్షల రూపాయలు విడుదల చేయగా ఆ చెక్కులను ఎల్ కోట ఎంపీడీఓ కార్యాలయం లో జరిగిన సమావేశం లో పాడి రైతులకు ఎమ్మెల్యే లలిత కుమారి తన చేతుల మీదుగా అందించారు.ఆర్థిక లోటు వున్నా అప్పటి లో పాడి రైతులకు మేలు చేసే ఉద్దేశ్యం తో ఈ పథకం నారా చంద్రబాబు ప్రవేశ పెట్టారని వైసీపీ ప్రభుత్ వం ఆ పథకం ను ఆపేసింది అని అన్నారు రైతుల కోసం ఆలోచన చేసి ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వం మాత్రమే అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్ అప్పారావు ఉపాధి ఏ పి ఏం విజయ లక్ష్మి ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మండలం పార్టీ అధ్యక్షులు కరెడ్ల ఈశ్వరరావు,మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి,ఏఎంసీ డైరెక్టర్ పుట్టా శ్రీను, సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, సీనియర్ నాయకులు కన్నబాబు,దేముడు నాయుడు మాస్టర్, ఈశ్వరరావు, మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణకు ఆధ్యాత్మిక శోభ

## - మనిషి మరణించినా ఆధ్యాత్మిక చింతనగా భావించి ప్రత్యేక పూజలు
## - సత్యనారాయణ వ్రతాలు, అన్న సమారాధనతో వెల్లువిరిసిన ఆధ్యాత్మిక కార్యక్రమం



**పూసపాటిరేగ, జనవరి 29 (మేజర్ న్యూస్) :** ప్రతి ఏటా భీష్మ ఏకాదశి పర్వదినాన పతివాడ కుటుంబీకుల ఆరాధ్య దైవం చిరంజీవి, దైవం సంభూతుడుగా కొలిచే సత్యనారాయణ విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలతో పాటు, సత్యనారాయణ వ్రతాలు నిర్వహించడం గత మూడు తరాలుగా ఆనవాయితీగా వస్తోంది. పూసపాటిరేగ మండలం చల్లవాని తోట పంచాయతీ కి చెందిన పతివాడ రాజనాయుడుకు 19 50లో ఐదుగురు సంతానం కాగా అందులో సత్యనారాయణ ఉండేవారు. జన్మించిన కొన్నాళ్లకే సత్యనారాయణ తనువు చాలించడంతో తండ్రి రాజినాయుడు తో పాటు మిగిలిన కుమారులు కూడా సత్య నారాయణ తనువు చాలించిన విషయాన్ని జీర్ణించుకోలేక పోయారు. దీనితో తండ్రి కొడుకులు సత్యనారాయణను ఆరోగ్య దైవంగా భావించి ఓ గుడిని కూడా నిర్మించారు. అందునా సత్యనారాయణ భీష్మ ఏకా దశి పర్వదినాన 1952లో తనువు చాలించడంతో పత్తివాడు కుటుంబీకుల ఇంటి ముందునే గుడిని నిర్మించి నువ్వే కాకుండా ప్రతిరోజు నిత్య దీపారాధన తో పాటు ప్రతి యాట సత్యనారాయణకు మొక్కులు చెల్లించుకోవడం అనాధగా వస్తోంది. మూడు తరాల నుంచి వస్తున్న ఈ సాంప్రదాయాన్ని మూడో తరానికి చెందిన ప్రతివాడు కుటుంబీకులు ఆచారాన్ని పాటిస్తూ వస్తున్నారు. తాజాగా గురువారం భీష్మ ఏకాదశి పర్వదినం కావడంతో చల్లబాన తోట సత్యనారాయణ గుడి ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. వేకువ జాము నుంచే సత్యనారాయణ విగ్రహానికి పాలాభిషేకాలతో పాటు పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించారు అనంతరం సామూహిక సత్య నారాయణ వ్రతాలను కూడా నిర్వహించారు. గుడి ప్రాంగణంలో హరే రామ హరే కృష్ణ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని కూడా నిర్వహించడంతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక దయనందన కార్యక్రమంలో స్థానికులు, ఇతర ప్రాంతాలకు చెందిన వారు పునీతమయ్యారు. చల్లవాని తోట పంచాయతీ నుంచే కాకుండా రిలీవలస పరిసర ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి చేరుకొని ప్రత్యేక పూజలను చేయడమే కాకుండా అన్నప్రసాద కార్యక్రమాన్ని దైవ ప్రసాదంగా భావించి స్వీకరించారు.

## ఘనంగా ఎల్.కోట కళ్యాణ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షి కోత్సవం



**లక్క వరపు కోట జనవరి 29 (మేజర్ న్యూస్) :** మండలంలోని జామి వీధి సమీపంలో లో గల శ్రీ కళ్యణ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ 4వ వార్షికోత్సవం శుక్రవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా ఘనంగా నిర్వహించడం జరిగింది ఆలయ ధర్మ కర్త దమర సింగి సాయి కమిటీ సభ్యులు లెంక గోపి జామి గణేష్ ఇతర గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ప్రత్యేక పూజలు స్వామి వారికి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధాలతో స్వామికి పూజలు నిర్వహించడంతో పాటు తమ కోర్కెలు తీర్చమని కష్టాలు దరి చేరనీయ వద్దని స్వామి ని వేడుకున్నారు ఈ సందర్బంగా మధ్యహ్నం అన్న సమారాధన కార్యక్రమం ధర్మ కర్త దమర సింగ్ సాయి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మహిళలు యువత పాల్గొన్నారు. రానున్న రోజుల్లో ఈ ఆలయం అభివృద్ధికి భక్తుల సౌకర్యం కోసం మరిన్ని ఏర్పాట్లు చేసే ఆలోచనలో ఉన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు అందరి సహకారం తో స్వామి వారి ఆలయంలో నిత్య పూజలు నిర్వహించడం జరుగుతుంది అని సాయి తెలిపారు.



# మా భూములకు రక్షణ కల్పించండి

## - మా కుటుంబాలను రోడ్డుకు లాగొద్దని జెసీ ముందు వేడుకున్న భోగాపురం మండల రైతులు
## - ఆందోళన చెందొద్దు.. దైర్యంగా ఉండండి: జేసీ



**భోగాపురం, జనవరి 30 (మేజర్ న్యూస్) :** మాకు జీవనాధారమైన భూములను తీసుకునేందుకు చేపడుతున్న చర్యలను తక్షణమే నిలిపివేయాలని, మా కుటుంబాలు భూములు మీదే బ్రతుకుతున్నామని, అలాంటి మమ్మల్ని రోడ్డుకు లాగొద్దంటూ జెసి ముందు భోగాపురం మండలానికి చెందిన రైతులు వేడుకున్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్లో జెసి సేతు మాధవన్ ను కలిసిన భోగాపురం మండలానికి చెందిన రైతులు స్థానికంగా ఉన్న పరిస్థితిని వెల్లడించారు. ఇప్పటికే మండలంలోని భూములు కోల్పోయిన రైతులంతా ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో.. అలాంటి దుస్థితిని తమకు తీసుకురావద్దంటూ జెసికి చెప్పారు. ఇటీవల రైతన్నల పండించిన పంట జిల్లాలోనే అత్యధికంగా ప్రభుత్వం కొనుగోలు చేసిన విషయం తమకు తెలిసిందేనని, కేవలం నీటి ఆధారమైన పంట భూములను ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు తీసుకోవడంపై వెనక్కి తగ్గే ప్రయత్నం మీ ద్వారా చేయాలంటూ జెసి ముందు విన్నవించుకున్నారు. అక్కడ ప్రతి విషయం తమకు తెలిసిందేనని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నా వంతు ప్రయత్నం చేస్తానని రైతులకు జేసీ హామీ ఇచ్చారు. జెసిని కలిసిన వారిలో భోగాపురం, ముంజేరు, నందిగాం ప్రాంతాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భవిష్యత్తులో రైతుల కార్యచరణ ఏవిధంగా ఉంటుందో వేచి చూడాల్సిందే.



### సబ్ స్టేషన్‌లో పనులు కారణంగా
## విద్యుత్‌కి అంతరాయం : ఏఈ

**లక్కవరపు కోట జనవరి (మేజర్ న్యూస్) :** లక్క వరపు కోట మండలం ఎల్.కోట సెక్షన్‌లో గల సబ్ స్టేషన్‌లో తేది 31 శనివారం నాడు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 15:30 వరకు జి.సురేష్ బాబు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ రూరల్ వారి ఆదేశాల మేరకు ఆర్ డి ఎస్ ఎస్ స్కీము ద్వారా అడిషనల్ కొత్త బ్రేకర్ మరియు కొత్త లైన్స్ 33/11కెవిఎల్ కోట సబ్స్టేషన్ పరిధిలో జరుగుతున్నా కారణం గా, కావున 11కెవిఎల్ కోట టౌన్ ఫీడర్,11కెవిఎల్ కోట రూరల్ ఫీడర్‌పై ఉన్నటువంటి విలేజ్ లకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగును. అని ఏఈ రామారావు తెలిపారు. దీనివలన ఎల్.కోట,గొల్జం,కల్లెంపూడి, ఎల్‌కెఎస్ఆర్ పురం, పాటూరు, బొద్దాం, ముక్కుందపురం మరియు ఒబాలయ్య పాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ప్రజలు సహకరించాలని అన్నారు.

## రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి



**రామభద్రపురం, జనవరి 29 (మేజర్ న్యూస్) :** ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఎంపీడీవో రత్నం సూచించారు. మండల పరిధిలోని ఆరిక తోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆమె తనిఖీ చేశారు. ఈ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ సీజన్లో వచ్చే వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించాలని అన్నారు. అలాగే ఆసుపత్రిలో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజల నుంచి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. అలాగే ఉచిత డెలివరీలు, మందుల గురించి కూడా ఆరా తీశారు. ఆసుపత్రిలో ఎక్కువగా డెలివరీలు జరిగే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను కూడా పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

## పశుఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

### టిడిపి మాజీ సర్పంచ్ మిత్తి రెడ్డి ఈశ్వరరావు



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** పశు ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పశుఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని పోరలిమాజీ సర్పంచ్ మిత్తి రెడ్డి ఈశ్వరరావు అన్నారు. మండలంలో పోరలి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచితపశు ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న సందర్భంగా ఈయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాలలో రెండు వెటర్నరీ టీములతో నట్టల నివారణ, వ్యాధినిరోధక టీకాలు, గర్భ కోస వ్యాధుల చికిత్స వంటి సేవలను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు., పాడి రైతులు తమ పశువులను ఈ శిబిరాలు తీసుకువచ్చి, ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల విగ్రహాల ఊరేగింపు



**తెర్లాం, జనవరి 29 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని టెక్కలి వలస గ్రామంలో గురువారం సీతారాముల కల్యాణ మహోత్సవంలో భాగంగా విగ్రహాల ఊరేంగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రామా నికి చెందిన పోలిశెట్టి శ్రీను ఉషారాణి దంపతులు సువర్చాలాదే వి.వసుదేవ సమేత అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆ దంపతులు అధ్వర్యంలో సీతారామ కళ్యాణం వైభోపేతంగా నిర్వహించారు. వేదపండితులు మావుదూరి వెంకట రమణ శర్మ వారు కల్యాణ మహోత్సవాన్ని జరిపించి దంపతులకు మహిళలకు భీష్మ ఏకాదశి వేడుకలు గుర్తి చేసి ఆశ్వీరదించారు. అనంతరం అన్నసమారాధన కార్య క్రమం నిర్విఘ్నంగా నిర్వహించారు. సాయంత్రం సీతారాములు విగ్రహాల ఊరేగింపు విజయవంతం చేశారు.

## జాతిపిత మూలాలు చెరిపే కుట్ర

**- కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జ్ బత్తిన మోహన్**



**పార్వతీపురం రూరల్ జనవరి 28 మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకువచ్చి జాతిపిత మహాత్మా గాంధీజీ పేరును తొలగించ డాన్ని తీవ్రంగా ఉపాధి కార్మికులు వ్యతిరేకిస్తున్నట్లు పార్వతిపురం కాంగ్రెస్ నియోజవర్గం ఇంచార్జ్ బత్తిన మోహన్ అన్నారు ఈ మేరకు బచావో సంగ్రహ కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం మండలంలో ఎంఆర్ నగర్ గ్రామపంచాయతీ దళిత వాడలో మాట్లాడుతూ జి రాంజీ చట్టంతో పేదల కడుపు కొడుతున్న కేంద్రానికి బుద్ధి చెప్పక తప్పదు. కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకువచ్చి ఉపాధి హామీ చట్టాన్ని ఏ విధంగా నీరు కారుస్తుందో ఉపాధి వేతనదారులకు వివరించారు ఈ సందర్భంగా జాతిపితను అవమానించే విధానంలో భాగంగా మహాత్మా గాంధీ పేరును తొలగించా రని మహాత్మా గాంధీ పేరుతోనే ఉపాధి హామీ పథకం కొనసాగించాలని , 90 శాతం నిధులు కేంద్రమే భరించాలని, ప్రతి కుటుంబానికి 400 రూపాయలు చెల్లించాలని, రాజ్యాంగబద్ధంగా పనిహక్కు కల్పించాలని కోరారు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తేల గౌరీ శంకరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చొక్కాపు వెంకటరమణ, బడే త్రినాధరావు , గ్రామ పంచాయతీ కార్యకర్తలతో పాటు ఉపాధి హామీ కార్మిక మహిళలు పాల్గొన్నారు.

## గ్రూప్ -2 ఫలితాల్లో పిప్పలభద్ర విద్యార్థి ప్రతిభ

**- ఏఎస్ఓ ఉద్యోగం సాధించిన రాయఘడ చైతన్య**
**- తల్లిదండ్రుల ప్రోత్సాహమే నా విజయానికి కారణం**



**గరుగుబిల్లి, జనవరి 29 (మేజర్ న్యూస్) :** గ్రూప్-2 ఫలితా ల్లో జియ్యమ్మవలస మండలం పిప్పలభద్ర గ్రామానికి చెందిన రాయఘడ చైతన్య సత్తా చాటాడు. ఏపీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాలలో ఏ ఎస్ఓ ఉద్యోగం సాధించడం జరిగింది. ఏఎస్ఓగా ఎంపికైన రాయగడ చైతన్య స్వగ్రామం జియ్యమ్మవలస మండలం పిప్పలభద్ర గ్రామం స్వగ్రామం అయినప్పటికీ ప్రస్తుతం విజయ నగరంలో నివాసం ఉంటున్నారు. చైతన్య తండ్రి రాయగడ రమాశంకర రావు మందుల దుకాణము (మెడికల్ షాప్) నడుపుతున్నారు. ఈసందర్భం గా ఏఎస్ఓగా ఉద్యోగం సాధించిన రాయఘడ చైతన్య మాట్లాడుతూ నిరంతర శ్రమతో ఈ ఫలితం సాధించినట్లు పేర్కొన్నారు. అదేవిధముగా చిన్నప్పటి నుంచి ఉపాధ్యాయుల బోధనలు తనను ఉన్నత స్థితికి తీసుకు వచ్చాయని చైతన్య పేర్కొన్నారు.తమ కుమారు డు ఏఎస్ఓగా ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు రాయఘడ రమాశంకరరావు, భారతి ఆనందం వ్యక్తం చేశారు.చైతన్య ఏఎస్ఓగా ఉద్యోగం సాధించడం పట్ల రాయఘడ శ్రీనివాసరావు,పక్కి రవి, పట్నాయకుని రామకృష్ణారావు తదితరులు వర్షం వ్యక్తం చేశారు.

## జన గణనపై శిక్షణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** తహసీల్దార్ కార్యాలయంలో 2027 సంవత్సరంలో జరగునున్న జన గణన పై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రం నుంచి డిఆర్ఓ హేమలత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమంలో పాల్గొనగా తహసీల్దార్ కార్యాలయం నుండి తహసీల్దార్ రాధాకృష్ణమూర్తి డిటి వెంకట్రావు ఏ ఎస్ ఓ చిన్నారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ డిఆర్ఓ సూచన మేరకు జనగణన సర్వేసక్రమంగా చేపట్టాలన్నారు ఎటువంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు ఎక్కడైనా పొరపాట్లు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వీఆర్వోలు విలేజ్ సర్వేర్లు తదితరులు ఉన్నారు.

## దేవుడు పేరుతో నిర్మాణం చేపట్టిన షాపింగ్... మా భూమిని మాకు అందజేయాలి



**పార్వతీపురం, జనవరి 29, మేజర్ న్యూస్ :** దేవుడు పేరుతో మా భూమిలో షాపింగ్ నిర్మాణం చేపట్టిన మా భూమి ని మాకు అందజేయాలనీ భూ యజమాని రొక్కం బానోజీరావు కోరారు. పార్వతీపురంమన్యం జిల్లా గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామం లో సర్వే నంబర్ 136లోని 5 ఎకరాలు 74 సెంట్ల భూమి లేటు రొక్కం సత్యనారాయణ మరియు అప్పలస్వామి చెందినది. అలాగే సర్వే నంబర్ 136/27లోని 46 సెంట్ల భూమిలో కొంత భాగంలో ట్రస్ట్ వారు అక్రమ నిర్మాణాలు చేపట్టారు. దీనిపై రొక్కం బానేజీరావు కలెక్టర్ గవద్ద ఫిర్యాదు చేయగా, ఎమ్మార్వో మరియు మండల సర్వేయర్ స్థల పరిశీలన చేసి, ఆ భూమి ఫిర్యాదు చేసిన రొక్కం వారి కుటుంబానికి చెందినదని సర్టిఫికేట్ జారీ చేశారు. ఈ పరిశీలన సమయంలో తోటపల్లి దేవస్థానం సిబ్బంది మరియు గ్రామ సర్వేయర్లు కూడా హాజరై ధృవీకరించారు.ట్రస్ట్ వారు మా సర్వే నంబర్లలో అక్రమ నిర్మాణాలు చేసిన విషయం వాస్తవం.

భూమి యజమానులు ప్రశ్నించినప్పుడు పారినాయుడు అనే వ్యక్తి “రెండు గదులు ఇస్తాం” అని చెప్పి, ప్రస్తుతం మాట మార్చి “అద్దెకు మాత్రమే ఇస్తామని అన్నాం” అని చెబుతున్నారు.సర్వే నంబర్ 136/27లో మాత్రమే కంచె వేయబడింది. ఈ ఒ ప్రకటన ఇచ్చిన విధంగా సర్వే నంబర్ 137 లో మేము ఎటువంటి కంచా వేయలేదు. పూర్తి వాస్తవాలు తెలుసుకోకుండా ఫిర్యాదులు చేయడం తగదు. ట్రస్ట్ గ్రూపులోని దొల్లు పారినాయుడు తరచూ తప్పుడు ఆరోపణలు చేస్తూ భక్తులను,ప్రజలును అయోమయానికి గురిచేస్తున్నారు. దేవాలయ అభివృద్ధికి మేము ఎప్పుడూ ముందుంటాము. కొత్తగా బాధ్యతలు చేపట్టినఈ ఒ తప్పుడు మాటలను నమ్మకుండా, డాక్యు మెంట్ల పరిశీలనతో పాటు అవసరమైతే స్థల పరిశీలన ద్వారా వాస్తవాలు నిర్ధారించిన తరువాత మాత్రమే ప్రకటనలు ఇవ్వాలి.

## డ్రగ్స్, గంజాయి వినియోగంపై సమాచారం ఇచ్చిన వారికి ప్రోత్సాహక బహుమతి

**- ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి**




**పార్వతీపురం, జనవరి 29: మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి అమ్ముతున్న, కొంటున్న లేదా ఉపయోగిస్తున్న వారి సమాచారం ఇచ్చిన వారికి నగదు బహుమతి అందిస్తామని జిల్లా కలెక్టర్ డా:ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డ్రగ్స్, గంజాయి నివారణపై జిల్లా స్థాయి సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్, గంజాయి వినియోగాన్ని ఉక్కు పాదంతో అరికట్టడానికి చర్యలు తీసుకున్నా మని, ఇందులో భాగంగా ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వాడుతున్నట్టు సమాచారం ఉంటే వారి వివరాలను 1972కి ఫోన్ చేసి చెప్పాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని, వారికి మంచి నగదు బహుమతి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి మాధవ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మనీషా రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా"ముస్తాబు"కార్యక్రమం

**- పెద్దూరులోని ఆయా వీధుల్లో “ముస్తాబు”పై బ్యానర్ లు ఏర్పాటు - సర్పంచ్ మచ్చ నారాయణమ్మ,**
**- ఉప సర్పంచ్ తెర్లి ఎల్లము నాయుడు - పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు**




గరుగుబిల్లి, జనవరి 29, మేజర్ న్యూస్:గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్ ల ఆధ్వర్యంలో గ్రామ “ముస్తాబు”కార్యక్రమం నిర్వ హించాలని ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయతీలో సోమవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ మత్స నారాయణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు గ్రామం ముస్తాబు కార్య క్రమం విజయవంతంపై అవసరమైన చర్యలు చేపడుతున్నారు.గ్రామ ముస్తాబు కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లము నాయుడు,గ్రామ పంచా యతీ కార్యదర్శి బంటు అప్పారావు, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు గ్రామంలోని ఆయా వీధులలో పర్యటించి అవగా హన కల్పించారు.అదే విధంగా ఆయా వీధులలో పరిసరాలు పరిశుభ్రం చేశారు.గ్రామం ముస్తాబు కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం గ్రామ పంచాయతీ పరిధిలో పూర్తి స్థాయిలో పారిశుధ్యం మెరుగు పరి చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని గ్రామ పంచా యతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లము నాయుడు, పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావులు తెలిపారు. గ్రామ పంచాయతీలో చేపడుతున్న ముస్తాబు కార్యక్రమంలో భాగంగా కాలువల్లో తొలగిస్తున్న పూడికలు తొలగించడంతో పాటు బ్లేడ్ ట్రాక్టర్ తో పరిసరాలు పరిశుభ్రం చేస్తున్నా రు.గ్రామంలోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో పూడికలు తొల గించిన అనంతరం దోమల నివారణ మందును పిచి కారి చేయించడంతో పాటు బ్లీచింగ్ వేయించడం జరుగు తోందని పేర్కొన్నారు.పక్కా కాలువ ల్లో పూడికలు, తొలగింపు పనులతో పాటు గ్రామ పంచాయతీల శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరుగుతుందని పేర్కొన్నారు.అదే విధముగా గ్రామం లోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో తొలగిం చిన పూడికలను గ్రామం శివారుకు ట్రాక్టర్ తో తరలించడం జరుగుతోం దని ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునా యుడు, కార్యదర్శి బంటు అప్పారావు వెల్లడించారు.



# అంగరంగ వైభవంగా వెంకటేశ్వరస్వామి పరిణయం

- గోవింద నామస్మరణతో మార్మోగిన తోటపల్లి - కళ్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి
- ఎంపీపీ ఉరిటి రామారావు, అక్కేన మధు,అంబటి రాంబాబు - కళ్యాణం తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- ఈవో బండ్లమూడి శ్రీనివాస్, చైర్మన్ పకీరునాయుడు

**గరుగుబిల్లి , జనవరి 29, మేజర్ న్యూస్ :** పవిత్ర నాగావళి నదీ తీరమున స్వయం వ్యక్తమై వెలసి ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన గరుగుబిల్లి మండలం తోట పల్లి శ్రీవెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల సామూహిక ఉచిత కళ్యాణ మహోత్సవము గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీవెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల కళ్యాణమును జరిపిం చుకునేందుకు మరియు, కళ్యాణ మును తిలకించేందుకు పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ప్రతి సంవత్సరం మాగశుద్ధ ఏకాదశి పర్వదినం రోజున ఆలయ ప్రాంగణంలో శ్రీవెంకటేశ్వర స్వామి, మరియు పద్మావతి అమ్మ వార్ల వార్షికకళ్యాణ మహోత్సవమును దేవస్థానం అధికారులు నిర్వ హిస్తున్నారు. ఉదయం సుప్రభాత సేవ ఆరాధన, మంగళశాసనములు, విశేష హోమములు, శాత్తుమ్మురై, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ఎదురు సన్నాహోత్సవముతో పాటు స్వామివారి తిరువీధి మహోత్సవ కార్యక్రమం జరిగింది.

మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమమును నిర్వ హించారు.ఈఏడాది శ్రీస్వామి వారి వార్షిక కల్యాణ మహోత్సవం తోటపల్లి దేవస్థానం అధికారులు, మరియు తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సమన్వయంతో నిర్వహించారు.ఈమేరకు పాంచరాత్రగమ ప్రతిష్టాపనాచార్య శ్రీమాన్ జొన్నాడ భట్టరు హరికృష్ణ మాచార్యులు,శ్రీమాన్ రేజేటి పార్థసారథాచార్యులు తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు, వి వి శశిధర్ తదితరుల సహకారముతో శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతముగా నిర్వహించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహణా ధికారి బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు.











శ్రీస్వామివారి కళ్యాణ మహోత్సవంలో కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, నిర్మల దంపతులు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన రావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు(రాంబాబు), పార్వతీపురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, కురుపాం ఏఎంసీ చైర్మన్ కద్రక కళావతి, వెంపటాపు భారతి, మండల టిడిపి కన్వీనర్ మరడాన నారాయణస్వామి,దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మార్కొండ పకీరునాయుడు,ఎంపీటీసీ సభ్యులు మరడాన సింహాచలంనాయుడు తదితరులు పాల్గొని కళ్యాణం జరిపించుకున్నారు.అదే విధముగా కళ్యాణం సందర్భంగా ఆలయ ప్రాంగణమును విద్యుత్తు దీపాలం కరణలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కళ్యాణంకు వచ్చే భక్తులు ఎటువంటి అసౌకర్యంకు గురికాకుండా ఉండేలా ఈ వో బండ్లమూడి శ్రీనివాస్, తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ దొల్లు పారినాయుడు,సభ్యులు గెశిబలి శ్రీరామచంద్రమూర్తి, గుంట్రేడ్డి చంద్రశేఖరరావు, తదితరులు తగు చర్యలు చేపట్టారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు. ఈకార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, మార్కొండ మురళీ నాయుడు,మరిశర్ల బల రామునాయుడు , భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## తారురోడ్డు నిర్మాణం విషయంలో నెర వేరిన చిలకాం గ్రామస్తుల చిరకాల వాంఛ

- 96 లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి
- రోడ్డు నిర్మాణం నిధులు మంజూరుకు ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు కృషి
- పనులు ప్రారంభానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి





**గరుగుబిల్లి, జనవరి 29, మేజర్ న్యూస్ :** గత కొన్నేళ్లుగా పూర్తిస్థాయిలో మరమ్మత్తులకు గురైన చిలకాం గ్రామ రహదారి అభివృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టిసారించిన అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు)కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ద్వారా నిధులు మంజూ రు చేయించి గ్రామస్తుల చిరకాల వాంఛను నెరవేర్చారు.పార్వతిపురం శ్రీకాకుళం ప్రధాన రహదారి నుంచి చిలకాం గ్రామానికి వెళ్లే దాదాపు కిలోమీటర్ రహదారి పూర్తిస్థాయిలో మరమ్మత్తులకు గురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండే వారు.ఈనేపథ్యంలో అరకు పార్ల మెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపి టిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్య నారాయణ (సత్తిబాబు) చిలకాం గ్రామ రహదారిని మెరుగుపరిచేం దుకు నిధులు మంజూరు చేయాలని గడిచిన కొద్ది నెలల క్రితం కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి తీసుకు వెళ్లారు. ఈసందర్భంగా అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు)కు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఇచ్చిన మాట ప్రకారం చిలకాం రహదారి అభివృద్ధి నిమిత్తం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు దాదాపు 96 లక్షల రూపాయలు మంజూరు చేసి ఇచ్చిన మాటను నిలబెట్టు కున్నారు.పార్వతిపురం శ్రీకాకుళం ప్రధాన రహదారి నుండి తారు రోడ్డు నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభానికి సంబంధించి కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ జగదీశ్వరి శంకుస్థాపన చేయడంతో నాలుగైదు రోజుల్లో పనులు ప్రారం భం కానున్నాయి.ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తారు రోడ్డు నిర్మాణముకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం పట్ల అరకు పార్ల మెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు),మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మలు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లాలో పాడి సంరక్షణ,వ్యాధి నియంత్రణ కోసం ఉచిత వైద్య శిబిరాలు

- "పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ కే.మురళీకృష్ణ"




**గుర్ల, జనవరి29.మేజర్ న్యూస్ :** జిల్లాలో పాడి సంరక్షణ వ్యాధి నియంత్రణ కోసం జిల్లాలో తమ సిబ్బంది ద్వారా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కే.మురళీ కృష్ణ తెలిపారు. గురువారం ఆనందపురం గ్రామంలో జరుగుతున్న పశువైద్య శిబిరానికి ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిలయన్స్ వారి దానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఒక్కరోజు ఉచిత వైద్య శిబిరం ఈ గ్రామంలో ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రైతు వారి సూచనలు సలహాలు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్రభుత్వం ద్వారా ఈ నెల 19నుంచి31వరకు గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు పెద్ద ఎత్తున శిబిరాలు నిర్వహించామని తెలిపారు. జిల్లాలో మూడు లక్షల దాటి పశువులు ఉన్నాయని తెలిపారు. ఈ శిబిరాల్లో పశువులకు, లేగదూడలకు, గొర్రెలకు, మేకలకు నట్టల నివారణఆ మందు వ్యాక్సిన్లు వేశామని తెలిపారు. సాయంత్రం వేళ కోళ్లకు కొక్కిరి తెగులు నివారణకు టీకాలు వేశామని తెలిపారు.



గొర్రెలకు జబ్బవ్వావు వ్యాధి నివారణకు సీఫాక్స్ వ్యాక్సిన్ వేశామని తెలిపారు.ఎదకురాని పశువులకు చూడి నిలబడేందుకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు కూడా చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో రైతులందరికి పశుబీమా పథకంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామని,బీమా చేయించుకున్న రైతులు15 శాతం ప్రీమియం చెల్లిస్తే మిగతా 85 శాతం ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఏడిఏ ఏహెచ్ డాక్టర్ డాక్టర్మ టి.రమణాచలం మాట్లాడుతూ ఈ శిబిరంలో 82 లేగ దూడలకు నట్టల నివారణ, 68పశువులకు గర్భ కోశ చికిత్సలు,35 పశువులకు సాధారణ శిక్షలు చేశామని అన్నారు. ధానా ఫౌండేషన్ పశు వైద్యాధికారులు హాన్సన్,మనోజ్ (ఎస్2ఓ)లు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం, ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, సమయాల్లో పశువులను సమరక్షణపై పాడి రైతులకు వివరించారు. అంతేకాకుండా పచ్చగడ్డి పెంపకం ,ఎద ఇంజక్షన్లు పసుర పశు సంరక్షణ తదితర వ్యాధుల, ప్రభుత్వం పథకాలు తదితర వాటిపై అవగాహన పెంచారు. అలాగే బెల్లానపేట గ్రామంలో గొర్రెలకు మసూచి టీకాలు పంపిణీ కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొల్లాపురం పసవైద్యాధికారి కే శ్రీలక్ష్మి, భారతి తదితరు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్-2లో మక్కువ మండలం విద్యార్థుల ప్రతిభ

**- శంబరలో ఇద్దరు విద్యార్థులకు కొలువు - వెంకటభైరంలో ఎంఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత కుమార్తెకు కొలువు**

**- ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనల వెల్లువ**





**మక్కువ, జనవరి 29, (మేజర్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండల విద్యా కుసుమాలు తమ ప్రతిభను కన బరిచి మక్కువ మండల కీర్తిని రాష్ట్ర నలుమూలల వ్యాపింప చేశారు. మన్యం జిల్లాలో ఒక్క మక్కువ మండలానికి చెందిన ముగ్గురు విద్యార్థులకు ఏపీపీఎస్ విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో ప్రభుత్వ కొలువులు సాధించడం విశేషం.! వీరిలో శంబర గ్రామానికి చెందిన వారే ఇద్దరు విద్యార్థులు కావడం మరో విశేషం.! శంబర గ్రామ కీర్తిని దశదిశల వ్యాపింప చేసిన విద్యార్థులను పలువురు అభినందిస్తున్నారు. వీరిలో ఆర్నిపల్లి సంతోష్ కుమార్ గ్రూప్ టు ఫలితాల్లో ప్రతిభ కనబరిచి అసిస్టెంట్ లేబర్ ఇన్స్పెక్టర్‌గా ప్రభుత్వ కొలువును సాధించారు. అలాగే మరో విద్యార్థి గంట భాను ప్రసాద్ గ్రూప్ 2లో తన సత్తా చాటి జిఎడి అమరావతిలో ప్రభుత్వ కొలువు పొందారు.

వీరి కుటుంబ నేపథ్యాన్ని పరిశీలించగా ఆర్నిపల్లి సంతోష్ కుమార్ తల్లిదండ్రులు ఆర్నిపల్లి పోలిరాజు అప్పల నరసమ్మ సాధారణ రైతు కుటుంబానికి చెందినవారు. వ్యవసాయమే జీవనాధారంగా సాగిస్తూ పిల్లలు చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. వారి శ్రమ ఫలితమే కుమారుడు నేడు ప్రభుత్వ కొలువును సాధించేలా చేసిందని పలువురు సంతోష్ కుమార్ తో పాటు వారి తల్లిదండ్రులు అభివృద్ధిస్తున్నారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన గంట భాను ప్రసాద్ కుటుంబ నేపథ్యాన్ని పరిశీలిస్తే.! దళిత కుటుంబానికి చెందిన గంట భాను ప్రసాద్ తల్లిదండ్రులు గంట బుచ్చియ్య, గంట హేమ కుమారి నిరుపేద కుటుంబీకులు. అయినప్పటికీ కుమారుడు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ , నేడు గ్రూప్ 2లో తమ కుమారుడు ప్రతిభను కనబరిచి ప్రభుత్వ కొలువులను సాధించడంతో వారి ఆనందానికి అవదులు లేవు. తల్లి దండ్రుల కష్ట ఫలితమే నేడు గంట భాను ప్రసాద్ గ్రూప్ 2 లో సాధించిన ఉద్యోగమని పలువురు అభినందిస్తు న్నారు. ఇదే మండలం వెంకటభైరపురం గ్రామానికి చెందిన ఎమ్మెస్సార్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరడ శ్రీనివాసరావు , మరడ వెంకటరత్నం దంపతుల కుమార్తె మరడ మానస ప్రియ గ్రూప్ టులో తమ ప్రతిభను చాటి తండ్రికి తగ్గ కుమార్తెగా పేరు తెచ్చుకు న్నారు. గ్రూప్2లో తమ ప్రతిభను చాటి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్గా ప్రభుత్వ కొలువు పొందారు.తండ్రి మరడ శ్రీనివాసరావు ప్రభుత్వ అధ్యాపకులు, తల్లి మరడ వెంకటరత్నం అదే గ్రామంలో సర్పంచ్‌గా ఉన్నారు. తండ్రి మరడ శ్రీనివాసరావు తమ స్వగ్రామైన వెంకట భైరపురంలో ఎమ్మెస్సార్ ఫౌండేషన్ ఏర్పాటుచేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ఈ ప్రాంతయుల మన్ననలు పొందారు. తమ కుమార్తె మరడ మానస ప్రియ గ్రూప్ టు లో ఉత్తమ ప్రతిభను చాటడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెస్సార్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరడ శ్రీనివాసరావు, మరడ వెంకటరత్నం దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రూప్ టు లో సత్తా చాటి ప్రభుత్వ కొలువలు సాధించిన మండలంలో ముగ్గురు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పలువురు అభినందిస్తున్నారు.

## కొండ డాబా వ్యాకులు మాత జాతర ఏర్పాట్లను పరిశీలించిన సిఐ షణ్ముఖరావు



**కొత్తవలస జనవరి 29 (మేజర్ న్యూస్) :** మండలంలోని కొండ డాబా వ్యాకుల మాత జాతర సందర్భంగా ఏర్పాట్లను సిఐ షణ్ముఖరావు గురువారం పరిశీలించి అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు . ఉత్తరాంధ్రలో పేరుగాంచిన వ్యాకుల మాత జాతర ప్రతి సంవత్సరం ఫిబ్రవరి మొదటి ఆదివారము నిర్వహిస్తారు ఈ నేపథ్యంలోనే ఈ జాతర చూసేందుకు ఆంధ్ర ఒరిస్సా చత్తీస్గడ్ తదిత రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో వ్యాకుల మాత భక్తులు వచ్చి మాతను దర్శించుకుని ప్రార్థనలు చేస్తారు . ఈ సందర్భంగా సిఏ షణ్ముఖరావు మాట్లాడుతూ జాతర సందర్భంగా తేదీ 31:1:2026 నుండి1:2:2026 జరుగు పండుగ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కోసం మాట్లాడి వచ్చిన భక్తులకు మంచినీటి సౌకర్యము ఏర్పాటు చేయాలని క్యూలైన్లో బార్కెట్లు కట్టాలని తెలియజేసి ఆ రెండు రోజులు భక్తులు రద్దీ కారణంగా డ్రైవర్స్ పాయింట్ ప్రకారము వాహనదారులు నడుచుకోవాలని 31 మధ్యాహ్నం నుండి ఒకటో తారీకు సాయంకాలం వరకు కొండ డాబాల చర్చికి వెళ్ళవలసిన వాహనదారులు తుమ్మికపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి వడ్డిపేట పైగా వెళ్లి రాజ పాత్రుని పాలెం గ్రామం నుండి ఎన్ కేసి హైవే వరకు చేరి అక్కడ వాహనాలు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసినారు కాబట్టి అక్కడ పార్కింగ్ తిరిగి ప్రయాణంచి హైవే మీదగా వీయ్యం పేట ఓవర్ బ్రిడ్జి పక్కనుండి ఉన్న రూట్ వెంబడి వెళ్లి మరలా తుమ్మాపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి వెళ్లవలసిందిగా వాహనదారులకు తెలియ చేశారు.

అలాగే కోటపాడు నుండి వచ్చిన వాహనదారులు వయా చీడివలస రామలింగపురం జంక్షన్ మీద వెళ్లి ప్రయాణించాలని తెలియజేశారు. ఎవరికి ఏ ట్రాఫిక్ విషయంపై సమస్యలు ఏర్పడినట్లయితే దగ్గరలో ఉన్నటువంటి కంట్రోల్ పాయింట్ కు తెలియజేయాలని తెలిపారు. సుదీర్ఘ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో పోలీసులను ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వ్యాకుల మాత జాతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగం సమస్యలపై ఫిబ్రవరి 1న ధర్నా విజయవంతం చేయండి

**ఏపిటియఫ్ జిల్లా అధ్యక్షుడు మడక**



**రామభద్రపురం, జనవరి 29 (మేజర్ న్యూస్) :** విద్యారంగ, ఉపాద్యాయుల సమస్యల పరిష్కారానికి,డిమాండ్ల సాధనకు ఫిబ్రవరి1 ఆదివారం ఏపి సెక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నాలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజయ నగరం జిల్లా ఏపిటియఫ్ అధ్యక్షుడు మడక బలరాంనాయుడు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు బుధవారం పత్రికలకు ప్రకటన విడుదల చేశారు.విద్యా విధానాన్ని తిరోగమనం వైపు నడిపిస్తున్న జాతీయ విద్యా విధానం యన్ ఈ పి -2020విధానాలను రాష్ట్రంలో అమలు చేయకూడదని, విద్యను ఉమ్మడి జాబితా నుండి రాష్ట్ర జాబితాకు మార్చాలని కోరారు.పాఠశాల విద్యను విధ్వంసం చేసిన 117ఉత్తర్వులను పూర్తిగా రద్దు చేయాలని, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తి 20:1ఉండేటట్లు రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

**బీస్మ ఏకాదసి సందర్బంగా లింగంపేటలో**

## అబయాంజనేయూనికి ప్రత్యేక పూజలు




**లక్క వరపు కోట జనవరి 29 (మేజర్ న్యూస్) :** మండలంలోని లింగం పేట గ్రామంలో గురువారం బీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామస్థులు వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో అభ యాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అలాగే 108 బిందుల (కళశ)నీటి తో ఆంజనేయ స్వామి కి అభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొనగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

## అరకు కాంగ్రెస్ పార్లమెంట్ కోఆర్డినేటర్‌గా బత్తిన మోహన్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా అరుకు పార్లమెంట్ కోఆర్డినేటర్‌గా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు వైఎస్ షర్మిలరెడ్డి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకోసం విధేయతగా పనిచేస్తూ 2024 ఎన్నికలలో ప్రత్యక్ష పోటీలో నిలబడి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న సామాన్యుడిని గుర్తించిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ కోఆర్డినేటర్ గా నియమించిన ఆంధ్రప్రదేశ్ పార్టీ అధ్యక్షులు వారికి నా యొక్క కృతజ్ఞతలు... పార్వతీపురం మన్యం జిల్లాకు అరుదైన గుర్తింపు ఇచ్చినందుకు ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా దేవుడుబాబు యాత్ర

**- దేవుడుబాబును దర్శించుకున్న ఎమ్మెల్యే బేబీనాయన**




**రామభద్రపురం, జనవరి 29 (మేయర్ న్యూస్) :** మండల పరిధిలోని కొండ కెంగువ గ్రామంలో గురు వారం దేవుడుబాబు యాత్ర ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఏటా భీష్మ ఏకాదశి సందర్భంగా ఈ దేవుడుబాబు జాతర నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా జరుగుతోంది. ఉదయం నుంచి భక్తులు దేవుడుబాబుకు పూజలు, అభిషేకాలు చేశారు. ఈ దేవుడు బాబును దర్శించ ఎకునేందుకు ఈ ప్రాంత ప్రజలతోపాటు పరిశర ప్రాంతాల ప్రజలు హాజరయ్యారు. దేవుడుబాబును బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన దర్శించుకొని పూజలు చేశారు. సర్పంచ్ కంచుబిల్లి స జాత ఆధ్వ ర్యంలో భక్తులకు భోజనాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెల్లాన ప్రసాదరావు, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతలు.రామకృష్ణ టీడీపీ.. జిల్లా.ఉప.అధ్యక్షుడుమడక తిరుపతి నాయుడు, టీడీపీపార్టీ మండల అధ్యక్షుడు కరణము భాస్కరరావు, ఉప అధ్యక్షుడు.యస్ శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కోటి ఆర్.బంగారునాయుడు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యానికి అధికప్రాధాన్యత

**- సోషల్ అభ్యాసకులు జేసీ రాజు**



**రామభద్రపురం, మేజర్ న్యూస్, జనవరి 29 :** పాఠశాలలో చదివే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తున్నదని నాయుడువలస పాఠశాల హెచ్ఎమ్ వేణు, ఆంగ్ల భాషా పాఠశాల సహాయ కులు జెసి రాజు అన్నారు. గురువారం పాఠశాలలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎమ్ భవాని ఆధ్వర్యంలో విద్యార్థులకుమధ్యాన్న భోజన అనంతరం విటమిన్, ఐరన్ మాత్రలను పంపినిచేసే కార్యక్రమాన్ని నిర్వహించారు జెసి రాజు విద్యార్థులకు మాత్రలను వేసి ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ప్రతివారం ఐరన్ మాత్రలను వేసుకోవాలన్నారు.తద్వారా రక్త హీనత బారిన పడకుండాఉండొచ్చన్నారు ఆశా కార్యకర్త లక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాదస్థలం పరిశీలించిన రెవిన్యూ, పోలీస్

**- స్థలం బూరాడ ప్రకాశరావుదే నని గుర్తించిన అధికార్లు**

**కొత్తూరు, జనవరి 29, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం కడుము రెవిన్యూ పరిది లో గల సర్వే నంబర్ 77/1లో 0.38 సెంట్లు వివాదస్థలం భూమిని మండల సర్వేయర్ ఆర్ గవరయ్య, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కే వెంకటేష్ తమ సిబ్బంది కలసి పరిశీలించారు. ఈ వివాదస్థలం లో గల భూమిని కడుము గ్రామానికి చెందిన కిలారి శేషగిరి అనేవ్యక్తి రెవిన్యూ అధికారుల అండతో తన పేరున ఉన్న భూమిని కిలారి శేషగిరి అనేవ్యక్తి ఆన్ లైన్లో వన్ బి అడంగులు తన పేరున మార్చుకొని ఒడిశా గ్రామానికి చెందిన వ్యక్తికీ రిజిస్ట్రేషన్ చేశాడని కడుము గ్రామానికి చెందిన బూరాడ ప్రకాశరావు ఇటీవల జిల్లా కలెక్టర్ తో సహా తహసీల్దార్ కు పిర్యాదు చేశారు.ప్రకాశరావు చేసిన పిర్యాదు పరిశీలించిన తర్వాత భౌతికంగా దర్యాప్తు నిర్వహించి నివేదిక అందజేయాలని తహసీల్దార్ వై జోగారావు సిబ్బందిని ఆదేశించారు.



బుధవారం సర్వేయర్, సబ్ ఇనెస్పెక్టర్ వివాదస్థలం వద్దకు వెళ్లి రికార్డులు పరిశీలించి నఅనంతరం సర్వే నిర్వహించి వివాదస్థలం బూరాడ ప్రకాశ రావుదేనని గుర్తించారు. ఈ స్థలం ప్రకాశరావు కుటుంబస్తులకు అప్పగించినట్లు రెవిన్యూ అధికారులు వెల్లడించారు. కార్యక్రమం లో సర్పంచ్ జి రామారావు వి ఆర్ ఓ రఘుపాత్రుని రాజగోపాలరావు సర్వేయర్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## మకర తోరణం శిల్పికి ఆలయ కమిటీ సన్మాన



**కొత్తూరు, జనవరి 29, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కి భీష్మ ఏకాదశి సందర్భంగా దాతల సహకారం తో 14కిలోల వెండితో తయారు చేసిన మకర తోరణాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షులు మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కలసి మకర తోరణం తయారు చేసిన శిల్పి చిత్రాడ వర ప్రసాదరావు దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లోతుగెడ్డ లక్ష్మీనారాయణ నాయుడు, యల్ భగవాన్ దాస్ ,ఎంపిటిసి గౌరీకుమార్, పడాల వెంకట కృష్ణ, గుడ్ల కృష్ణారావు , బీజేపి జిల్లా కార్యదర్శి కాపల దమయంతి, ఎక్సయిజ్ సిఐ కిరణ్ మనేశ్వరి గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి జల జీవన్ దార్



**రణస్థలం, జనవరి 29, మేజర్‌న్యూస్:** రణస్థలం పంచాయతీ బావ రాజుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న గృహాలకు మరియు మహిళలకు నీటితో ఇబ్బంది పడకుండా ఎన్నికల్లో ప్రతి ఇంటికి కొలయిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఈశ్వర్ రావు, ఎంపీ కలిసెట్టి అప్పలనాయుడు, సర్పంచ్ గా పిన్నింటి బానోజీ ఇచ్చిన హామీ ప్రకారం జలాధారం జీవాధారం నూతన బోర్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట బానోజీనాయుడు మాట్లాడుతూ ఏదైతే ఎన్నికల్లో హామీ ఇచ్చాము ఆ హామీని తూచా తప్పకుండా నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహాదాస రమణయ్య, పులప వెంకట్రావు, రత్నం, వార్డ్ నెంబర్ కుమారి, బావరాజ అప్పారావు, ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకట రమణ, సెక్రెటరీ, విఆర్ఓ, జనసేన రామారావు, వార్డ్ నెంబర్ చంద్రి నాయుడు, గోవిందు, ప్రేమ, బావా రాజు పాపారావు, శ్రీను తెలుగు కాంట్రాక్టర్, యూత్, మహిళల, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాలపర్తిలో ప్రారంభమైన జాతర



**ఆమదాలవలస, జనవరి 29, మేజర్‌న్యూస్:** బూర్జ మండలం కాలపర్తి గ్రామంలో వెలసియున్న మట్ట అచ్చమ్మ పేరంటాలు 40 వార్షికోత్సవ త్రిరాత్రి మహోత్సవాల జాతర గురువారం ఘనంగా ప్రారంభమైంది. గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల్లో మట్ట అచ్చమ్మ పేరంటాలు పేరుగాంచింది. ప్రతి సంవత్సరం మాఘమాసం శుక్ల పక్ష ఏకాదశితో ప్రారంభమై మూడు రోజులు పాటు ఈ జాతర నిర్వహిస్తారు. మూడు రోజులు పాటు రాత్రి వేళ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సాంస్కృతికి కార్యక్రమాలు తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివస్తారు. గురువారం సత్య హరిచంద్ర పౌరాణిక నాటకంతో పాటు శుక్రవారం గ్రామ యువత ఆధ్వర్యంలో జై సింహ అను సాంఘిక నాటకం ప్రదర్శించనున్నారు. అలాగే శనివారం సీతారాముల కళ్యాణం బుర్రకథ ప్రదర్శించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. జాతర సందర్భంగా పేరంటాల ఆలయం వద్ద మూడు రోజులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## కుమ్మరిపేటలో పశు వైద్య శిబిరం



**ఆమదాలవలస, జనవరి 29, మేజర్‌న్యూస్:** పాడి పరిశ్రమ అభివృద్ధిపై రైతులు దృష్టి సారించాలని వెటర్నరీ అసిస్టెంట్ శోభ తెలిపారు. ఆమదాలవలస మండలం సైలాడ పంచాయతీ కుమ్మరిపేట గ్రామంలో మాజీ సర్పంచ్ జోగి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు సంక్రమించే వ్యాధులపై రైతులుకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో నిర్వహించే పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకొని, పశువులకు వచ్చే వ్యాధులకు ముందస్తుగా టీకాలు వేసుకోవాలని తెలియజేశారు. పశువులకు సకాలంలో టీకాలను అందించడం వలన సీజన్లో వచ్చే వ్యాధులు నివారించుకోవచ్చు అని తెలిపారు. ప్రభుత్వం రైతులకు అందించే ఉచిత పశు వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి బడ్జెట్ పై అడుగంటుతున్న ఆశలు

**- వి బి జీ రామ్ జీ పథకాన్ని వెంటనే రద్దు చేయాలి**

**- పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి**

**- ఉపాధి కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం ఆందోళన**



**దేవరాపల్లి, జనవరి 29, మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో 2025-26 ఆర్థిక సంవత్సరం అదనపు పని దినాలు, బడ్జెట్ పై ఆశలు అడుగంటుతున్నాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న పేర్కొన్నారు. గురువారం దేవరాపల్లిలో ఉపాధి కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. కూలీలకు ఉపాధి అవకాశాలు పూర్తిగా తగ్గిపోనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరో వైపు వీబీ జీ రామ్ జీ' చట్టంపై నోటిఫికేషన్ జారీ అయిన ఆరునెలల్లోపు అన్ని రాష్ట్రాల్లో చట్టాన్ని వర్తింపజేసుకోవాల్సి ఉండగా మన రాష్ట్ర ప్రభుత్వం దీనిని వ్యతిరేకించకపోగా కేంద్ర ప్రభుత్వపై నోరు మెదపడం లేదన్నారు. ఈ నేపథ్యంలో కొత్త పథకం అమలు పైనా అనిశ్చితి నెలకుందని తెలిపారు. 2022-23, 2023-24, 2024-25 సంవత్సరాల్లో దాదాపు 12 కోట్ల చొప్పున పనిదినాలను కేటాయించిన కేంద్రం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఆ సంఖ్యను 7.5 కోట్లకు పరిమితం చేసిందని తెలిపారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని సంప్రదించగా ఈ పని దినాలను బడ్జెట్ 2026 జనవరి నాటికి పూర్తి చేస్తే మరో 5 కోట్ల పని దినాలతో పాటు అదనంగా బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ నుంచి పనుల ప్రారంభించిందన్నారు.ఇంత వరకు 5.6 కోట్ల పని దినాలు ప్రారంభించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్రం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి దాని స్థానంలో వీబీజీ రామ్ జీ'ని తీసుకొచ్చిందని అన్నారు. వచ్చే ఏప్రిల్ నుంచి అది అమల్లోకి తేవాలని నిర్ణ యించడం వలన రాష్ట్రాలకు పెనుభారం పడుతుందని తెలిపారు. కొత్త చట్టం నేపథ్యంలో రాష్ట్రం ఈ ఆర్థిక సంవత్సరం కింద ఆశించిన 5 కోట్ల పని దినాలను, రూ.వెయ్యి కోట్ల మేర బడ్జెట్ వచ్చే అవకాశాన్ని కోల్పోయిందని అన్నారు. ఇది వచ్చే రెండు నెలల్లో ఉపాధి, అభివృద్ధి పనులపై ప్రభావం చూపనుందని తెలిపారు. వచ్చే ఏప్రిల్ నుంచి వీబీ జీ రామ్ జీ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలంటే ప్రభుత్వం ఆమోదించి సొంత మార్గదర్శకాలను రూపొందించుకోవాలని, మార్చి లోపు శాసన సభలో దీన్ని ఆమోదించి, ఆ తీర్మానాన్ని కేంద్రానికి పంపిస్తే ఆ తర్వాత ఇది అమల్లోకి వస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీబీ జీ రామ్ జీ పథకాన్ని వ్యతిరేకిస్తు ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా అమలుచేయాలని శాసనసభ మండలిలో తీర్మానంచేసి కేంద్రానికి పంపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు



**నందిగాశీ, జనవరి 29, మేజర్‌న్యూస్:** మండలం దేవపురం గ్రామపంచాయతీలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారూ.దీనికి వివిధ పాడి రైతుల వచ్చి వారి యొక్క పశువులకు వివిధ చికిత్సలు చేయించుకొని మందులు పంపిణీ కూడా జరిగింది . దీనికి మండల పశు వద్యాధికారి డాక్టర్ మన్మధరావు గారు మరియు ఏ హెచ్ ఏ చింతాడ సత్యం మరియు అనిల్ కుమార్ మరియు శ్రీకాంత్ మరియు కృష్ణవేణి మరియు దేవపురం గ్రామ బిజెపి నాయకులు ఏదూరు కామరాజు మరియు యువజన సంఘం నాయకులు దుప్పల జయకృష్ణ , శానిల రామారావు , కుసుమూరు పాపారావు గ్రామ ప్రజలు అంబటి నీలకంటు, కంచరనా చంద్రయ్య ఈ క్యాంపులో పాల్గొని విజయవంతం చేశారు

## అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఫిబ్రవరి 12 తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె పాల్గొని జయప్రదం చేయాలని

: సిఐటియు



**అచ్చుతాపురం, జనవరి 29, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం కార్మికులు, ఉద్యోగులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చింది వీటిని రద్దు చేయాలని ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా అఖిలపక్ష కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మె కు పిలుపునిచ్చాయి ఇందులో భాగంగా అంగన్వాడి టీచర్ ను ఉద్దేశించి సిఐటియు మండల కన్వీనర్ కె సోము నాయుడు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చి కార్మికులు, ఉద్యోగులను కట్టు బానిసలుగా మార్చేందుకు తీవ్ర శ్రమదోపిడికి గురయ్యే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్ లు తీసుకొచ్చాయి ఈ లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మికులకు ఎటువంటి హక్కులు ఉండవు కాబట్టి లేబర్ కోడ్ ల రద్దుకై జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగనవాడి టీచర్స్ హెల్పర్స్ ఉద్యోగులు, కార్మికులు కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో నారాయణమ్మ, వరలక్ష్మి, పద్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ షెడ్డు నిర్మాణంపై స్పందించని అధికారులు

### – ఎంపీపీ బుల్లిలక్ష్మి సమక్షంలో గ్రామస్తులు ఫిర్యాదు



**దేవరాపల్లి, జనవరి 29, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయితీ తీర్మానం చేసిన స్థలానికే రక్షణ లేకుంటే సామాన్యుల భూముల పరిస్థితి ఏమిటని ఏ. కొత్తపల్లి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఏ. కొత్తపల్లిలో జగనన్న లేఔట్ స్థలంలో అక్రమంగా షెడ్ నిర్మాణంపై ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి సమక్షంలో డిప్యూటీ ఎంపీడీవో పి.వి అలివేణమ్మకు స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, గ్రామస్తులు గురువారం లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. ఏ. కొత్తపల్లి జగనన్న లేఔట్లో మంచినీటి ట్యాంక్ నిమిత్తం పంచాయతీ తీర్మానం చేసిన స్థలంలో గ్రామానికి చెందిన గంటా గగన సత్యన్నారాయణ అక్రమంగా షెడ్డు నిర్మిస్తున్నా. అధికార్లు చోద్యం చూస్తున్నారని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే రెవెన్యూ, పోలీసుల కు పిర్యాదు చేసినా నేటి వరకు పట్టించుకోకపోవడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికార్లు స్పందించాలని లేకుంటే జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడంతో పాటు అక్రమంగా నిర్మించిన షెడ్ ముందు ఆందోళనకు దిగుతామని గ్రామస్తులు స్పష్టం చేశారు.

## ఆరు గ్రామాలకు విద్యుత్ అంతరాయం నేడు



**దేవరాపల్లి, జనవరి 29, మేజర్‌న్యూస్:** మండలంలోని వేచలం సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 30న శుక్రవారం ఆరు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ కె. శంకర్రావు తెలిపారు. నాలుగు ఫీడర్ల పరిధిలోని బోయిలకింతాడ, వేచలం, ములకలాపల్లి, కొత్తపెంట, జగన్నాథపురం, గవరవరం గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ శంకరరావు కోరారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలకు సమ్మె నోటీసులు

: సిఐటియు



**అచ్చుతాపురం, జనవరి 29 , మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం కార్మికులు, ఉద్యోగులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చింది వీటిని రద్దు చేయాలని ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా అఖిలపక్ష కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మె కు పిలుపునిచ్చాయి ఇందులో భాగంగా ఫార్మా పరిశ్రమలకు సమ్మె నోటీసులు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చి కార్మికులు, ఉద్యోగులను కట్టు బానిసలుగా మార్చేందుకు తీవ్ర శ్రమదోపిడికి గురయ్యే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్ లు తీసుకొచ్చాయి ఈ లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మికులకు ఎటువంటి హక్కులు ఉండవు కాబట్టి లేబర్ కోడ్ ల రద్దుకై జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఫార్మా ఉద్యోగులు ,కార్మికులు కార్మికులందరూ సమ్మెలో పాల్గొని, పరిశ్రమల్లో ఎనిమిది గంటల పని దినం అమలు కోసం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము తదితరులు పాల్గొన్నరు.

## ఏ.కొత్తపల్లిలో సత్య సాయి 101 భజన పాటల కార్యక్రమం



**దేవరాపల్లి, జనవరి 29, మేజర్‌న్యూస్:** కలియుగంలో నామస్మరణే తరుణోపాయమని నామస్మరణ విశిష్టత చాలా గొప్పదని భజన ద్వారా ఆధ్యాత్మిక చింతన అలవడుతుందని తద్వారా శాంతి చేకూరుతుందని సత్యసాయి సేవా సంస్థల అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కశిరెడ్డి అప్పల నాయుడు అన్నారు. ఏ.కొత్తపల్లి గ్రామంలో గురువారం భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా సత్యసాయి బాబా వారి 101 భజన పాటలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. సత్యసాయి సేవా సంస్థ జోన్ ఇంచార్జ్ సిహెచ్ వి రవిశంకర్ మాట్లాడుతూ శరీరానికి ఆహారం ఏ విధంగానో మనసుకు శాంతిని చేకూర్చేది భజన అని అన్నారు. ఈ.కార్యక్రమంలో జిల్లా గ్రామ సేవ ఇంచార్జ్ సుధాకర్ మౌళి, భజన ఇంచార్జెస్ గురన్నచారి, భాస్కరరావు, భవాని, గోవాడ శ్రీను, చామంతుల జగన్నాథం, గోపి,సీతారాం, మహిళా సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ భజన కార్యక్రమము కొత్తపల్లి భజన మండలి కన్వీనర్ కోరుకొండ పెంటారావు ఆధ్వర్యంలో జరిగింది.

## 31న పవన్ సాయి హాస్పిటల్‌లో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్



**అచ్యుతాపురం, జనవరి 29, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం ఎలమంచిలి ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం రాంబిల్లి పరిధిలోని పరిశ్రమల వల్ల ఏర్పడుతున్న కాలుష్య ప్రభావంతో ప్రజలు రక్తహీనత (అనీమియా) సమస్యకు గురవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అచ్యుతాపురం పవన్ సాయి హాస్పిటల్‌కు చికిత్స కోసం వస్తున్న రోగుల్లో రక్తహీనతతో బాధపడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ కారణంగా పలువురు రోగులకు రక్తం అవసరం అవుతున్నప్పటికీ, స్థానికంగా బ్లడ్ అందుబాటులో లేకపోవడంతో విశాఖపట్నం వెళ్లాల్సి వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గమనించిన పవన్ సాయి హాస్పిటల్ యాజమాన్యం, ప్రజలకు సహాయంగా నిలవాలనే ఉద్దేశంతో ఈ నెల 31వ తేదీ (శనివారం) నాడు అచ్యుతాపురం పవన్ సాయి హాస్పిటల్ ప్రాంగణంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గంలోని ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి అవసరంలో ఉన్న రోగుల ప్రాణాలను కాపాడాలని పవన్ సాయి హాస్పిటల్ యాజమాన్యం విజ్ఞప్తి చేశారు

## ప్రోటోకాల్ పాటించని పంచాయితీ కార్యదర్శి పై ఫిర్యాదు



**మునగపాక, జనవరి 29, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ప్రోటోకాల్ పాటించడం లేదని గ్రామ ఉపసర్పంచ్ కాండ్రేగుల జగన్ ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు, రాజ్యాంగం రచించిన గ్రామ ఉపసర్పంచ్ పదవి ని, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ అగౌరవ పరుస్తూ, పంచాయతీ సమావేశాల్లో ఎజెండా తిప్పకుండా, ముందుగా సమాచారం తెలియజేయకుండా ఇస్టను సారంగా వ్యవహరిస్తూ, నిర్లక్ష్య ధోరణిలో సమాధానం చెబుతూ, సమాధానం చెప్పడంలోనూ కూడా ఒకసారి మర్చిపోయాను అనడం, ఎందుకు సమావేశానికి పిలవలేదని అడగగా నేను నీకు చెప్పవలసిన అవసరంలేదు, నీకు నచ్చిన చోట చెప్పుకొని ఫిర్యాదు చేసుకో,అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ, వ్యవహరిస్తున్న కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్ ఎంపీడీవో ఏవో ప్రసాద్కు ఫిర్యాదును అందజేశారు.

# అనకాపల్లి ఉత్సవానికి పటిష్ట బందోబస్తు

### - ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, జనవరి 29, మేజర్‌న్యూస్:** ఈ నెల 30, 31తేదీల్లో అనకాపల్లి ఉత్సవాలు పురస్కరించుకుని జిల్లాలో నిర్వహించే వివిధ కార్యక్రమాలకు సంబంధించి పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం తెలిపారు. ఉత్సవాలకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియం, బెల్లం మార్కెట్ ప్రాంతాలను, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ పాలెం బీచ్, కొండకర్ల ఆవ ప్రాంతాల్లో బందోబస్తును పర్యవేక్షిస్తారు. వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. ఉత్సవ ప్రాంతాల్లో కదలికలను గమనించేందుకు సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతర నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి నేరాలు, అల్లర్లు జరగకుండా నిరోధించేందుకు ఉత్సవ ప్రాంగణాల్లో భారీగా మఫ్టీలో పోలీసులను మోహరించారు. బందోబస్తు విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా విధులు నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ?శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించి, ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా పోలీస్ యంత్రాంగం కోరుతోందని ఈ సందర్భంగా అన్నారు.

# తూర్పు తీరాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**– పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

**అరకులోయ, జనవరి 29, మేజర్‌న్యూస్:** నవ్యాంధ్రప్రదేశ్ తూర్పు తీరాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక,సాంస్కృతికశాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అరకు చలి ఉత్సవ్–2026 ను పర్యాటక,సాంస్కృతికశాఖ మంత్రి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి. సంధ్యారాణితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అట్టహాసంగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ్ వేదిక వద్ద రాష్ట్ర పర్యాటక,సాంస్కృతికశాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర పర్యాటక ప్రాభవాన్ని ప్రపంచపటంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకున్నట్టు చెప్పారు. రాబోయే పదేళ్లలో ప్రతి కుటుంబానికి పర్యాటక ఉపాధి లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన ఉద్ఘాటించారు.అరకు ఉత్సవ్ మన సంస్కృతిని కాపాడుతూ ఈప్రాంత అభివృద్ధికి బాటలు వేస్తుందని నమ్ముతున్నానన్నారు. అరకును ఆంధ్రా ఊటీగా పిలువబడుతున్నప్పటికీ ఇకపై తమిళనాడు ఊటిని ఆంధ్రా అరకు అనేలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అరకులోయ పరిసరాల అందాలు,సోయగాలు, లోయలు,చల్లని గాలులు, వృక్ష సంపద మనసుకు ఎంతగానో ఆహ్లాదాన్ని కలిగిస్తాయని,ప్రకృతిని ప్రేమించే పర్యాటకుడు ఒక్కరోజు అరకులో ఉండగలిగితే పూర్తిగా ఆనందంలోకి జారిపోతారన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.విశాఖ ఉత్సవ్ లో అరకు ఉత్సవ్ అంతర్భాగమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహారాష్ట్ర మాజీ సీఎం అజిత్ పవార్ అంత్యక్రియలకు వెళ్లాల్సి రావడంతో నేటి కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని, అయితే సీఎం త్వరలోనే అరకు సందర్శించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈనెల 30వ తేదీ శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ ఉత్సవాల్లో పాల్గొంటారని ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ ద్వారా గిరిజన ప్రాంతాల్లో రోడ్లు నిర్మిస్తున్నారని,అటవీశాఖ ద్వారా సంపూర్ణ కార్యాచరణతో ముందుకు సాగుతున్నారన్నారు. ఆసియాలోనే అతిపెద్ద సీ (సముద్రం – విశాఖ), సన్ (సూర్యుడు – అనకాపల్లి), స్కై (ఆకాశం – అరకు)పండుగగా ఈ ఉత్సవాలను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు.మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు మీద ఉన్న ఈ జిల్లా పర్యాటక రంగంలో ఏఎస్ఆర్ అంటే అడ్వెంచర్, సస్టెయినబుల్, రెస్పాన్సిబుల్ (సాహస, స్థిరమైన మరియు బాధ్యతాయుత పర్యాటకం) పర్యాటకానికి నిదర్శనమని కందుల దుర్గేష్ అభివర్ణించారు. “జల్–జంగిల్–జమీన్” (నీరు–అడవి–భూమి)స్ఫూర్తితో అరకును పర్యావరణహిత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. నేడు కేంద్ర ప్రభుత్వ నిధులతో పలు కీలక ప్రాజెక్టులను ప్రారంభించడం . గర్వకారణంగా . ఉందన్నారు. ఇప్పటి వరకు స్వదేశీ దర్శన్ 2.0, ప్రసాద్, శాస్కి, సీబీడీడీ తదితర స్కీమ్ ల ద్వారా దాదాపు 450 కోట్ల నిధులు తీసుకొచ్చి పర్యాటకాభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తద్వారా అఖండ గోదావరి, గండికోట, సూర్యలంక బీచ్ అభివృద్ధి, నాగార్జున సాగర్, అహోబిలం, అరకు, అన్నవరం తదితర ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు.కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ 2.0 పథకం ద్వారా రూ. 29.88 కోట్లతో బొర్రా గుహలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ ప్రకటించారు. అందులో భాగంగా అత్యాధునిక లైటింగ్, ఫ్లోరింగ్, ప్రొజెక్ట్ మ్యాపింగ్, సేఫ్టీ రేయిలింగ్స్, పార్కింగ్, విజిటర్స్ ఎమినిటీస్, రెస్టారెంట్స్, సావనీర్ షాప్స్, ఈవీ బగ్గీలు, పర్యాటక సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు.హరిత రిసార్ట్స్ ఆధునీకరణకు రూ. 42.30 కోట్లు వెచ్చిస్తున్నామని,అరకు, మయూరి,తైడ జంగిల్ బెల్స్‌లో గదుల సంఖ్యను భారీగా పెంచినట్టు ఆయన వివరించారు.మారేడుమిల్లి క్లస్టర్‌లోని 5 గ్రామాల్లో 33 గిరిజన హోమ్‌స్టేల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించామన్నారు.. తద్వారా ఎకో టూరిజం అభివృద్ధి చేయడంతో పాటు గిరిజనుల జీవన ప్రమాణాలు పెంపుకు కృషి చేస్తున్నామన్నారు. లంబసింగిలో రూ. 6.50 కోట్లతో రాష్ట్రంలోనే తొలిసారిగా 15 జియోడెసిక్ టెంట్లతో కూడిన ‘టెంట్ సిటీ’ని, రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ ద్వారా రూ.5 కోట్లతో క్యారవాన్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తద్వారా అరకు పైనరీ,చింతపల్లి కాఫీ ఎస్టేట్, ముంచింగిపట్టు, మారేడుమిల్లి, గాంధీ నగర్ రిజర్వాయర్ వంటి ప్రాంతాల్లో రోడ్డు ఆధారిత గ్రామీణ పర్యాటకం కోసం క్యారవాన్ మరియు క్యాంపింగ్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా క్యారవాన్ బస్సుల తీరును మంత్రి వివరించారు. పీఎం జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ పథకం ద్వారా రూ.1.23 కోట్లతో గిరిజన హోమ్‌స్టేలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.తద్వారా గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే ఏటికొప్పాక వారసత్వాన్ని చాటేలా రూ.3 కోట్లతో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అరకు,పాడేరు, లంబసింగిలలో 60 హోమ్ స్టేలను గుర్తించామన్నారు. అరకు కాఫీ తోటలను పర్యాటకంతో అనుసంధానం చేసి,గిరిజన రైతులకు లాభం చేకూర్చేలా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.ఆదివాసీలకు ఉపాధి కల్పన చేసే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి కల్పన ప్రక్రియను చేపట్టామన్నారు. పర్యాటక ఉత్సవాల తీరుపై విపక్ష పార్టీలు విమర్శలు చేయడం సరికాదని విపక్ష పార్టీలను మంత్రి దుర్గేష్ ఘాటుగా హెచ్చరించారు. ఇటీవల నిర్వహించిన గండికోట,విజయవాడ, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్, ఫ్లెమింగో ఫెస్టివల్ తదితర ఉత్సవాలకు భారీ ఎత్తున జనం తరలి వస్తున్నారంటే అది కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలకు ఉన్న సంతృప్తి అన్నారు.2019–24 వరకు పర్యాటకం, పర్యావరణం పూర్తిస్థాయిలో నాశనమైందని,కనీసం పర్యాటక ఉత్సవాలను కూడా గత ప్రభుత్వం నిర్వహించకుండా విస్మరించిందని ఆయన విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో పర్యాటక రంగం నిర్వీర్యమైందని,కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే పండుగ వాతావరణం నెలకొందన్నారు.గతంలో పర్యాటకం అంటే విలాసవంతమైన హోటళ్లు, రిసార్టులకే పరిమితం అనే భావన ఉండేదని కానీ నేటి పర్యాటకులు ‘అథెంటిక్’ (సహజమైన) అనుభూతిని కోరుకుంటున్న నేపథ్యంలో మారుతున్న ధోరణిని అందిపుచ్చుకుంటూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దిశానిర్దేశంలో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పనతో పాటు నూతన పర్యాటక విధానం 2024--2029 రూపొందించబడిందని ఆయన చెప్పారు.కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలను వివరిస్తూ ప్రజల కోసం సీఎం,డిప్యూటీ సీఎం, కలిసి పనిచేస్తున్నారన్నారు. ఆదివాసీల నృత్యాలు సహా అంతరించిపోతున్న సాంస్కృతిక కార్యక్రమాలను నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని,ఇందుకు కారణమైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలుపుతున్నట్టు ఆయన చెప్పారు.గడిచిన ఐదేళ్లలో కళా సాంస్కృతిక వైభవం నీరుగారిందని విమర్శించారు. విశాఖ మన్యంలోని గిరిజన యువతకు తమ సొంత ఇళ్లే ఆదాయ వనరులుగా మారడం,స్థానిక వంటకాలకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం మేం సాధించిన అతిపెద్ద విజయమని, ఆంధ్రుడి ఆతిథ్యం ఇప్పుడు ప్రపంచ పర్యాటకులకు ‘సరికొత్త చిరునామా’గా మారుతోందని మంత్రి కందుల దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్, పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ,పలు శాఖల అధికారులు గిరిజన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## నేచర్ ఆధ్వర్యంలో అవగాహన

**డుంబ్రిగుడ, జనవరి 29, మేజర్‌న్యూస్:** నేచర్ సంస్థ ఆధ్వర్యంలో పలు పంచాయతీ సచివాలయాల్లో రెక్కలగుర్రం ప్రాజెక్ట్ ద్వారా స్టేక్ హోల్డర్ ఎంగేజ్మెంట్ కార్యక్రమంపై గిరిజనులతో గురువారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా అరమ, సాగర, సొవ్వా, ఖండ్రం, కొల్లాపుట్టు పంచాయతీలో తల్లి కూతురుల గ్రూప్ విధులు, బాధ్యతలు, ఫోక్సో చట్టం, బాల్య వివాహాలు, డ్రాపౌట్స్, స్కిల్స్, కిచెన్ గార్డెన్ ప్రయోజనాలు తోపాటు పలు హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆశకార్యకర్తలు, పీసా కమిటీ సభ్యులు,వార్డు సభ్యులు,సర్పంచ్ లు, ఎంపిటిసిలు, అంగన్ వాడి కార్యకర్తలు, ఆ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాలు అందని వైనం

**– ఐయిన్నడా పంచాయతీ నుండిభూ జంగిధల్లికి ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలి**




**పాడేరు, జనవరి 29, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా,పాడేరు మండలం, ఐయిన్నడా పంచాయతీ నుండి జంగిడపల్లి గ్రామానికి పంచాయతీ ఏర్పాటు చేయాలని చుట్టుపక్క 14 గ్రామాల జనాభా కోరుచున్నారు, ఈ లోతట్టు 14 గ్రామాల్లో నివసిస్తున్నటువంటి జనాభా సుమారు 5000 మంది పైబడి ఉన్నామని సుమారు ఓటర్ సంఖ్య 3500 పైబడి ఉంటామని తెలియజేస్తు. వెంటనే మా జంగిడపల్లి గ్రామానికి పంచాయతీ విభజన ఇవ్వాలని ప్రభుత్వం వారికి అదేవిధంగా పంచాయతీ నాయకులు కూడా దీనిపై దృష్టి ససారించాలని, ఎందుకు తెలియజేస్తున్నామంటే అయినాడ పంచాయతీ ఒక వైపు గ్రామాలు ఒక వైపు ఉన్నాయని మా అదేవిధంగా 14 గ్రామాలకు ప్రభుత్వ పథకాలు అందకుండా నిర్వియమవుతున్నాయని. అదేవిధంగా ఈ గ్రామాలకు అభివృద్ధి లేకపోవడం చేత మాకు ఈ యొక్క 14 గ్రామాలకు ప్రత్యేక మైన పంచాయతీ ఇవ్వాలని, మా యొక్క ఆవేదన ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం,ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి మా 14 గ్రామాల వారికి అయినాడే పంచాయతీ నుండి జంగాపల్లి గ్రామానికి పంచాయతీ తీర్మానం చేయాలని మా యొక్క విన్నవించు కుంటున్నాము.

# పారిశ్రామిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**– ట్రస్ట్ చైర్మన్ మల్ల రామేశ్వరరావు**



**పలాస, జనవరి 29, మేజర్‌న్యూస్:** పారిశ్రామిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని పలాస మండలం రామకృష్ణాపురం శ్రీ సత్య సాయి విద్యా విహార్ ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు కోరారు.శ్రీ సత్యసాయి విద్యావిహార్ విద్యార్థిని విద్యార్థులు జీడిపరిశ్రమ ఫీల్డ్ ట్రిప్ పేరిట గురువారం సందర్శించారు.9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఇండస్ట్రీ ఫీల్డ్ ట్రిప్ పేరుతో పారిశ్రామికవాడ లో ప్రముఖ జీడి వ్యాపారవేత్త కోరాడ సంతోష్ కు చెందిన ఎస్ ఎస్ ఎస్ ఇంటర్నేషనల్ జీడిపరిశ్రమ సందర్శించి ముడి సరుకు నుండి జీడిపప్పు తయారు వరకు దశలవారీగా పరిశీలించి అత్యాధునిక పద్ధతిలో జీడిపప్పు తయారీ విధానాన్ని నిశితంగా పరిశీలించి పారిశ్రామిక పరిజ్ఞానాన్ని పెంపొందించు కున్నారు.ఈ ఫీల్డ్ ట్రిప్ లో ట్రిబుల్ ఎస్ ఇంటర్నేషనల్ అధినేత కోరాడ సంతోష్, ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతిచౌదరి, ఉపాధ్యాయులు కిరణ్, ఋషికెష్, గిరిధర్, గోపాల్ క్రిష్ణ, అనుదీప్ పాల్గొన్నారు.

# 4న ఉపాధ్యాయ పోస్టులకు ఇంటర్వ్యూ

**డుంబ్రిగుడ, జనవరి 29, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి వచ్చే నెల నాలుగున ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సుమన్ కుమార్ సింగ్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పిజిటి ఫిజిక్స్ (1), మ్యాథమెటిక్స్ (1), కంప్యూటర్ సైన్స్ (1), బయాలజీ (1) చొప్పున పోస్టులు ఖాళీగా ఉండగా, టిజిటి మ్యాథమెటిక్స్ (1), సోషల్ స్టడీస్ (1) తోపాటు చింతూరు ఏకలవ్య పాఠశాలలో హిందీ సబ్జెక్ట్ (1) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ పోస్టులను భర్తీ చేయడానికి నాలుగున దరఖాస్తుల స్వీకరించి ఇంటర్వ్యూ చేపట్టడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి ఒంటిగంట వరకు ఇంటర్వ్యూ చేపట్టడం జరుగుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు ఆరోజు స్థానిక ఏకలవ్య పాఠశాలలో తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు కొండకర్ల ఆవ దగ్గర అనకాపల్లి ఉత్సవ్

మునగపాక జనవరి 29 మేజర్ న్యూస్ కూటమి ప్రభుత్వం విశాఖ ఉత్సవంలో భాగంగా అనకాపల్లి ఉత్సవం ఏర్పాటుచేసి దీనిలో భాగంగా



మన నియోజకవర్గంలో కొండకర్ల ఆవ ప్రాంతం 30,31, తేదీలలో శుక్ర, శనివారాలలో పర్యాటక రంగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో అనకాపల్లి ఉత్సవం ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తెలిపారు, ఈ రెండు రోజులు మన నియోజకవర్గంలో ఉన్న ప్రజలు, కుటుంబ సభ్యులతో కలిసి, తమ పనులను వీలు చూసుకుని, కేటాయించి, ఈ కొండకర్ల ఆవ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అనకాపల్లి ఉత్సవం వీక్షించి, పాల్గొని, ఆనందంగా గడుపుతారని స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తెలిపారు, నియోజకవర్గంలో నాలుగు మండలాలలో గల గ్రామాలలో ఉన్న కూటమి నాయకులు, వారి బంధువులు, ప్రజలు, కార్యకర్తలు, పాల్గొనేలా చేయాలని తెలిపారు.

## పోలీస్ డైరీ - 2026 ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, జనవరి 29, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం రూపకల్పన చేసిన 'పోలీస్ డైరీ - 2026' ను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ డైరీలో పోలీస్ సిబ్బందికి, అధికారులకు నిత్యం అవసరమయ్యే అన్ని రకాల కీలక సమాచారాన్ని పొందుపరచడంపై ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు. ఇది విధుల్లో ఉన్న పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన ప్రశంసించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, ఎస్.బి డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్, ఇన్స్పెక్టర్ లు లక్ష్మణమూర్తి, బాల సూర్యరావు, లక్ష్మి తో పాటు అనకాపల్లి జిల్లా పోలీసు అడహక్ కమిటీ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా సంఘ అధ్యక్షులు (సిసిఎస్ ఇన్స్పెక్టర్) కె.అప్పలనాయుడు, రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం సభ్యులు అనకాపల్లి ట్రాఫిక్ ఎస్.ఐ. శేషగిరిరావు, ట్రెజరర్ లలిత, ఇతర సభ్యులు భూలోక, రాజు, శేషాద్రి, అచ్చెన్నాయుడు, శ్రీధర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జూనియర్ లైన్ మన్ శంకర్రావుకు ఘన సత్కారం



**దేవరాపల్లి, జనవరి 29, మేజర్‌న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనకాపల్లి జిల్లాలో విద్యుత్ శాఖ తరపున దేవరాపల్లి మండలంలోని ఏ. కొత్తపల్లి గ్రామంలో ఉత్తమ జూనియర్ లైన్మెన్ గా బర్నికాన శంకర్రావు ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడంతో ఏ. కొత్తపల్లి గ్రామంలో ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, సర్పంచ్ సత్య వెంకట్ రమణ ఘనంగా సత్కరించి అభినందించారు. అదేవిధంగా దేవరాపల్లి పీహెచ్సీ వైద్యాధికారిణి పూజ్య మేఘనను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సర్వు నాయుడు, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, పంచాయతీ సిబ్బంది ఆయనకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాలు లేకుండానే నెయ్యి తయారీ.... గోవిందా... గోవిందా




**అచ్చుతాపురం, జనవరి 29, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు గారు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు గారు మాట్లాడుతూ గతంలో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుపతిలో జరిగే కల్తీ లడ్డు వ్యవహారంపై అనుమానం వ్యక్తం చేశామని, నాడు మేము చెప్పినట్లుగానే నేడు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో సిట్ దర్యాప్తు నిగ్గు తేల్చిందని, నెయ్యిలో కల్తీ జరిగిందని, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారికి ప్రసాదాలు తయారు చేశారని షిట్ దర్యాప్తు మరియు ఛార్జ్ సీట్ల ద్వారా బట్టబయలు అయిందని, దీనికి వైసిపి నేతలు ఏం సమాధానం చెబుతారని, దేవదేవుడి ప్రసాదం విషయంలో జరిగిన ఈ మహా కల్తీ గుట్టురట్టు అయిందని, మేము ఏ తప్పు చేయలేదని అని అన్న వైసీపీ నాయకులు ఇప్పుడు ఏమీ అంటారని, కనీసం చుక్క పాలు లేకుండా పూర్తిగా రసాయనాలతో నెయ్యి తయారు చేసి కోట్లాది లడ్డూలు సరఫరా చేశారని, ఇలాంటి అబూత ఇన్నోవేషన్ కు వైసిపి ముఠాకు నోబెల్ కెమిస్ట్రీ అవార్డు ఇవ్వాల్సిందేనని, తల్లిపాలు కూడా కల్తీ చేయగల దుర్మార్గులు ఉన్నారని, తప్పు లేదని చెప్పేవారు ఎందుకు ఇప్పుడు యాంట్రీస్ ఫ్యాక్టరీ బెయిల్ కోసం కోర్టుకు వెళ్లారని, కల్తీ నెయ్యి గురించి ఎవరూ మాట్లాడకూడదని కోర్టు నుంచి ఆదేశాలు ఎందుకు తెచ్చుకున్నారని, బ్యాంకు ఖాతాల వివరాలు ఇవ్వడానికి ఎందుకు తిరస్కరించారని, నెయ్యి కల్తీ చేయలేదు మరియు స్వామివారికి ద్రోహం చేయలేదని ప్రమాణం చేయగలరని, వైసీపీ ఐదేళ్ల పాలనలో సుమారు 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా అందులో 60 లక్షల కిలోలు నెయ్యి కల్తీ నెయ్యితో 20.01 కోట్ల శ్రీవారి లడ్డూలు మరియు ఇతర ప్రసాదాలు తయారు చేశారని ఇది ఎంతో మహా పాపమని, ఏమాత్రం పలుకుబడి లేని ఓ సామాన్య వ్యక్తి డైరీ ని బెదిరించి నెయ్యికి కమీషన్ వసూలు చేసి నకిలీ నెయ్యి సరఫరా చేసిన దాన్ని ప్రసాదం వరకు ఎలా పంపగలరని, దీనికి అధికారులను బలి చేయడం వైసిపి నాయకులు అలవాటేనని, వైసిపి గద్దెనెక్కిన టిటిడి నిబంధనలకు కిలోదాకాలు ఇచ్చారని, కల్తీ కి రహదారి నిర్మించారని, తిరుమల తిరుపతి ను అక్రమాలకు పుట్టగా మార్చుకున్నారని, విచిత్ర కంపెనీలతో ఎటువంటి లోతు విచారణ జరపకుండా టెండర్లు కట్టబెట్టారని, ఈ కుంభకోణంలో 235 కోట్ల స్వామివారి నిధులు దుర్వినియోగం చేశారని, వైసిపి ప్రభుత్వం టెండర్ లో పాల్గొనే డైరీ పాలు సేకరించాల్సిన పనిలేదని, వెన్న సేకరణ, నెయ్యి ఉత్పత్తి సామర్థ్యంతో సంబంధం లేదని, డైరీ మూడేళ్ల కార్యక్రమాలు చేయనక్కర్లేదని, 250 కోట్లు అవసరం లేదని, 150 కోట్లు టర్నర్ ఉంటే చాలని నిబంధనలు మార్చేసిందని, ఐదేళ్లు హిందూమతంపై మరియు హిందూ దేవుళ్ళపై, పూజార్లపై దాడులు చేశారని, చిన్న కేసు కదా అని పరకామణిలో దొంగతనం చేసిన వాళ్లను వెనకేసుకొచ్చారని, బంగారు తాపడం అని ఏకంగా స్వామి వారికి బురిడీ తొడుగుతుడిగారని, పట్టు లేకుండా నకిలీ పట్టు వస్త్రాదు ఇచ్చి కోర్టులో దోచుకున్నారని, తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్యమతస్తుల నియామకం, బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం, తిరుమల కొండపై అన్యమత గుర్తు, తిరుమల తిరుపతి దేవస్థానం వెబ్సైట్లో అన్యమత బోధనలు , దర్శనం, వసతి, అద్దె, టోల్, ప్రసాదల ధరలో పెంచడం వంటి అనేక ఘటనలు గత ప్రభుత్వంలో టీటీడీ పవిత్రతను దెబ్బతీశాయని, బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని స్వామివారికి సతీసమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించాల్సి ఉన్న, జగన్మోహన్ రెడ్డి గారు మాత్రం పట్టు వస్త్రాలు ఇచ్చి హిందూ సాంప్రదాయాలను జగన్ రెడ్డి కాలరాసాడని, ఇప్పటికైనా కల్తీ గాళ్లు తప్పు తెలుసుకొని స్వామివారిని క్షమాపణ అడిగితే బాగుంటుందని లేకపోతే వాళ్ళ పాపానికి నిష్కృతి లేదని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు,పట్టణ అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి,మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, లాలం భరత్, పీలా తులసీరామ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఫలితాల్లో గిరిజన యువకుడు సత్తా

### - ఏఎస్ఓ గా నియామకం పట్ల గ్రామస్తుల హర్షం



**దేవరాపల్లి, జనవరి 29, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు-2 ఉద్యోగ నియామక ఫలితాల్లో దేవరాపల్లి మండలం రైవాడ శివారు శంభువానిపాలెంకి చెందిన గిరిజన యువకుడు ఉగ్గిన ఆనంద్ కుమార్ సత్తా చాటాడు. ఈ యువకుడుకి ఇది మూడో ఉద్యోగం. 2018లో ఇండియన్ నేవీలో ఉద్యోగం సంపాదించిన ఇతడు మూడేళ్లపాటు పనిచేసి రిజైన్ చేశాడు. ఆ తరువాత పోటీ పరీక్షలకు ప్రపేర్ అయ్యాడు. గ్రూపు-2 పరీక్షతో పాటు 2022 లో జరిగిన కానిస్టేబుల్ ఉద్యోగానికి సంబంధించిన పరీక్ష రాశాడు. కానిస్టేబుల్ ఉద్యోగం రావడంతో ప్రస్తుతం కానిస్టేబుల్ శిక్షణ పొందుతున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అర్ధరాత్రి ప్రకటించిన గ్రూపు-2 ఫలితాల్లో రాష్ట్ర సచివాలయంలో అసిస్టెంటు సెక్షన్ ఆఫీసరు (ఏఎస్) ఉద్యోగానికి ఎంపికయ్యాడు ఇతని తండ్రి పైడిరాజు పదేళ్ల కిందట చనిపోగా, తల్లి పోతమ్మ ఆశ కార్యకర్తగా పనిచేస్తూ తన ఇద్దరి ఆడ పిల్లలకి పెళ్లి చెయ్యడంతో పాటు తన కుమారుడైన ఆనంద్ కమార్ని ఉన్నత చదువు చదివించి ప్రయోజకుడ్ని చేసింది. ఎఎస్కో ఉద్యోగానికి ఎంపికైన ఆనంద్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రూపు-1 అధికారి కావాలన్నదే తన జీవిత లక్ష్యమన్నారు తన విజయంలో తన తల్లితో పాటు ఇద్దరు అక్కలు, బావలు ప్రోత్సాహమే కాకుండా తనతో పాటు కాంపిటేటివ్ పరీక్షకు ప్రిపేర్ అయిన సురేష్ అనే స్నేహితుడి సహకారం తానెనన్నడూ మరువలేనన్నారు.

## ఘనంగా తిమ్మరాజుపేట రామాలయం వార్షికోత్సవం



**మునగపాక, జనవరి 29, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో గురువారం శ్రీ సీతారామ పట్టాభిషేక రామాలయం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు, ఉదయం నుంచి స్వామివార్లకు సహస్ర పట్టాభిషేకం,కుంకుమ పూజలు,ప్రత్యేక పూజలు,నిర్వహించారు, మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు, సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు, నాగులపల్లి పిఎసిఎస్ సీఈవో మల్ల సోమచంద్ర నాయుడు( స్వామి), మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, తాళ్లపాలెం పంచాయతీ కార్యదర్శి నున్న సత్యారావు, దంపతులు కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు నాగేశ్వరరావు, సర్పంచ్ భీమిశెట్టి మంగళలక్ష్మి కృష్ణారావు, ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్,బొడ్డేడ వెంకటరమణ, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు,సాయంత్రం 6 గంటలకు టి సిరస పల్లి వీరభద్ర మహిళ అప్పన్న సామి సేవా గడిచే తాడు పెద్ద సేవ ఘనంగా నిర్వహించారు, అనంతరం రాత్రి 9 గంటలకు లక్ష్మణ గీత అను సాంఘిక నాటకం నిర్వహించారు.

# నేడు వాడ్రాపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**మునగపాక, జనవరి 29, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో పెద రామాలయం వద్ద వాసన్ ఐ కేర్ వారి సహకారంతో అనకాపల్లి పార్లమెంట్ వైసీపీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ జన్మదిన సందర్భంగా ఈ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ పారిపెల్లమ్మ ఉ త్సవ కమిటీ చైర్మన్ మల్ల కనుమ నాయుడు తెలిపారు, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నామని, దీనిని ప్రజలు సద్వినియం చేసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, పెతకం శెట్టి రామజోగి నాయుడు, బొడ్డేడ సత్యనారాయణ, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఛీరా రమణమ్మ, పెతకం శెట్టి లీలా భాస్కర్, ఫోటో భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల ప్రగతికి కూటమి సర్కారు బాటలు

## - గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం




**అరకులోయ, జనవరి 29, మేజర్‌న్యూస్:** గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల కలయికగా 'ఆంధ్రా ఊటీ' అరకులోయలో 'అరకు చలి ఉత్సవాలు' అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయని రాష్ట్ర మహిళా,శిశు,గిరిజన సంక్షేమ శాఖామాత్యులు, జిల్లా ఇన్ ఛార్జి మంత్రివర్యులు గుమ్మిడి. సంధ్యారాణి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ వేడుకల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఆదివాసీల ప్రగతికి కూటమి ప్రభుత్వం బాటలు వేస్తోందన్నారు. అల్లూరి సీతారామరాజు నడయాడిన ఈ గడ్డపై 11 మండలాల గిరిజన అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజన ప్రాంతాల్లో పర్యాటక రంగం ద్వారా స్థానికులకు ఉద్యోగ, మఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్టు ఆమె తెలిపారు. దేశ,విదేశీ పర్యాటకులను అమితంగా ఆకర్షించేలా అరకులోయ పరిసరాల్లోని పర్యాటక కేంద్రాలను మరింత సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి వెల్లడించారు.మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో భాగంగా అరకులో వసతి సౌకర్యాల కొరతను తీర్చేందుకు తమ ప్రభుత్వం 8 కోట్ల రూపాయలతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని చెప్పారు. గంజాయి సాగును అరికట్టి, అరకు కాఫీకి ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆమె గుర్తుచేశారు.రెండో రోజు ఉత్సవాల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొంటున్నారని, ఆయన రాకతో ఉత్సవాలకు మరింత శోభ రానుందని ఆమె అశాభావం వ్యక్తం చేశారు.నాలుగు రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ప్రతిరోజూ ప్రముఖ గాయకులు,నృత్యకారులతో కళా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధిని విస్మరించారని, కేవలం భవనాలపైనే వందల కోట్లు ఖర్చు చేశారని మంత్రి ఘాటుగా విమర్శించారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న ఈ ఖర్చుపై ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితమని పేర్కొన్నారు. "తాగితే అరకు కాఫీ తాగాలి.. తింటే అనకాపల్లి బెల్లం తినాలి..చూస్తే విశాఖ ఉత్సవాలు చూడాలి" అనే స్ఫూర్తితో ఈ వేడుకలను పర్యాటకులు,స్థానికులు విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. అంతకుముందు 35 రకాల కళా ప్రదర్శనలతో సాగిన కార్నివాల్ ను తిలకించిన మంత్రి గిరిజన సంప్రదాయ వాయిద్యం డోలును వాయించి,నృత్య కారులతో కలిసి నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్,జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్,పాడేరు డి.ఎస్.పి అభిషేక్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర,మాజీమంత్రి,రాష్ట్రజీసీసీ చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్, ఏపీటీడీసీ డైరెక్టర్ కిల్లు. వెంకట రమేష్ నాయుడు, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ వంపూరి.గంగులయ్య,మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరీ, అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్,పాడేరు ఐటిడిఏ పిఓ, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ,జిల్లా రెవిన్యూ అధికారి అంబేద్కర్,ఆర్డీఓ ఎం.వి.ఎస్.లోకేశ్వరరావు, డీఈవో కె.రామకృష్ణారావు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీల రగడపై పాలకవర్గ స్పందన

**- అధికారిణి వేధించడం తగదు - అధికారికి మా అండ - ఫ్లెక్సీల వివాదం వ్యక్తిగత రభసే - తొలగించేందుకు టైం కావాలి - ఫ్లెక్సీలు వల్ల ప్రమాదాలు లేవు - పన్నులపై ప్రశ్నించలేరు - ప్రశ్నిస్తే గ్రామపంచాయతీ ఊరుకోదు**



**నరసన్నపేట, జనవరి 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీలో రగులుతున్న ఫ్లెక్సీలు రగడపై పాలకవర్గం స్పందించింది. గురువారం సర్పంచ్ బూరల్లి శంకర్, ఉప సర్పంచ్ కృష్ణ బాబు వార్డు సభ్యులు చంద్రభూషణ గుప్తా, లోకనాథ్ శర్మ, రామారావు, గోపి సంతోషి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. డివైడర్ మధ్యలో ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలని మేజర్ పంచాయతీ ఈవో పై ఒత్తిడి తీసుకురావడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఫిర్యాదుదారుడు ప్రతిరోజు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి అధికారి విధులకు ఆటంకం కలిగించడం, గ్రామపంచాయతీ అధికారిని మానసికంగా వేధించడం తగదని ఉప సర్పంచ్ కృష్ణ బాబు అన్నారు. రాజకీయ పక్షాలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగింపు సున్నితమైన అంశమని, దీనిపై వివాదాస్పదం చేయడంపై సరికాదన్నారు. పంచాయతీ ఈవో సంబంధిత రాజకీయ పక్షాలకు తెలియజేశారని, కొద్ది రోజుల్లో ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ఫ్లెక్సీలను తొలగిస్తామని అన్నారు. గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా రానున్న రోజుల్లో ఫ్లెక్సీలు అనుమతించమని దానిపై పంచాయతీ నిర్ణయం తీసుకుంటుందని ఉప సర్పంచ్ అన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగిని ప్రశ్నించడం పేరుతో వేధింపులకు గురి చేయరాదని, పంచాయతీ ఆవరణలో ప్రెస్ మీట్ నిర్వహించరాదని, ప్రజలకు ఇబ్బంది కలిగించే ఫ్లెక్సీలను తొందరలోనే తొలగించే విధంగా ఈవో కు సూచిస్తామని చేస్తామని కృష్ణబాబు అన్నారు. మరో వార్డు సభ్యులు గుప్త స్పందిస్తూ గత 25 సంవత్సరాలుగా ఫ్లెక్సీలు పట్టణంలో పెడుతున్నారని, ఎప్పుడూ లేని రభస ఇప్పుడే కొనసాగడంపై ఘాటుగా స్పందించారు. ప్రజలకు ఇబ్బంది అవునో కాదో తెలియాలని, డివైడర్ గుద్దుకుంటేనే ప్రమాదాలు జరుగుతాయని, ఫ్లెక్సీలు వాళ్ళ జరగవ అని, ఫ్లెక్సీలు తొలగించబడడం కరెక్ట్ కాదని, గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదారులు ఏమీ చేయలేరని, ఫిర్యాదారుడు చేసే పనులపై నిఘా పెడతామని, కంప్లైంట్ చేయడం వరకే ఫిర్యాదారుడు పని అని, చర్యలు తీసుకోవడం తీసుకోకపోవడం అధికారులు ఇష్టమని వ్యాఖ్యానించారు. అన్ని చట్ట ప్రకారం నడవాలంటే దేశం నడవదని అన్నారు. గ్రామపంచాయతీ పన్నుల బకాయి దారులను ప్రశ్నించడం ఫిర్యాదారుడుకు అనవసరపు విషయమని, అది పంచాయతీ బోర్డు పనిఅని,గ్రామపంచాయతీకి చెందని వ్యక్తికి గ్రామపంచాయతీ పన్నులతో సంబంధం ఏమిటని ప్రశ్నించారు.పన్ను బకాయిల విషయం పంచాయతీ అంతర్గత విషయం అన్నారు ఫిర్యాదారుడు అతిగా ప్రవర్తిస్తే పాలకవర్గం తదుపరి చర్యలకు ఉపక్రమిస్తుందని హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఈవోకు పాలకవర్గం సంపూర్ణ మద్దతిస్తామని సభ్యులు వ్యాఖ్యానించారు. డివైడర్ మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటుకు ఒక్క స్వర్ణ ప్యాలెస్ కి తప్ప మరెవరికి అనుమతులు లేవని, ఉప సర్పంచ్ తెలియజేశారు. గ్రామపంచాయతీ అనధికార ఫ్లెక్సీల తొలగింపులో తాత్సర్యం జరిగేందుకు కారణాలను వివరించారు. త్వరలోనే ఫ్లెక్సీలు తొలగింపు వివాదం ముగుస్తుందని, ప్రజలకు ఇబ్బంది లేని నిర్ణయాలు తీసుకుంటామని సర్పంచ్ సహా పాలకవర్గ సభ్యులు వ్యాఖ్యానించడం కోసమెరుపు.

# దరఖాస్తుల ఆహ్వానం

**నందిగాం, జనవరి 28, మేజర్‌న్యూస్:** స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో 6వ తరగతిలోను, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లోను ప్రవేశించేందుకు ఆన్లైన్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ మంజుల బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కోరారు. 2026 ఫిబ్రవరి 19లోగా ఈ దరఖాస్తులు పంపించాలని ఆదే విధంగా 6 నుంచి 10 తరగతి వరకు కొన్ని మిగులు సీట్లు ఉన్నాయని ఆసక్తి గల అభ్యర్థులు వాటికి కూడా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు పాఠశాల/కళాశాలను సంప్రదించాలని చెప్పారు.

# అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్ - 1 లోనే తిరిగి కొనసాగించాలి

## - గిరిజన ఉద్యోగుల సంఘం మరియు ఏపీఎన్‌జీజీఓఎస్ కృషి



**పాడేరు, జనవరి 29, మేజర్‌న్యూస్:** అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం మరియు ఏపీ ఎన్ జి జి ఓ ఎస్ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీల తరపున ఈ రోజు విజయవాడ లోని రాష్ట్ర ఏపీ ఎన్ జి జి ఓ ఎస్ అద్యక్షులు ఎ.విద్యసాగర్ , ప్రధానకార్యదర్శి, డి.వి.రమణ లను కలిసి అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్-1 లోనే తిరిగి కొనసాగించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్ -1 నుండి జూన్ - 2లోకి మార్చుడం వలన ఉద్యోగులకు బదిలీలు ప్రమోషన్స్ లో అనేక సమస్యలు వస్తాయి. ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరగనుంది. అల్లూరి జిల్లా నిరుద్యోగులు విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలలోని ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగాలకు నాన్ లోకల్ అవుతారు. దీనివల్ల ఆదివాసి నిరుద్యోగులు వేలాది ఉద్యోగాలకు అవకాశం కోల్పోయే ప్రమాదం వస్తుంది. దీనివల్ల అల్లూరి జిల్లాలో తీవ్రమైన నిరుద్యోగం ఏర్పడుతుంది.ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుంది. అల్లూరి జిల్లా నుండి పోలవరం నూతన జిల్లాగా ఏర్పడుతుందని ఎఎస్ఆర్ జిల్లాను జో - 1 లోనే తిరిగి కొనసాగించుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలను వెంటనే తీసుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా గెజిట్ నోటిఫికేషన్ లో తగు మార్పులు చేసి ఆదివాసీల భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిందిగా, దీనికై ఏపీ ఎన్జిజీఓ ల రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ ఏపీ ఎన్ జి జి ఓ కార్యదర్శి సంఘం తరపున కృషి చేయాల్సిందిగా గిరిజన ఉద్యోగుల సంఘం ఎఎస్ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు మాజీ అధ్యక్షులు ముఖి శేషాద్రి ,ఏపీ ఎన్ జి జి ఓ ఎస్ ఎఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు లకే రవీంద్రబాబు పాత్రుడు సంఘ గౌరవ సభ్యులు జిల్లేడి కిరణ్ కుమార్ లుకోరడం జరిగింది.

# అజిత్ పవర్ మరణ వార్త విషాదకరం

## - అనుభవజ్ఞుడైన ప్రజా నాయకుడిని కోల్పోవడం దేశ రాజకీయాలకు తీరని లోటు - ప్రముఖ న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా)



పలాస, జనవరి 29, మేజర్ న్యూస్: మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమానం ప్రమాదంలో మరణించారనే వార్త అత్యంత విషాదకరమని అనుభవజ్ఞుడైన ప్రజా నాయకుడిని ఇలాంటి దుర్ఘటనలో కోల్పోవడం దేశ రాజకీయాలకు తీరని లోటు అని పలాస కు చెందిన ప్రముఖ న్యాయవాది,పలాస పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు దువ్వాడ శ్రీధర్ (బాబా) ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు పౌర విమానయాన శాఖ భద్రతలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర పారదర్శక విచారణ చేపట్టాలని కోరారు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజా ప్రతినిధుల భద్రత విషయంలో జరిగే నిర్లక్ష్యాన్ని సహించరాదని అన్నారు.అజిత్ పవార్ కుటుంబ సభ్యులకు, అనుచరులకు, మహారాష్ట్ర ప్రజలకు తన ప్రగాఢ సానుభూతిని దువ్వాడ శ్రీధర్ తెలియజేశారు.

# ద్విచక్ర వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై పి ప్రసాద్ రావు



**మునగపాక, జనవరి 29, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మెయిన్ రోడ్డు మీద గురువారం ఎస్సై పి ప్రసాద్ రావు సారధ్యంలో హెల్మెట్ లేని,రికార్డు లేని, వాహనాలపై ఫైన్ లు విధించారు, ఈ సందర్భంగా ఎస్ఐ పి ప్రసాద రావు మాట్లాడుతూ మైనర్లకు వారు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపరాదని, అలాగే హెల్మెట్ లేకుండా, ప్రయాణం చేయరాదని, ద్విచక్ర వాహనాలకు సి బుక్కు, పొల్యూషన్, ఇన్సూరెన్స్ రికార్డులు , తప్పనిసరిగా ఉండాలని ఎస్సై పి ప్రసాద్ రావు అన్నారు, ఈ వాహనాల తనిఖీ కార్యక్రమంలో సిబ్బంది రమణ, ధనరాజ్, గణేష్, లీలా కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవితల్లి తీర్థ మహోత్సవాలు ప్రారంభం



**దేవరాపల్లి, జనవరి 29, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లిలో శ్రీ ఉమామహేశ్వరి దేవి (తీర్థ) కళ్యాణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భీష్మ ఏకాదశి పురస్కరించుకొని దేవితల్లి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం నుంచి అమ్మవారికి పాలాభిషేకం అనంతరం కుంకుమ పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు జయంతి ప్రకాష్ శర్మ వేదమంత్రాల నడుమ అమ్మవారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పుణ్య దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రసాదం అందించారు. దేవి తీర్థ మహోత్సవాలు ప్రారంభం కావడంతో దేవరాపల్లిలో సందడి వాతావరణం నెలకొంది. సోమవారం వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి.

# మిట్టల్ స్టీల్ ప్లాంట్ ప్రాంతాన్ని పరిశీలించిన స్టేట్ బృందం



**నక్కపల్లి, జనవరి 29, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలంలో ఆర్సెలాల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు ప్రభు త్వశీ కేటాయించిన . భూములను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ బృందం పరిశీలించింది. ఆర్సెలాల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు ముఖ్యమంత్రి భూమి పూజ చేసేముందు ప్రాజెక్ట్ పరిస్థితిని అంచనా వేయడానికి బృందం పర్యటించింది.గురువారము మూలపర్ర, చందనాడ,కారిడార్ రోడ్డు సన్నాహక పనుల పరిస్థితి, ప్రాజెక్ట్ అమలును వేగవంతం చేయడానికి తీసుకోవలసిన చర్యలపై బృందసభ్యులు పవన్ కుమార్, జితిన్ చర్చించారు.

## బలిఘట్టం రాజరాజేశ్వరి సమేత బ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**- ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ - చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గుల్ల శ్రీను**



**నర్సీపట్నం, జనవరి 29, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం సమీపంలోని బలిఘట్టం శ్రీ శ్రీ రాజరాజేశ్వరి సమేత బ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయ నూతన ధర్మకర్త మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు, దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నూతన కమిటీ చైర్మన్‌గా గుల్ల శ్రీను మరియు ఇతర సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శివుని ఆజ్ఞతోనే ఈ నూతన కమిటీ కొలువుదీరిందని, ఆలయ అభివృద్ధికి పాలకమండలి కృషి చేయాలని ఆకాంక్షించారు. నర్సీపట్నం ప్రాంతాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసే దిశగా పెద్దచెరువు వద్ద 108 అడుగుల భారీ పార్వతీ పరమేశ్వరుల విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన వెల్లడించారు. పురాతన ఆలయాల వైభవాన్ని కాపాడుకుంటూ, ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, దుర్గా మల్లేశ్వరి ఆలయ చైర్మన్ నాగేంద్ర రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆదిలక్ష్మి, ఆలయ అర్చకులు, టిడిపి నాయకులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కిమ్స్ ఐకాన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**- వెయ్యి మందికి పైగా ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ**



**అనకాపల్లి, జనవరి 29, మేజర్‌న్యూస్:** పట్టణంలో 140 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవ రాజం వారోత్సవాలు పురస్కరించుకుని కిమ్స్ ఐకాన్ హాస్పిటల్స్ చే ఉచిత వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు వెయ్యి మందికి పైగా ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. గవరపాలెంలోని మళ్ళ జగన్నాధం కళ్యాణ మండపం, పార్క్ సెంటర్ లో నిర్వహించిన ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఊపిరితిత్తుల వ్యాధులు, ఎముకలు ు కీళ్ళ వైద్య నిపుణులు, ప్రసూతి ు స్త్రీ వైద్య నిపుణులు, గుండె సంబంధిత వ్యాధులు, లివర్ (కాలేయం) సంబంధిత వ్యాధులు, కంటి సంబంధిత వ్యాధులు వంటి విభాగాలకు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. అంతేకాకుండా బీపీ (రక్తపోటు), షుగర్ వ్యాధి / మధుమేహం, ఊపిరితిత్తుల పనితీరు పరీక్ష (పల్మనరీ ఫంక్షన్ టెస్ట్), కాలేయ సంబంధిత పరీక్షలు, మామోగ్రఫీ (రొమ్ములకు సంబంధించిన ఎక్స్–రే), బిఎండి (ఎముకల సాంద్రత పరీక్ష), కంటి చూపు పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని కిమ్స్ ఐకాన్ మెనజింగ్ డైరెక్టర్ డా. పి సతీష్ కుమార్ ప్రారంభించారు. మెడికల్ డైరెక్టర్ డాక్టర్ గోపాలరాజు, అర్సీఈఓ డాక్టర్ నగేష్, కొణతాల జగన్నాధరావు నాయుడు, కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కొణతాల ప్రసాద్, కొణతాల మురళీ కృష్ణ, కొణతాల ఇందిర, కొణతాల మహాలక్ష్మి నాయుడు, కేవన్వీ సత్యనారాయణ, పీవీ రమణ, దాడి కృష్ణ, సూరిశెట్టి నర్సింగరావు, కొణతాల జయకుమార్, గండేపల్లి మురళీ, పీలా శ్యాం, డా. కొణతాల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష ప్రమిదల దీపారాధన: పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులు





**నర్సీపట్నం, జనవరి 29, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో భీష్మ ఏకాదశి వేడుకలు, 24వ లక్ష ప్రమిదల దీపారాధన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి పద్మావతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గురువారం తెల్లవారుజాము నుంచే బాబా వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, ప్రత్యేక హారతులు నిర్వహించారు. మధ్యాహ్నం వేలాది మంది భక్తులకు భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. సాయంత్రం స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో లక్ష ప్రమిదల దీపారాధన కార్యక్రమం కనువిందుగా సాగింది. స్పీకర్ సతీమణి పద్మావతి గారు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ దీపోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, గత 24 ఏళ్లుగా ఆలయ కమిటీ సభ్యులు, దాతల సహకారంతో ఈ కార్యక్రమం ఎంతో క్రమశిక్షణతో జరగడం అభినందనీయమన్నారు. భక్తులందరికీ ఆ సాయిబాబా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. “30 ఏళ్ల క్రితం ఈ ఆలయానికి శంకుస్థాపన జరిగింది. అప్పటి నుండి నేటి వరకు భక్తుల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతున్నారు.” అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని స్టేడియం అంతటా దీపాలు వెలిగించడంతో పరిసర ప్రాంతాలన్నీ ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయాయి. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఈ వేడుకను విజయవంతం చేశారు.

## గురుకులంలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..



**నరసన్నపేట, జనవరి 29, మేజర్‌న్యూస్:** తామరపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు సంస్థ ఒక ప్రకటన విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ ఆర్ వి కృష్ణతార తెలియజేశారు. ఆన్లైన్ ద్వారా వంద రూపాయలు ఫీజు చెల్లించి, ఫిబ్రవరి 19వ తేదీలోగా దరఖాస్తులను చేసుకోవాలన్నారు. మార్చ్ 5వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని, ప్రవేశ పరీక్ష మార్కులు ఆధారంగా మొదటి సంవత్సర ప్రవేశాలు కల్పిస్తామని ఆమె తెలియజేశారు. వివరాలకు 9491936115, 9704550010. సంప్రదించాలన్నారు.

# డయల్ 112 తక్షణ స్పందనతో కాపాడబడిన మహిళ ప్రాణం




**పోలాకి, జనవరి 29, మేజర్‌న్యూస్:** డయల్ 112 కాల్‌కు జిల్లా పోలీసులు తక్షణ స్పందన చూపి ఓ మహిళ ప్రాణాన్ని కాపాడిన ఘటన జిల్లాలో ప్రశంసలు పొందుతోంది.పూర్తి వివరాల్లోకి వెళితే. శ్రీకాకుళం జిల్లా, పోలాకి మండలానికి చెందిన ఒక మహిళ గురువారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంటానని తన కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేసింది. ఈ సమాచారంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెంటనే అత్యవసర సేవల నంబర్ 112 కు కాల్ చేసి సమాచారం అందించారు. 112 కంట్రోల్ రూమ్ సిబ్బంది వెంటనే పోలాకి పోలీసులకు సమాచారం అందించగా, పోలాకి ఎస్ఐ రంజిత్ కుమార్ తక్షణమే స్పందించి సాంకేతిక సమాచారం ఆధారంగా సదరు మహిళ ఉన్న ప్రాంతాన్ని గుర్తించారు. ఆమె ఆముదాలవలస పరిసర ప్రాంతంలో ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, వెంటనే ఈ సమాచారం ఆముదాలవలస లోకల్ పోలీసులకు మరియు జీఆర్‌పి పోలీసులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వేగంగా సంఘటనా స్థలానికి చేరుకొని సదరు మహిళను సురక్షితంగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెకు అవసరమైన కౌన్సిలింగ్ అందించి కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించడం జరిగింది. ప్రాథమిక విచారణలో సదరు మహిళ మానసిక అస్వస్థత కారణంగా ఈ విధంగా వ్యవహరించినట్లు తెలిసింది. 112 సిబ్బంది, పోలాకి పోలీసులు, ఆముదాలవలస లోకల్ పోలీసులు మరియు జీఆర్‌పి పోలీసుల సమన్వయంతో సమయస్ఫూర్తిగా చేపట్టిన చర్యల వల్ల ఒక అమూల్యమైన ప్రాణం కాపాడబడిందని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఐపీఎస్ పేర్కొంటూ సంబంధిత పోలీసు సిబ్బందిని అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఆలస్యం చేయకుండా వెంటనే 112కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ కోరారు.

## ఉగాది నాటికి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలి

**– జిల్లా హౌసింగ్ పిడి రమాకాంత రావు**



**పలాస, జనవరి 29, మేజర్‌న్యూస్:** ఉగాది నాటికి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా హౌసింగ్ పిడి రమాకాంత రావు అన్నారు.పలాస మండల పరిషత్,మున్సిపల్ కార్యాలయాలను సందర్శించి అనంతరం పలాస మండలం రామకృష్ణాపురం లే అవుట్ ను గురువారం ఆయన హౌసింగ్ అధికారులతో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన 2019 నుంచి 2024 మధ్యలో వివిధ దశల్లో ఆగిపోయిన ఇళ్ళ నిర్మాణాలు ఉగాది నాటికి పూర్తి చేయాలన్నారు.ప్రభుత్వం అందించిన అదనపు సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆయనతో పాటు ఇఇ నర్సింగరావు,డిఇ సత్యజీ,ఎఇ చంద్రకుమార్,మణికంత తదితరులు పాల్గొన్నారు.

# అరకు ఉత్సవం – పర్యాటక రంగంలో సరికొత్త శకం

**– పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట**

**: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**




**అరకులోయ, జనవరి 29, మేజర్‌న్యూస్:** ప్రకృతి రమణీయతకు నిలయమైన అంద చందాల అరకులోయలో 'అరకు ఉత్సవం' అత్యంత వైభవంగా గురువారం ఆరంభం కావడం గర్వకారణమని,పర్యాటక రంగమే ఈ ప్రాంత ఆర్థిక ప్రగతికి ప్రధాన చోదక శక్తి అని ప్రభుత్వం భావిస్తున్నట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తెలిపారు.అరకు ఉత్సవం ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గతంలో అరకు ఉత్సవాలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించేవారని,మధ్యలో కొంత విరామం వచ్చినప్పటికీ, గత రెండేళ్లుగా మళ్ళీ విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ ఏడాది జనవరి 29వ తేదీ నుంచి వచ్చే నెల 1వ తేదీ ఆదివారం వరకు వరుసగా నాలుగు రోజుల పాటు ఈ ఉత్సవాలు కొనసాగుతాయని ఆయన వెల్లడించారు.గత పదేళ్లలో అరకు పర్యటించే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని,ఒకప్పుడు 20,25 లక్షలుగా ఉన్న పర్యాటకుల సంఖ్య ప్రస్తుతం 72 లక్షలకు చేరుకోవడం గర్వకారణమన్నారు. పర్యాటకుల కోసం సుమారు 150 హోటళ్లు,రిసార్టులలో మూడు వేలకు పైగా గదులను అందుబాటులోకి తెచ్చామని, కేవలం స్థానికులే కాకుండా అంతర్జాతీయ పర్యాటకులు కూడా అరకును సందర్శించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.అరకు పరిసర ప్రాంతాల్లో 21 ప్రధాన పర్యాటక కేంద్రాలు ఉన్నాయని,ఐటిడిఏ,స్థానిక పంచాయతీలు,అటవీ, నీటిపారుదల శాఖల సమన్వయంతో పర్యాటక రంగ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.గత ఏడాదిలో సుమారు 46 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, పర్యాటకమే ఆర్థిక వ్యవస్థకు ప్రధాన వనరుగా భావిస్తూ,ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.17 పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ రూ.100 కోట్లతో రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. 680 గిరిజన కుటుంబాలకు శిక్షణ ఇచ్చి,అరకు,పాడేరు, అనంతగిరి ప్రాంతాల్లో హోమ్ స్టేలను ఏర్పాటు చేస్తున్నామని,పర్యాటకులకు రుచికరమైన గిరిజన వంటకాలను అందించడానికి 'అరకు కౌని' వంటి ప్రత్యేక డిష్‌లను సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.నాలుగు రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో ప్రతి రోజూ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈనెల 30వ తేదీ శుక్రవారం శనారీ బ్యాండ్ ప్రదర్శన. 31వ తేదీ శనివారం ప్రముఖ గాయని సునీత సంగీత విభావరీ, వచ్చేనెల 1వ తేదీ ఆదివారం రామ్ మిరియాల సంగీత కచేరీలు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో 'ట్రైబల్ ఫ్యాషన్ షో', వీటితో పాటు సైక్లింగ్ మెరథాన్ వంటి వినోద కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు కలెక్టర్ వివరించారు.ఈ మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రజలతో పాటు పర్యాటకులందరూ ఈ ఉత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గిరిజన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, స్థానిక జిసిసి చైర్మన్ కిడారి కిరణ్ కుమార్,ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్ను దొర, ఏపీ స్టేట్ ఫోక్ ఆర్ట్ అండ్ క్రియేటివిటీ అకాడమీ చైర్మన్ వంపురి. గంగయ్య,స్థానిక సర్పంచ్ పెట్టెలి.దాస్బాబు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మోసయ్యపేట, కొత్తూరులో ఘనంగా మరిడిమాంబ పండగ మహోత్సవం



**అచ్యుతాపురం, జనవరి 29, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలంలోని మోసయ్యపేట, కొత్తూరు, వెదురువాడ రామన్నపాలెం గ్రామలలో వెలసిన శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగ మహోత్సవం గురువారం వేకుబుజామ్ నిండే భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. తెల్లవారుజామున నుంచే మోసయ్యపేట, కొత్తూరు రామన్నపాలెం గ్రామాలకు చెందిన మహిళలు ప్రత్యేకంగా కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. పండగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనంతో పులకించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి, రామన్నపాలెం గ్రామ సర్పంచ్ డ్రీమ్స్ నాయుడు, ధర్మిరెడ్డి నాయుడుబాబు, టీడీపీ సీనియర్ నాయకులు పుర్రే శ్రీనివాసరావు, లాలం రాము, దేవుడు, రేఖ అప్పలరాజు, ధర్మిరెడ్డి శీను, పరువూరు కూటమి నాయకులు పాల్గని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి దీపాలంకరణ, మందు గుండు సామాన్లు, బాణాసంచా ప్రదర్శనలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తుల జయజయధ్వానాలతో మహోత్సవం ఘనంగా ముగిసింది.

## అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 29, మేజర్‌న్యూస్:** పేదల ఆరోగ్యానికి పెద్ద పీట ప్రస్తుత కూటమి ప్రభుత్వం వేస్తోందని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమర్శెట్టి రామ్కి అన్నారు .నకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంనుండి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి నియోజకవర్గ, అనకాపల్లి జీవీఎంసీ, అనకాపల్లి మండలం, సాలాపువాన పాలెం , మారేడుపూడి , గ్రామాల 02 ఇద్దరు లబ్ధిదారులకు గాను 1,12,554 రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కును జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి లబ్ధిదారు కుటుంబం ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది ఆపరేషన్లు చేయించుకోలేని నిరుపేదలకు, ఖరీదైన వైద్యం పొందలేని రోగులకు కొండంత అండగా, అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకోవడం కోసమే సీఎం సహాయ నిధి అని అన్నారు. ఈ 18 నెలలకాలంలో అనకాపల్లి నియోజకవర్గంలో వందల మందికి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ సహాయం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాంకీ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పరవాడ మండలం తానంలో పశు ఆరోగ్య శిబిరం

**– ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ చేపట్టిన పశు ఆరోగ్య శిబిరం**



**పరవాడ, జనవరి 29, మేజర్‌న్యూస్:** మండలం లో గల లంకెలపాలెం పశువైద్య శాల పరిధిలోని తానం గ్రామంలో లంకెలపాలెం పశువైద్యులు డా.అనూష మట్టే ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ పశు ఆరోగ్య శిబిరాన్ని పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ రామకృష్ణ కీర్తి ప్రారంభించి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తానం గ్రామ సర్పంచ్ కన్నూరు దేవీ వెంకటరమణ హాజరయ్యారు.రైతులు, పశుపోషకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ సొంత నిధులతో నెలకొల్పిన ట్రెవిస్ (పశువుల దొడ్డి) ని ఈ పశు ఆరోగ్య శిబిరం సందర్భంగా కన్నూరు వెంకటరమణ ,డా.రామకృష్ణ కీర్తి ప్రారంభించారు.ఈ శిబిరాన్ని ఉద్దేశించి కన్నూరు వెంకటరమణ మాట్లాడుతూ రైతులందరూ ఈ పశు ఆరోగ్య శిబిరాలు మరియు గర్భకోశ వ్యాధుల నివారణ శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు.ఈ పశు ఆరోగ్య శిబిరాలలో పశువులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు సకాలంలో ఎదకు రాని పశువులకు వైద్యం అందిస్తారని డా.రామకృష్ణ కీర్తి తెలిపారు.అకాల మరణంతో జరిగే ఆర్థిక నష్టాన్ని నివారించేందుకు అత్యధిక సబ్సిడీతో పశు బీమా పథకాన్ని అమలు చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది అని డా.రామకృష్ణ కీర్తి పశు పోషకులకు ఈ పథకం గురించి సంపూర్ణంగా వివరించారు.ఈనెల 19వ తేదీ నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి తద్వారా పశువులకు ఉచిత వైద్యసేవలు అందించ నున్నారని లేగదూడలకు,గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు ఇస్తారని, అలాగే ఇతర అనారోగ్య సమస్యలకు ఈ శిబిరాలలో వైద్యం అందిస్తారని పాడిరైతులను ఉద్దేశిస్తూ చెప్పారు.లేగ దూడలు,గొర్రెలు,మేకలు, కోళ్లలో పరాన్నజీవుల నియంత్రణకు నట్టల నివారణ మందులు, అంటువ్యాధుల నుండి రక్షణకు వ్యాధి నిరోధక టీకాలు,సకాలంలో ఎదకు రాని పశువులకు మరియు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు,గర్భ ధారణ, పాల ఉత్పత్తి, పోషణ, పశువుల సంరక్షణ, పోషకాహారంపైఅవగాహనకల్పించారు.తద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి పాల దిగుబడి, ఎదుగుదల ఉత్పాదకత పెరగనున్నాయి అని డా.రామకృష్ణ కీర్తి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరవాడ పశు సంవర్ధకశాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ రామకృష్ణ కీర్తి కోరారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు అదే సమయంలో పశు బీమా పథకంలో నమోదు చేసుకోవచ్చన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డులు ద్వారా లక్షా అరవై వేల రూపాయలను ఎటువంటి హామీ లేకుండా బ్యాంకుల ద్వారా రుణం పొందవచ్చని డా.రామకృష్ణ కీర్తి తెలిపారు.కాలానుగుణంగా పాడి పశువులలో వచ్చే వ్యాధులు మరియు గర్భకోశ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు,సకాలం లో పశువులలోఎద గుర్తించుట, చూలు కట్టు విధానం గురించి లంకెలపాలెం పశువైద్యురాలు డా.అనూష మట్టే రైతులకు వివరించారు.ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో 21 పశువులకు వైద్యం అందించారు.14 పాడి పశువులకు చూడి నిర్ధారణ తనిఖీలు,గర్భకోశ వ్యాధులకు వైద్యం మరియు 40 లేగదూడలకు,గొర్రెలు,మేకలు, పశువులకు నట్టల నివారణ మందులు తాగించారు.ఈ శిబిరంలో సుమారు 168 పాడి పశువులకు వైద్య సేవలు అందించారు.రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా ఉత్తమ పశు సంవర్ధక శాఖ సహాయకుడు అవార్డును పొందిన లక్ష్మణ్ ను కన్నూరు వెంకటరమణ ,డా. రామకృష్ణ కీర్తి మరియు పాడి రైతులు అభినందించారు.తానం మరియు పరవాడ మండలం కు ఎక్కువగా పశు దాణా,పశు బీమా వచ్చేలా చూడాలని పెందుర్తి శాసన సభ్యుల వారిని కోరాలని డా.రామకృష్ణ కీర్తి వెంకట రమణ ని కోరారు.పశువులు సకాలంలో ఎదకు రావడానికి మందులు,ఖనిజ మిశ్రమం ప్యాకెట్లు పాడి రైతులకు అందజేసారు.ఈ శిబిరంలో డా. అనూష మట్టే మరియు పశు సంచార వైద్యురాలు డా. ఖనీరున్నీసా గర్భకోశ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాడి రైతులు, 1962 పశు సంచార వాహనం(అంబులెన్స్) సిబ్బంది నందిని,దివ్య కిరణ్,పశు సంవర్ధక శాఖ సహాయకులు లక్ష్మణ్, భాస్కర్,ట్రైనీ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓలు...





**నరసన్నపేట, జనవరి 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం జోగంపేట, పెద్దపేట, విడి కాలనీ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు పేడాడ దాలినాయుడు గురువారం తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాల రికార్డులను, విద్యార్థుల నోట్స్ లను పరిశీలించి ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు అందించారు. మెరుగైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులు ఆదేశించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా భీష్మ ఏకాదశి పూజలు



**ఆమదాలవలస, జనవరి 29, మేజర్‌న్యూస్:** భీష్మ ఏకాదశి పర్వదిన సందర్భంగా గురువారం ఆమదాలవలస పట్టణంలో ప్రసిద్ధిగాంచిన లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. వేకువజాము నుండే స్వామివారికి పూజలు నిర్వహించారు. లక్ష్మీ నారాయణ స్వామివారి మూల విరాట్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా తులసి దళార్చన కుంకుమ పూజలు నిర్వహించారు. విష్ణు సహస్రనామ స్తోత్రాలు అష్టోత్తరాలు నామ కార్యక్రమాన్ని సంస్కార్ వికాస్ సభ్యులు నిర్వహించారు. హైదరాబాద్ ముచ్చింతల్లో శ్రీ స్వామి వారి ఆశ్రమం వద్ద జరుగు పూజా కార్యక్రమాలకు త్రిదండి చిన్న జీయర్ స్వామివారి ఆశ్రమం తరపున వెంకటాచార్యులు ఆహ్వానం పలుకుతూ వరవరమిని లేక అందించారు. ఈ కార్యక్రమంలో సంస్కార్ వికాస్ సభ్యులు చక్రవర్తి స్వామి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్మెడ్ ఫోర్సెస్ వెటర్నర్ డే...



**శ్రీకాకుళం, జనవరి 29, మేజర్‌న్యూస్:** 29వ తేదీన ఆర్మేడ్ ఫోర్సెస్ వెటర్న్స్ డే ల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో సంచాలకులు, సైనిక సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు జరుపుకోవడం జరిగింది. ఫీల్డ్ మార్షల్ కరియప్ప సేవలకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం జనవరి 14వ తేదీన వెటర్న్స్ డే జరుపుకుంటున్నాము. ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా 70 సంవత్సరాలు పైబడిన మాజీ సైనికులను 35 మందిని మెమెంటో, సాలువతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమం జిల్లా సైనిక సంక్షేమ అధికారిని శైలజ ఆధ్వర్యంలో త్రివిధ దళాల ఆఫీసర్స్ తో జరపబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం సిబ్బంది, గ్రూప్ కెప్టెన్ ఈశ్వరరావు, కల్నల్ రాజు, కల్నల్ చంద్రశేఖర్, సీనియర్ వెటర్న్ సార్జంట్ ఎస్ఎస్ఎల్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మొక్కలతోనే...

**– డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి. లత..**



**నరసన్నపేట, జనవరి 29 , మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం 100 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ పెద్దాడ లత ఆధ్వర్యంలో విద్యార్థులు అధ్యాపకులు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు, మానవేతర జీవరాశుల మనుగడకు, ఆవాసాలకు, వాతావరణ సమతుల్యతకు మొక్కలు అవసరమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రిన్సిపల్ అన్నారు. ప్రతి పౌరుడు మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# శాలిహుండంలో చక్రతీర్థ స్నానాలు పటిష్ట భద్రత నడుమ ప్రశాంతంగా నిర్వహణ



**శ్రీకాకుళం, జనవరి 29, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా, గార మండలం, శాలిహుండం గ్రామంలో గురువారం ఉదయం శ్రీ కాళీయ మర్దన వేణుగోపాలస్వామి వారి చక్రతీర్థ స్నానాలు అధిక సంఖ్యలో భక్తుల సందర్శనల మధ్య భక్తిశ్రద్ధలతో జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టిన పటిష్ట భద్రత నడుమ ప్రశాంతంగా ,ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వంశధార నదీ తీరంలో జరిగిన చక్రతీర్థ స్నానాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, శాంతిభద్రతలు సక్రమంగా ఉండేలా జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాలు, సూచనలు మేరకు శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ శ్రీ వివేకా ఆనంద్ పర్యవేక్షణలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది. ఆలయం నుంచి మార్గమధ్యలో,నదీ తీర ప్రాంతంలో ప్రత్యేక బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, పటిష్ట బారికేడ్లను ఏర్పాటు,జనసందోహ నియంత్రణ చర్యలు చేపట్టడం జరిగింది.కొండపైన ఉన్న స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు క్రమబద్ధంగా క్యూలైన్ల ద్వారా దర్శనం చేసుకునేలా పోలీసు సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. భక్తులకు అవసరమైన మార్గనిర్దేశం, సహాయక చర్యలు అందిస్తూ పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించారు. పటిష్ట భద్రతా చర్యల ఫలితంగా వంశధార నదీ తీరంలో జరిగిన చక్రతీర్థ స్నానాలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా పోలీసు శాఖ సమన్వయం, సమర్థవంతమైన బందోబస్తు ఏర్పాట్లకు భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# దర్శించుకున్న జూనియర్ సివిల్ జడ్జి వాణి



**కోటబొమ్మాళి, జనవరి 29, మేజర్‌న్యూస్:** స్థానిక కొత్తమ్మతల్లి అమ్మవారిని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాసంఘం అధ్యక్షురాలు (ఎఫవీసీ) ఎస్. వాణి గురువారం దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాకృష్ణ, వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మంచాల వెంకటరావు, దేవాది లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీ సాంకేతిక నిపుణులకు కార్మిక హక్కులు కల్పించాలి

## ● ఫిబ్రవరి 1 న విజయవాడలో బహిరంగ సభ

## ● ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు వినతి



**విశాఖపట్నం, జనవరి 29, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏసీ సాంకేతిక నిపుణులకు కార్మికహక్కులు కల్పించాలి, వారి సమస్యలు పరిష్కారించాలని విశాఖ రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వంగా ప్రసాద్ ఎమ్మెల్యే శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు గారిని కోరారు. ఈ మేరకు అసోసియేషన్ తరుపున గురువారం టీడీపీ కార్యాలయంలో వినతి పత్రం ఎమ్మెల్యే కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విశాఖ లో ఏసీ (ఎయిర్ కండిషనర్) కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏసీ పనుల్లో ఉన్న కార్మికులకు సరైన భద్రతా చర్యలు లేకపోవడం, ప్రమాదాల సమయంలో బీమా సదుపాయం లేకపోవడం, ఉద్యోగ భద్రత, ఆరోగ్య పరిరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. అలానే ఏసీ కార్మికుల సమసులను ప్రభుత్వ దృష్టి కి తీసుకువచ్చేలా ఫిబ్రవరి 1 న విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆత్మ గౌరవ సభ పేరిట నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ గోడ పత్రిక ను ఎమ్మెల్యే శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు చేతుల మీదుగా విడుదల చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ ఏసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీ కార్మిక సంఘ నాయకులు నాగేశ్వరరావు, వినయ్, బాబు, రవి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# గీతంలో దేశం గర్వించతగ్గ శాస్త్ర పరిశోధనలు

## స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ అనంత రామకృష్ణ



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 29, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శాస్త్ర పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పరిశోధకుల కోసం దాదాపు వంద కోట్ల రూపాయల వ్యయంతో మూర్తి ప్రయోగశాలలను నెలకొల్పిందని గీతం స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంత రామకృష్ణ తెలిపారు. స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం నిర్వహిస్తున్న ప్రయాస్ -2026 కార్యక్రమాన్ని ఆయన గురువారం ఆయన ప్రారంభించారు. మూర్తి ప్రయోగశాలల ద్వారా దేశం గర్విచతగ్గ పరిశోధనలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఎనఎమఆర్ స్పెక్ట్రోస్కోప్ ద్వారా వివిధ పరిశోధన ప్రాజక్టులను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్. వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రముఖ ఔషధ పరిశ్రమలు తమ విభాగంతో సంయుక్తంగా శిక్షణా, పరిశోధన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. భారత శాస్త్ర సాంకేతిక విభాగంతో పాటు వివిధ కేంద్ర పరిశోధన సంస్థల సహకారంతో రూ. 2.5 కోట్ల విలువైన పరిశోధన ప్రాజక్టులు ప్రస్తుతం తమ నిర్వహణలో ఉన్నాయన్నారు. స్థానిక పరిశ్రమలకు కన్సల్టెన్సి సహకారం అందిచడానికి తాము సిద్దంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఐఐటి హైదరాబాద్ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ జి. సత్యనారాయణ "నిర్మాణ విశ్లేషణ దిశగా ఎనఎమఆర్ స్పెక్ట్రోస్కోప" అనే అంశంపై ప్రసంగించారు. ఎనఎమఆర్ స్పెక్ట్రోస్కోప్ మూలసిద్దాంతాలు, అనువర్తనాలు మరియు నిర్మాణ విశ్లేషణలో దాని ప్రాముఖ్యతను విపులంగా తెలియజేశారు. అలాగే ఎనఎమఆర్ సాంకేతికతల పరిణామం అణు నిర్మాణాలను ఖచ్చితంగా నిర్ధారించడంలో వాటి కీలక పాత్రపై లోతైన అవగాహన కల్పించారు. విద్యార్థులు మరియు పరిశోధకులకు క్విజ్ పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ కె.బాలకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై గీతంలో ముందస్తు చర్చ



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 29, మేజర్‌న్యూస్:** కేంద్ర బడ్జెట్‌పై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో "షేపింగ్ ది ఫ్యూచర్ ప్రీ బడ్జెట్ ఫోరం- పాలసీ ఫైనాన్స్ అండ్ గ్రోత" అనే అంశంపై ముందస్తు చర్చా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్లు, ఆర్థికవేత్తలు పాల్గొని వృద్ధి, సుస్థిర అభివృద్ధి పై చర్చలు జరిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు మాట్లాడుతూ వేగంగా మారుతున్న దేశీయ అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో వృద్ధి లక్ష్యాలు మరియు ఆర్థిక క్రమశిక్షణ మధ్య సమతుల్యత సాధించడం విధాన నిర్ణయాలకు సవాలుగా మారిందని పేర్కొన్నారు. ఉపాధి కల్పన మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ మార్పు, గ్రీన్ గ్రోత్, ఎంఎసఎంఈల మద్దతు వంటి అంశాలు కేంద్ర బడ్జెట్‌లో కీలకమని చెప్పారు. స్టీల్ సిటీ సెక్యూరిటీస్ ఎండీ మరియు సిఇఓ సతీష్ కుమార్ ఆర్య రాబోయే కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక వృద్ధి, స్థిరత్వం, సామాజిక సంక్షేమం, ఉపాధి కల్పన మరియు ఆర్థిక క్రమశిక్షణ ప్రధాన అంశాలుగా ఉండాలని తెలిపారు. స్టార్టప్‌లు, ఎంఎస్ ఎంఈలు, స్కిల్ ఇండియా కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్‌లు మరియు వాణిజ్య రంగానికి గణనీయమైన కేటాయింపులు ఉండవచ్చునని పేర్కొంటూ క్యాపిటల్ మార్కెట్ల బలోపేతం పెట్టుబడిదారుల విశ్వాసం దేశ ఆర్థిక స్థైర్యానికి కీలకమని అన్నారు. ఎలైట్ లాజిక్స్ వ్యవస్థాపకుడు సిఇఓ ఎ.రవిశంకర్ దేశ ఆర్థిక వృద్ధి కీలకమైన లాజిస్టిక్స్ మరియు డిజిటల్ మౌలిక వసతుల బలోపేతంలో కేంద్ర బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సాంకేతిక స్వీకరణ, సరఫరా గొలుసు సామర్థ్యం, వ్యాపారం చేయడంలో సులభత పెంపుకు విధాన మద్దతు కొనసాగాలని, వినూత్నను వేగవంతం చేసే సమగ్ర మరియు సుస్థిర వృ ద్దిని ప్రోత్సహించే బడ్జెట్‌పై అశాభావం వ్యక్తం చేశారు. గీతం అంతర్జాతీయ వాణిజ్య విద్యా నిపుణురాలు డాక్టర్ రాధా రఘురామ పాత్రుని మాట్లాడతూ ప్రపంచ వాణిజ్య పోటీ సామర్థ్యాన్ని పెంచే దిశగా కేంద్ర బడ్జెట్ ఉండవచ్చునని భావిస్తున్నట్లు తెలిపారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, సరిహద్దు వాణిజ్య ప్రణాళికలు బడ్జెట్‌లో ప్రకటించే అవకాశం ఉందన్నారు. ఆర్థిక శాస్త్ర నిపుణుడు డాక్టర్ సిద్దార్థ రాజేంద్రన్ మాట్లాడుతూ పారదర్శకమైన, బాధ్యతాయుతమైన ఆర్థిక వ్యవస్థ, దీర్ఘకాలిక ప్రగతికి అవసరమన్నారు. పెట్టుబడిదారుల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు కేపిటల్ మార్కెట్‌లను బలోపేతం చేసే విధంగా బడ్జెట్ ఉండగలదన్న ఆశా భావం వ్యక్తం చేశారు. ప్రముఖ ఛార్టడ్ అకౌంటెంట్ బి.వినయ్‌గాంధీ మాట్లాడుతూ నైపుణ్యాభివృ ద్ధి, విద్యారంగంపై బడ్జెట్ దృష్టి సారించాలన్నారు. విద్యారుణాలకు పన్నురాయితీలు, వృత్తి విద్యలకు మద్దతు ద్వారా విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. అసుర్జన్ ఫార్మా ఆర్థిక నిపుణుడు ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ సెమీకండక్టర్ తయారీ, స్టార్టప్‌లకు ప్రోత్సాహం, డేటా సెంటర్లకు మౌలిక వసతుల కల్పన పై బడ్జెట్‌లో దృష్టి సారించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# లేగ దూడల సంరక్షణలో

## ప్రత్యేక జాగ్రత్తలు అవసరం



**శృంగవరపు కోట, జనవరి 29, మేజర్‌న్యూస్:** లేగ దూడల సంరక్షణలో ప్రత్యేక జాగ్రత్తలు అవసరమని జిల్లా పశువర్ధక శాఖ ఈ ఓ డి ఎల్ డి ఏ డాక్టర్ రాధాకృష్ణ తెలిపారు.పశు వైద్య శిబిరాలలో భాగంగా మండలంలోని కృష్ణ పురం గ్రామంలో గురువారం ఆడ లేగ దూడల ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన లేగ దూడలకు చిన్నవయసులో తీసుకోవలసిన జాగ్రత్తలు, సకాలంలో నట్టల మందు వేయుట మరియు టీకాలు వేయుట గూర్చి రైతులకు తెలియపరిచారు. అనంతరం పశువర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ చలపతిరావు ఆడ దూడల ఉత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శనలో గెలుపొందిన రైతులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం బస్సు వైద్యులు డాక్టర్ రామ్ కుమార్, గ్రా సర్పంచ్ యామిని దేవి, విశాఖ డైరీ వేతన కార్యదర్శి శ్రీనివాసరావు మరియు గోపాలమిత్రులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ వి ప్రసాద్ లో జాతీయ అంతర్జాతీయ నిపుణుల అవగాహన సదస్సు



**ఆరిలోవ, జనవరి 29, మేజర్‌న్యూస్:** ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య శాల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాలలో పటిష్టమైన నెట్ వర్క్ కలిగిన పేరొందిన నేత్ర వైద్యశాల. నేత్ర సంరక్షణ పట్ల నిరంతర కృషి చేస్తూ నేత్ర సేవలకు అంకితమైన సంస్థ ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య శాల కంటి ట్రామా పైన అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని రెండు రోజుల కార్యశాల నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సుమారు 30 మంది రెసిడెంట్స్, ప్రాక్టీషనర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జాతీయ అంతర్జాతీయ నిపుణులను ఒకచోటకు చేర్చింది. ఈ కార్యశాల లో దేశవ్యాప్తంగా 19 మంది జాతీయ బోధకులు మరియు ముగ్గురు విదేశాల నుండి 3 అధ్యాపకులు (ప్రొఫెసర్ ఆర్నే వీస్టెంజ్,హాలే విశ్వవిద్యాలయం-జర్మనీ, డాక్టర్ రూపేష్ అగర్వాల్, నేషనల్ హెల్త్‌కేర్ గ్రూప్ ఐ ఇన్‌స్టిట్యూట్, సింగపూర్, డాక్టర్ ఫాసికా ఎ వోరెటా, విల్మర్ ఐ ఇన్‌స్టిట్యూట్ పాల్గొని ఆచరణాత్మకమైన నైపుణ్యతలలో విశిష్ట నైపుణ్యతను వివరించారు. ఈ సందర్భంగా జిఎంఆర్ వరలక్ష్మి క్యాంపస్- విశాఖపట్నం కన్సల్టెంట్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ జషన్‌దీప్ సింగ్ మాట్లాడుతూ కంటి ట్రామా కేర్‌లో ప్రపంచ సహకారాన్ని ఈ కార్యశాల ప్రతిబింబిస్తున్నాది. ఆచరణాత్మక వెట్ ల్యాబ్ సెషన్‌లు యువ నేత్ర వైద్య నిపుణులను సంక్లిష్ట కేసులను విశ్వసనీయతతో నిర్వహించుటకు, అత్యవసర ప్రతిస్పందనలతో అనేకమంది రోగుల దృష్టిని కాపాడటానికి ఆచరణాత్మక నైపుణ్యాతల పట్ల మంచి అవగాహన కలిగించిందని పేర్కొన్నారు.

# ఆనందపురం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా డబ్బీర్ విజయ్ కుమార్



**ఆనందపురం, జనవరి 29, మేజర్‌న్యూస్:** ఆనందపురం జర్నలిస్టుల అందరూ ఒక తాటిపై వచ్చి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వేములవలస శుభశ్రీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో వివిధ పదవులకు జర్నలిస్టులను ఎంపిక చేశారు. అధ్యక్షులుగా డబ్బీరు విజయ్ కుమార్ (ఆంధ్రప్రభ), గౌరవ అధ్యక్షులుగా మహంతి శివాజీ (వార్త), క్రమశిక్షణ కమిటీ కన్వీనర్‌గా రెడ్డి విజయ లక్ష్మయ్య (ఆంధ్రజ్యోతి), గౌరవ సలహాదారుగా గండేటి రవికిషోర్ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా దొంతల చిన్న శ్రీను (ప్రజాశక్తి), కోశాధికారిగా రౌతు నాగరాజు (విశాలాంధ్ర) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎరుకొండ అప్పలరాజు (సూర్య) బంటుపల్లి జగన్ (ఆంధ్ర పదం), లను నియమించారు.ఆర్గనైజింగ్ సెక్రటరీగా చందక శంకర్ (లీడర్), కార్యదర్శిగా దళాయి శివ (ఓఎస్‌జి న్యూస్), సహాయ కార్యదర్శిగా గురువులు నూతన కార్యవర్గం జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు

# వి బి జి రామ్ జి ఉపాధి హామీ కేంద్రం పథకాలపై అవగాహన

**పద్మనాభం, జనవరి 29, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉపాధి హామీ పథకం కూలీలకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక శుభవార్త ప్రకటన చేసినట్లు బిజెపి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు హంస మహేష్ తెలిపారు. మండలంలో ఇసుకల పాలెం,పద్మనాభం పలు ప్రాంతాల్లో వ్యవసాయ రైతు కూలీలతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది గ్రామీణ ప్రాంతాల్లో కూలీలు జీవనాధారంగా నిలుస్తున్న విబిజి రాంజీ పథకం ద్వారా రైతులకు భరోసాగా పథకాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుందని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ఇప్పటివరకు 100 రోజులు ఉన్న పని దినాలను 125 రోజులు వరకు పని దినాలు పెంచుతూ నిర్ణయం తీసుకుందని అదేవిధంగా కూలీల వేతనం కూడా పెంచిందని అన్నారు.రైతులందరూ మాట్లాడుతూ పద్మనాభం మండల పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు,యూరియా కొరత ఎక్కువగా ఉందని విశాఖపట్నం బిజెపి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు హంస మహేష్ కి చెప్పడం జరిగింది.రబీ కాలంలోనే పంటలకు ఎరువులు కొరత లేకుండా చూడాలని అగ్రికల్చర్ ఆఫీసర్ ఎన్ వి సింహాచలంకి హంస మహేష్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



# ఘనంగా 9వ జైళ్ల శాఖ జాతీయ సదస్సు

**– ముఖ్యఅతిథిగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత**

**ఆరిలోవ, జనవరి 28, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలోని రుషికొండ బీచ్ సమీపంలో గల సాయి ప్రియా రిసార్ట్స్‌లో ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ నేషనల్ కాన్ఫరెన్స్‌కు రాష్ట్ర హోం మంత్రి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో కలిసి ఏపీ జైళ్ల శాఖ నూతన వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఖైదీలు తయారు చేసిన వస్తువుల స్టాల్స్‌ను పరిశీలించి అభినందనలు తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో జైళ్ల ఆధునీకరణ, ఖైదీల్లో సానుకూల పరివర్తన తీసుకురావడానికి చేపట్టాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. జైళ్లను కేవలం శిక్షా కేంద్రాలుగా కాకుండా, సమాజానికి నైతిక విలువలు గల వ్యక్తులను తీర్చిదిద్దే సంస్కరణా కేంద్రాలుగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ పోలీస్, జైళ్ల శాఖల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో క్రిమినల్ లా సంస్కరణలు చేపట్టి, భారతీయ నాగరిక సురక్షా సంహిత ప్రవేశపెట్టడం చారిత్రాత్మక అడుగుగా అభివర్ణించారు.ప్రతి జైలులో సీసీ కెమెరాల ఏర్పాటు పూర్తిచేసినట్లు వెల్లడించిన మంత్రి, రాజధాని అమరావతిలో నూతన కేంద్ర కారాగారం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కారాగారాల డైరెక్టర్ జనరల్, అదనపు డైరెక్టర్ జనరల్ కూడా ప్రసంగించారు. అనంతరం రీసెర్చ్, కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ ఇన్స్పెక్టర్ జనరల్ కృతజ్ఞతా తీర్మానం. ప్రవేశపెట్టగా, జాతీయ గీతంతో సదస్సు ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ జాతీయ సదస్సు, ఆలోచనల మార్పిడి, విధాన చర్చలు, భారతదేశ కారాగార మరియు కరెక్షనల్ వ్యవస్థలను బలోపేతం చేసే భవిష్యత్తు దృష్టిగల వ్యూహాల రూపకల్పనకు బలమైన వేదికగా వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ అంజనీ కుమార్‌తో పాటు వివిధ రాష్ట్రాల జైళ్ల శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




**అందర్నీ ఆకట్టుకున్న ఖైదీలు తయారు చేసిన ఉత్పత్తులు..**

జైలు సదస్సు లో ప్రదర్శనలో పెట్టిన రాష్ట్రంలో వివిధ కారాగారాల్లో ఖైదీలు తయారు చేసిన ఉత్పత్తులు విశేషంగా ఆకట్టుకున్నాయి. మార్కెట్ ధర తో పోలిస్తే సుమారు 25 నుండి 50% వరకు తక్కువ ధరలో ఉత్పత్తుల ఉండవలన సదస్సు హాజరైన సభ్యులను ఆకర్షించాయి. తెలంగాణ ప్రొడక్ట్స్ సున్నిపిండి సబ్బులు, లాజిక్ సోప్, డిటర్జెంట్ పౌడర్, యాంటీ బ్యాక్టీరియల్ హ్యాండ్ వాష్, అగరబత్తీలు, వుడెన్ చార్మినార్ తమిళనాడు జైలుకు సంబంధించి చెప్పులు, షూస్, సబ్బులు, ఒరిస్సాకు సంబంధించి బిస్కెట్లు మరమరాలు వంటి తినుబండారాలు, అస్సాం కు సంబంధించి ప్లాస్టిక్ మ్యాట్, ట్రంక్ పెట్లు, ప్రదర్శనలో ఉంచారు. రాజస్థాన్ కి సంబంధించి కార్పెట్లు, హ్యాండ్ బ్యాగులు,. కర్ణాటక రాష్ట్రం జైలు కు సంబంధించి కార్పెట్లు, పూలదండలు అమ్మకానికి పెట్టారు. గుజరాత్ జైలుకు సంబంధించి నూనెతో తయారుచేసిన వివిధ తినుబండారాలు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి క్లాత్ బ్యాగ్ లు, రెడీమేడ్ షర్టు, కాటన్ క్లాత్ లు, జ్యూట్ తో చేసిన బ్యాగులు, తినుబండారాలు, డిటర్జెంట్ సబ్బులు తో పాటు ఐరన్ బీరువాలు, ఐరన్ టేబుల్ కుర్చీలు సరసమైన ధరల్లో అమ్మకాలు చేశారు.

# భీమిలి వాసి నిమ్మకాయల భాస్కర్‌కు ఎన్‌సీసీలో పదోన్నతి

**భీమిలి, జనవరి 29, మేజర్‌న్యూస్:** భీమునిపట్నానికి చెందిన నిమ్మకాయల భాస్కర్‌కు ఎన్‌సీసీలో థర్డ్ ఆఫీసర్ స్థాయి నుంచి సెకండ్ ఆఫీసర్‌గా పదోన్నతి లభించింది. బెతనీ స్కూల్‌లో అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్‌గా ఆయన విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాంక్ సెరిమనీలో కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ నిరాజ్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ స్వర్ణిమ్ ప్రభాత్ కలిసి నిమ్మకాయల భాస్కర్ భుజాలపై షోల్డర్ స్టార్స్‌ను అధికారికంగా ధరింపజేశారు. సైనిక సంప్రదాయాలకు అనుగుణంగా ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎన్‌సీసీ కేడెట్లకు క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు అలవర్చడంలో నిమ్మకాయల భాస్కర్ అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఈ పదోన్నతి లభించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా బెతనీ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ కేడెట్లు, భీమునిపట్నం ప్రజలు మరియు శ్రేయోభిలాషులు నిమ్మకాయల భాస్కర్‌కు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలు చేరుకోవాలని ఆకాంక్షించారు.



# జాతీయ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ప్రదర్శన



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 29, మేజర్‌న్యూస్:** బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి టోర్నమెంట్ 2025-26లో ప్రశంసనీయమైన పాల్గొని మొదటి స్థానం సాధించినందుకు వాల్తేయిర్ డివిజన్ రైల్వే ఉద్యోగి సి. హెచ్. వెంగళరావును వాల్తేయిర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా అభినందించారు.పురుషులు, మహిళలకు ఛాంపియన్‌షిప్ జనవరి 24 నుండి 26 వరకు తమిళనాడులోని తిరునల్వేలిలోని సెయింట్ జాన్స్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో జరిగింది. దీనిని తమిళనాడు బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నిర్వహించింది. సి. హెచ్. వెంగళరావు భారతీయ రైల్వేలకు ప్రాతినిధ్యం వహించారు. జాతీయ స్థాయిలో తన అద్భుతమైన ప్రదర్శన ద్వారా కీర్తిని తెచ్చారు. క్రీడాకారుడిని అభినందిస్తూ, ఇటువంటి విజయాలు రైల్వే ఉద్యోగుల క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ మరియు అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయని డి ఆర్ ఏం లలిత్ బోహ్రా పేర్కొన్నారు. భారత రైల్వేలు క్రీడలు ఆటలలో చురుకుగా పాల్గొనాలని ఆయన ఉద్యోగులను ప్రోత్సహించారు, భారతీయ రైల్వేలు క్రీడలలో ప్రతిభ అభివృద్ధి రాణించడానికి గట్టిగా మద్దతు ఇస్తూనే ఉన్నాయని ఆయన నొక్కి చెప్పారు.

## పోటాపోటీగా 19 వ సి ఎం ఆర్ అయిస్టా

# టెన్నిస్ టోర్నమెంట్ మ్యాచులు

**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 29, మేజర్‌న్యూస్:** 19 వ సి ఎం ఆర్ అయిస్టా టెన్నిస్ టోర్నమెంట్ మ్యాచులు పోటాపోటీగా సాగాయి 75 ప్లస్ క్యాటగిరిలో ఫైనల్స్ మ్యాచ్ ఈరోజు ఉదయం వాల్తేర్ క్లబ్ లో జరిగింది కడపకు చెందిన ఎన్ సి అశోక్ రెడ్డి 6-1, 6-3 స్కోర్ తో బెంగళూరు చెందిన విజయ్ కృష్ణ కుమార్ పై గెలుపొందారు రేపు ఉదయం నుంచి ఆఫీసర్స్ క్లబ్ లో అండర్ 12, 14 బాల బాలికల ఫైనల్స్ మ్యాచులు సీనియర్స్ అన్ని కేటగిరి ఫైనల్స్ మ్యాచులు జరుగుతాయని తదుపరి బహుమతి ప్రధాన కార్యక్రమం ఉంటుందని టోర్నమెంట్ ఆర్గనైజర్ డి ఎస్ ఎన్ రాజు తెలిపారు. కార్యక్రమంలో కే సతీష్ అయిష్ట వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్చంద్ తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన రెక్టార్



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 29, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం క్యాంపస్ లో జరుగుతున్న పీజీ సెమిస్టర్ పరీక్షా కేంద్రాలను గురువారం రెక్టార్ ఆచార్య పీ. కింగ్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జాలాది రవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్ట్స్ కళాశాల పరిధిలో సోషల్ సైన్సెస్ బిల్డింగ్, ఆర్ట్స్ కళాశాల భవనంలో వివిధ విభాగాలలో జరుగుతున్న పరీక్షలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అదేవిధంగా పరీక్షలు విభాగం డీన్ ఆచార్య బి మునిస్వామి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టీ చిట్టిబాబులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పటిష్టంగా పరీక్షలు నిర్వహణ జరగాలని విభాగాధిపతులకు సూచించారు. విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ కి పాల్పడితే నిబంధనలకు అనుగుణంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కల్లివానిపాలెం స్మశానంలో మొక్కలు నాటి

# కబ్జాచేస్తున్న ఓ ప్రైవేట్ లేఔట్



**ఆనందపురం, జనవరి 29, మేజర్‌న్యూస్:** గంభీరం గ్రామ పరిధిలోని ప్రైవేట్ లేఅవుట్‌కు చెందిన వ్యక్తి కల్లివానిపాలెం స్మశాన భూమిలో దౌర్జన్యంగా మొక్కలు నాటే ప్రయత్నం చేయడం కలకలం రేపింది. సర్వే నంబర్ 244లో ఉన్న 3 ఎకరాలు 66 సెంట్ల స్మశాన భూమిని ఆక్రమించాలన్న యత్నాన్ని గ్రామస్తులు తీవ్రంగా అడ్డుకున్నారు. స్మశానం వంటి పవిత్ర స్థలాన్ని కూడా వదలకుండా లేఅవుట్ పేరుతో ఆక్రమించాలన్న ప్రయత్నం అంగీకరించబోమని ప్రజలు స్పష్టం చేశారు. విషయం తెలుసుకున్న గంభీరం సర్పంచ్ గ్రామ పెద్దలతో పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.అధికారులు వెంటనే జోక్యం చేసుకుని స్మశాన భూమికి శాశ్వత రక్షణ కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## రామలింగేశ్వరస్వామి తీర్థ మహోత్సవంలో ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపు కోట, జనవరి 29, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపాలపల్లి గ్రామ సర్పంచ్ ఆడారి మహేష్ ఆహ్వానం మేరకు గ్రామంలో గురువారం నిర్వహించిన శ్రీ రామలింగేశ్వరస్వామి వారి తీర్థ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని శివలింగానికి పూజలు చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డోకుల అచ్చెం నాయుడు, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్,క్లస్టర్ ఇంచార్జ్ ఇందుకూరి శ్రీనివాసరాజు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ని దుర్గా నగర్ లో అన్నదానం

**– అధ్యక్షులు పి ఐ బాలరాజు**

**ఆరిలోవ, జనవరి 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13 అవార్డు పరిధిలోగల ఎర్ని దుర్గా నగర్ సెక్టార్- 4 రామాలయంలో నారాయణసేవ ను ప్రతి గురువారం గ్రామ అధ్యక్షులు పి ఐ బాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. అన్నదాతలు కీర్తిశేషులు పొన్నగంటి మహాలక్ష్మి సుజాత జన్మదినం జ్ఞాపకార్థం సందర్భంగా కుటుంబ సభ్యులు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ పి ఐ బాలరాజు మాట్లాడుతూ భక్తులు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం ని కలిసిన వాసుపల్లి కుటుంబ సభ్యులు

- **తమ రెండో కుమారుడు వివాహానికి హాజరుకావాలని జగన్ కు పెల్లి కార్డు అందచేత**
- **వివాహానికి తప్పకుండా హాజరవుతానని జగన్ హామీ**

**అక్కయ్యపాలెం, జనవరి 29, మేజర్‌న్యూస్:** విశాఖ దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కుటుంబ సభ్యులు గురువారం తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ రెండవ కుమారుడు గోవింద సాకేత్ వివాహానికి తప్పకుండా హాజరు కావాలంటూ పెళ్లి కార్డును ఆయనకు అందజేశారు.తప్పకుండా ఈ వివాహానికి తాను హాజరవుతానని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి తెలియజేశారు. వాసుపల్లి గణేష్ కుమార్, ఉషారాణి దంపతులు, పెద్ద కుమారుడు సూర్య ఆయన సతీమణి రాశి అలాగే రెండవ కుమారుడు గోవింద సాకేత్ పాల్గొని జగన్ మోహన్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు.



# రోడ్డు ప్రమాద బాధితులకు సీపీ భరోసా..

**• హిట్ అండ్ రన్ కేసుల్లో వెంటనే పరిహారం • విశాఖ సిటీ పోలీస్ మానవతా చొరవ • మానవతా దృక్పథానికి నిదర్శనం సీపీ చర్యలు • హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులకు ఆశాకిరణం • సహాయం కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్**

**- 7995095793**



**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ మార్గదర్శకత్వంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం నగరంలో రోడ్డు ప్రమాద బాధితులకు ఆశాకిరణంగా మారుతోంది. ముఖ్యంగా హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులు పరిహారం కోసం ఎదుర్కొనే ఇబ్బందులను తొలగిస్తూ,మానవతా దృక్పథంతో వేగవంతమైన సహాయాన్ని అందిస్తోంది. ఈ క్రమంలో పీ.ఎం. పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ ప్రమాదంలో గాయపడిన ఇద్దరు వ్యక్తులకు, ఒక్కొక్కరికి రూ. 50,000/- చొప్పున మొత్తం రూ. 1,00,000/- (లక్ష రూపాయలు) పరిహారాన్ని వారి వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగింది. మధురవాడ, కొమ్మాది సమీపంలోని పరదేశిపాలెంకు చెందిన బోర అప్పలరెడ్డి, అలాగే ఆదర్శనగర్, ఓల్డ్ డైరీ ఫాం, ఇందిరానగర్‌కు చెందిన అనగాని వెంకట సత్యనారాయణలకు ఈ ఆర్థిక సహాయం అందింది. ప్రమాదానంతరం వైద్య చికిత్సలు, కుటుంబ పోషణకు ఈ పరిహారం ఎంతగానో ఉపయోగపడుతుందని బాధితులు తెలిపారు. సీపీ ఆలోచనతో ఏర్పడిన సహాయక కేంద్రం రోడ్డు ప్రమాదాల బాధితులు చట్టపరమైన ప్రక్రియలు,పరిహారం పొందడంలో ఎదుర్కొనే ఆలస్యాన్ని గుర్తించిన విశాఖ సిటీ పోలీస్ కమిషనర్, ప్రత్యేకంగా రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రంను ఏర్పాటు చేయించారు. ఈ కేంద్రం ద్వారా బాధితులకు పరిహారం అందే వరకు అన్ని విధాల సహాయాన్ని అందించడం జరుగుతోంది. ఇప్పటివరకు 111 మందికి పరిహారం సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ఫలితంగా, ఇప్పటివరకు హిట్ అండ్ రన్ రోడ్డు ప్రమాదాల కేసుల్లో 111 మంది బాధితులకు మొత్తం రూ. 91,50,000/- పరిహారం అందించడం విశేషం. ఇది పోలీస్ శాఖలోని సేవాభావానికి నిదర్శనంగా నిలుస్తోంది. సహాయం కావాలంటే సంప్రదించాలని కోరారు. హిట్ అండ్ రన్ కేసుల్లో గాయపడిన వారు లేదా వారి కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రంను నేరుగా సంప్రదించవచ్చు లేదా సెంటర్ నంబర్ : 7995095793 కు ఫోన్ చేయవచ్చు. ప్రజల భద్రత, బాధితుల పట్ల బాధ్యత అనే లక్ష్యంతో విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి తీసుకుంటున్న చర్యలు నగర ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి.

# భారీ సైబర్ మోసాన్ని అడ్డుకున్న విశాఖ సైబర్..

**• ఎండీ పేరుతో మోసగాళ్ల నకిలీ వల • ఒక్క మెసేజ్ తో ఎనభై లక్షల గల్లంతు • అత్యవసరం అంటూ సైబర్ మాయ • నిమిషాల్లో ఖాతా ఖాళీ చేసిన మోసగాళ్ళు • అప్రమత్తమైన బాధితురాలి ఫిర్యాదు • క్షణాల్లో రంగంలోకి సైబర్ పోలీసులు • ఎనభై లక్షల మోసంలో అరవై లక్షలకు పైగా నగదు తిరిగి జమ**

**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**



నగరానికి చెందిన ఓ మహిళ భారీ సైబర్ మోసానికి గురైన ఘటనలో,విశాఖ సైబర్ క్రైం పోలీసులు సకాలంలో స్పందించి బాధితురాలికి లక్షల రూపాయల నగదును తిరిగి ఇప్పించి ప్రశంసలు అందుకుంటున్నారు. నగరంలోని ఓ ప్రైవేట్ సంస్థలో ఖాతాల విభాగంలో పనిచేస్తున్న మహిళకు, తమ సంస్థ అధినేత పేరుతో సందేశం వచ్చింది.అత్యవసర అవసరాల నిమిత్తం ఎనభై లక్షల రూపాయలను తక్షణమే ఒక ప్రైవేట్ బ్యాంకు ఖాతాకు పంపించాలని అందులో పేర్కొనబడింది. సాధారణంగా అధినేత సూచనల మేరకు ఆర్థిక లావాదేవీలు నిర్వహించే బాధ్యత ఉండటంతో, వచ్చిన మెసేజ్ నిజమేనని నమ్మిన ఆమె ఆ మొత్తాన్ని వెంటనే బదిలీ చేశారు.అనంతరం సంస్థ అధినేతను సంప్రదించగా, ఆయన పేరుతో నకిలీగా వ్యవహరించిన సైబర్ మోసగాళ్లు ఈ లావాదేవీ చేయించారని ఆమెకు తెలిసుకుంది. వెంటనే అప్రమత్తమైన బాధితురాలు విశాఖ సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

### తక్షణ చర్యలతో ఖాతాల నిలుపుదల..

ఫిర్యాదు అందుకున్న సైబర్ క్రైం పోలీసులు ఆలస్యం చేయకుండా సంబంధిత బ్యాంకు ఖాతాలను వెంటనే నిలిపివేశారు. అలాగే జాతీయ సైబర్ నేర ఫిర్యాదు వ్యవస్థలో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.విచారణలో భాగంగా మొత్తం డెబ్బై రెండు లక్షల తొమ్మిది వేల ఒక వంద నలభై మూడు రూపాయలు వివిధ బ్యాంకు ఖాతాల్లో నిలిపివేయగా, అందులో అరవై లక్షల తొంభై తొమ్మిది వేల ఆరు వంద ముప్పై ఎనిమిది రూపాయలు ఒకే ఖాతాలో నిలిపివేయడం జరిగింది.తదుపరి న్యాయస్థాన అనుమతితో, నిలిపివేసిన అరవై లక్షల తొంభై తొమ్మిది వేల ఆరు వంద ముప్పై ఎనిమిది రూపాయలను జనవరి 29, 2025 న బాధితురాలి ఖాతాలో తిరిగి జమ చేశారు.

### పోలీసుల హెచ్చరికలు.

సైబర్ నేరాలపై పోలీసులు ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేశారు.

కార్యాలయాల నుంచి వచ్చినట్లుగా కనిపించే సందేశాలను వెంటనే నమ్మరాదని, తప్పనిసరిగా వాటి నిజానిజాలను నిర్ధారించుకోవాలని సూచించారు.అత్యవసరం అంటూ తొందరపెట్టే మాటలు వినిపిస్తే అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.పెద్ద మొత్తాల నగదు లావాదేవీల ముందు రెండుసార్లు నిర్ధారించుకోవడం తప్పనిసరి అన్నారు. యజమానులు లేదా ఉద్యోగుల పేర్లతో వచ్చే నకిలీ మెసేజ్ల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు.మోసం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సహాయ నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా జాతీయ సైబర్ నేర ఫిర్యాదు వ్యవస్థలో ఫిర్యాదు చేయాలని తెలిపారు.త్వరిత ఫిర్యాదుతోనే నగదు నిలిపివేయడం, తిరిగి పొందడం సాధ్యమవుతుందని సీపీ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు.